మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 27 బుధవారం నవంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 72
Navabhoomi daily fallows..

ANU FURNITURE®
HYDERABAD | BENGALURU
Call: +91 9100913033, 8688003033



## ట్రంప్ తలుచుకుంటే అదానీ కేసు ఉఫ్!

- అదానీపై 265 మిలియన్ డాలర్ల లంచం కేసు
- ఈ కేసును లోపభూయిష్టమైనదిగా భావిస్తే కేసును ఉపసంహరించుకోవచ్చన్న న్యాయవాది రవి బాత్రా
- చట్టం ఉన్నది ఒకరి ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి కాదని స్పష్టీకరణ



2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

భారత బిలియనీర్ గౌతం అదానీపై అమెరికాలో నమోదైన 265 మిలియన్ డాలర్ల లంచం కేసుపై ఇండియన్-అమెరికన్ ప్రముఖ న్యాయవాది ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసును అనర్హమైనదిగా, లోపభూయిష్టమైనదిగా అభివర్ణించిన ఆయన డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక కేసును ఉపసంహరించుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి కొత్త అధ్యక్షుడికి కొత్త టీం ఉంటుందని అటార్నీ రవి బాత్రా పేర్కొన్నారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ విశ్వాసం లేని ఏ ప్రాసిక్యూషన్‌నైనా

## ఆర్ఆర్ఆర్ టార్చర్ కేసులో అధికారి అరెస్ట్

- సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్ అరెస్ట్ 2
- గుంటూరుకు విజయ్‌పాల్‌ను తరలించనున్న పోలీసులు
- ప్రకాశం ఎస్పీ ఎదుట విచారణకు విజయ్‌పాల్ హాజరు



**ఒంగోలు-నవభూమిబ్యూరో:** డిప్యూటీ స్పీకర్, ఉండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణమరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌ను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. విజయ్‌పాల్ రిమాండ్ రిపోర్ట్‌ను పోలీసులు సిద్ధం చేస్తున్నారు. గుంటూరుకు విజయ్‌పాల్‌ను పోలీసులు తరలించనున్నారు. సోమవారం సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. బెయిల్ రాకపోవడంతో ప్రకాశం ఎస్పీ ఎదుట విచారణకు విజయ్‌పాల్ హాజరయ్యారు. విచారణ తర్వాత విజయ్‌పాల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.కాగా.. ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు సీఐడీ రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్ ఈరోజు

## కొత్త పాన్‌కార్డ్ ప్రాజెక్ట్‌ను ప్రకటించిన కేంద్రం

- ఎన్డీఏ ప్రభుత్వం కొత్తగా పాన్ కార్డ్ 2.0 ప్రాజెక్ట్
- 1,435 కోట్ల రూపాయల వ్యయంతో అమలులోకి
- ఆర్థిక వ్యవహారాల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వ
- మంత్రివర్గ ఉపసంఘం ప్రాజెక్ట్‌కు పచ్చజెండా
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశంలో ఆమోదం

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వం కొత్తగా పాన్ కార్డ్ 2.0 ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. 1,435 కోట్ల రూపాయల వ్యయంతో దీన్ని అమలులోకి తీసుకుని రాబోతోంది. దీనికి సంబంధించిన రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తోంది. ఆర్థిక వ్యవహారాల

## మోగిన రాజ్యసభ ఉప ఎన్నికల నగారా

- 4 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 6 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నిక షెడ్యూల్‌ను ప్రకటించిన ఈసీ
- ఏపీలోనే మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- ఒడిశా,బెంగాల్,హర్యానా రాష్ట్రాల్లో ఒక్కోస్థానం

2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలలో ఖాళీగా ఉన్న ఆరు రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం (నవంబర్ 26) ప్రకటించింది. వీటిలో ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే మూడు రాజ్యసభ స్థానాలు ఉన్నాయి.వైసీపీ ఎంపీలు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్. కృష్ణయ్యలు ఇటీవల తమ రాజ్య సభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఇప్పుడు ఆ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ మూడు కాకుండా ఒడిశా, బెంగాల్, హర్యానాలలో కూడా ఖాళీగా ఉన్న ఒక్కో రాజ్యసభ స్థానాలకూ కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన

## కాంగ్రెస్ విజయోత్సవాలకు అగ్రనేతల రాక



- డిసెంబర్ 1-9వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ
- ఏడాదిలో ప్రభుత్వ విజయాలు,,భవిష్యత్తు కార్యాచరణపై ప్రచారం
- తెలుగు తల్లి విగ్రహావిష్కరణకు అగ్రనేతలకు సీఎం రేవంత్ ఆహ్వానం
- మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ,రాహుల్,ప్రియాంకకు ఆహ్వానాలు

2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. సోమవారమే రేవంత్ రెడ్డి దేశ రాజధానికి చేరుకున్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీతో సమావేశం కానున్నారు. ప్రజాపాలన విజయోత్సవాలకు వారిని కాంగ్రెస్‌పెద్దలను సీఎం ఆహ్వానించనున్నారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోన్న విషయం తెలిసిందే. ' తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించేలా ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లి జిల్లాల్లో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరపాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అదే వేదికగా గ్రూప్ 4తో పాటు వివిధ రిక్రూట్‌మెంట్‌ల ద్వారా ఎంపికైన 9,000 మందికి నియామక పత్రాలు అందించనున్నారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి వరుసగా వారం రోజుల పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించనున్నారు. అదే నెల 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా పండుగ వాతావరణంలో ప్రజా పాలన ఉత్సవాలు నిర్వహించబోతోంది తెలంగాణ ప్రభుత్వం. ఈ మూడు రోజుల పాటు సచివాలయం, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ పరిసరాల్లో తెలంగాణ వైభవం ఉట్టిపడేలా ఉత్సవాలకు ఏర్పాట్లు సాగుతోన్నాయి. " సీఎం రేవంత్ రెడ్డికి షాకిచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే" 9వ

## అడ్డంగా దొరికిన ఈసీ?

- పోలైన ఓట్లకూ, లెక్కించిన ఓట్లకూ 5 లక్షల తేడా..!
- ఈ తేడాపై ప్రశ్నలు లేవనెత్తిన విపక్ష మహా వికాస్ అఘాడీ నేతలు
- ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలిచిందని ఆరోపణలు
- ఈసీ లెక్కల ప్రకారం మహారాష్ట్రలో తుది ఓట్లు 64,088,195
- కౌంటింగ్ అయిన ఓట్లు మాత్రం 64,592,508
- ఇంత భారీ ఓట్ల తేడాపై స్పందించని ఈసీ

2



**ముంబై-నవభూమిబ్యూరో:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల సంఘం పాత్ర మరోసారి చర్చనీయాంశమైంది. తాజాగా జరిగిన మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి విజయం తర్వాత విపక్ష మహా వికాస్ అఘాడీ నేతలు దీనిపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ ఇక్కడ గెలిచిందని ఆరోపణలు గుప్పించారు. ఇప్పుడు వాటికి ఆధారంగా మరికొన్ని అంశాలు బయటపడ్డాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లకూ, లెక్కించిన ఓట్లకూ మధ్య తేడా 5 లక్షలుగా తేలింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన లెక్కల ప్రకారం మహారాష్ట్రలో తుది ఓటింగ్ శాతం 66.05. మొత్తం పోలైన ఓట్లు 64,088,195.ఇందులో 30,649,318 స్త్రీలు, 33,437,057 పురుషులు ఉన్నారు. అలాగే ఇతరులు 1820 కూడా ఉన్నారు. అయితే కౌంటింగ్ చేసిన మొత్తం ఓట్లు మాత్రం 64,592,508. పోలైన మొత్తం ఓట్లతో పోలిస్తే ఇది 504,313 ఓట్లు ఎక్కువ. అంటే పోలైన ఓట్ల కంటే కౌంట్ చేసిన ఓట్లు 5 లక్షలకు పైగా ఉన్నాయి. దీనిపై ఈసీ స్పందించలేదు. "పోస్టల్ బ్యాలెట్ పై వైసీపీ ఆందోళన వెనుక 2019 ఫలితాల నేపథ్యం..!" మరోవైపు రాష్ట్రంలోని ఎనిమిది నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల కంటే తక్కువగా ఓట్లు లెక్కించినట్లు తాజా

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.5లక్షల జమ

- కాంగ్రెస్ ప్రధాన హామీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకంపై కసరత్తు
- సొంత స్థలమున్న పేదవారి ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో దృష్టి సారించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తామని మాటిచ్చింది. ఇందిరమ్మ ఇళ్ళ పథకంపై ప్రభుత్వం కసరత్తు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి ఉచితబస్సు ప్రయాణాన్ని, 200యూనిట్లలోపు ఉచిత కరెంటు సదుపాయాన్ని, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ను, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేస్తోంది. ఇక ఇదే సమయంలో తాజాగా మరొక

## వరంగల్ విమానాశ్రయం త్వరితగతిన పూర్తి

- తెలంగాణాకు గాల్లో తేలిపోయే శుభవార్త చెప్పిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు!
- వరంగల్‌తో పాటు 4 విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

తెలంగాణా రాష్ట్రానికి విమానాశ్రయాల విషయంలో శుభవార్త చెప్పారు కేంద్ర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు. నేడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యి తెలంగాణాలో నాలుగు విమానాశ్రయాలు ఏర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

## రాజ్యసభకు నాగబాబు?

- ఏపీలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు డిసెంబర్‌లో ఉప ఎన్నిక
- 3 ఖాళీలను భర్తీ చేయడానికి కసరత్తు చూస్తున్న కూటమి నేతలు
- మూడింటిలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశముందని ప్రచారం
- జనసేనకు కేటాయించిన సీటులో మెగాబ్రదర్ నాగబాబు?

2



**ముంబై-నవభూమిబ్యూరో:** ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యస్భ సీట్లకు ఉప ఎన్నికలు డిసెంబర్‌లో జరగనున్నాయి. ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ సీట్లకు ఉప ఎన్నికలు డిసెంబర్ లో జరగనున్నాయి. దీంతో ఏపీలో పెద్దల సభకు సంబంధించిన రాజకీయ హడావుడి మొదలైంది. వైసీపీ నుంచి ముగ్గురు ఎంపీలు వైసీపీ నుంచి రాజ్యసభకు రాజీనామా చేసారు. వారిలో బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకట రమణ, ఆర్ క్రిష్ణయ్య రాజీనామాలు చేయడంతోనే ఈ ఉప ఎన్నికలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే అనకాపల్లి లోక్ సభకు పోటీ చేయడానికి అన్నీ సిద్ధం చేసుకుని పొత్తులో భాగంగా చివరి నిముషంలో తప్పుకున్న నాగబాబుకు దానికి ఫలితంగా ఇపుడు రాజ్యసభ సీటు దక్కనుంది అని అంటున్నారు. మొత్తం మూడు సీట్లలో ఒకటి జనసేనకు దక్కనుంది అని అంటున్నారు. ఇక చూస్తే కనుక జనసేన నుంచి కచ్చితంగా నాగబాబుకే ఈ సీటు ఇస్తారని ప్రచారం సాగుతోంది. నాగబాబుని ఢిల్లీ రాజకీయాల్లోకి పంపించాలని పవన్ కళ్యాణ్ ఆలోచిస్తున్నారు. అది ఇప్పటిది కూడా కాదు 2019లోనే జనసేన నుంచి నర్సాపురం లోక్ సభకు పోటీ చేయించారు. ఆ ఎన్నికల్లో జనసేన ఒంటరిగా పోటీ చేసినా

## దేశంలోనే అతిపెద్ద మూడో నెట్వర్క్ హైదరాబాద్ మెట్రో రైలు

- ఏడేళ్ళు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో రైళ్ళు
- ఈ ఏడాదిలో ఐదుకారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధం
- రెండో దశలో 116.4 కిలోమీటర్ల విస్తరణ ప్రయత్నం
- మెట్రోరైలు మేనేజింగ్ డైరెక్టర్ రెడ్డి వెల్లడి

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** భారతదేశంలోనే 3వ అతి పెద్ద మెట్రో నెట్వర్క్ గా హైదరాబాద్ మెట్రో నెట్వర్క్ ఉందని మెట్రోరైలు మేనేజింగ్

## జగన్‌కు అదానీ లంచం వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు

- ముడుపుల వ్యవహారంపై అమెరికా కోర్టులో కేసు నమోదు
- ఒప్పందాలపై విచారణ జరపాలని ఏసీబీకి చక్రవర్తి ఫిర్యాదు
- జగన్‌కు రూ. 1,750 కోట్ల లంచం ఇచ్చారని ఫిర్యాదు 3




**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** వైసీపీ ప్రభుత్వ హయాంలో సోలార్ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో అప్పటి ముఖ్య మంత్రి జగన్‌కు అదానీ నుంచి ముడుపులు అందాయనే

## తానా...తందానా

- తానాలో భారీ కుంభకోణం...
- తెరపైకి 3 మిలియన్ డాలర్ల వ్యవహారం!
- మీడియాలో వస్తోన్న కథనాల ప్రకారం... 2022 సెప్టెంబర్ 15 నుంచి 2024 ఫిబ్రవరి 27 మధ్య కాలంలో తానా ఫౌండేషన్‌కు సంబంధించిన నిధులను సొంతఖాతాలోకి..
- మాజీ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపుపై ఆరోపణలు

2



నార్త్అమెరికా-నవభూమిబ్యూరో

తెలుసు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికాలో సుమారు 25 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందనే ప్రచారం ఇప్పుడు వైరల్ గా మారింది. అమెరికాలోని ప్రముఖ తెలుసు అసోసియేషన్ తానా (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) లో సుమారు 3.4 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.25 కోట్లు) భారీ కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వస్తోన్న కథనాలు తీవ్ర సంచలనంగా మారాయి. దీనికి సంబంధించి సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చ నడుస్తోంది. అవును... తెలుసు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికాలో సుమారు 25 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందనే ప్రచారం ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ సందర్భంగా మాజీ కోశాధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. అయితే.. ఇది ఒక్కరి వ్యవహారం కాదు.. మరికొంతమంది ఉండే అవకాశం ఉందనే చర్చా తెరపైకి వచ్చింది. భారతీయుడే దోషి! మీడియాలో వస్తోన్న కథనాల ప్రకారం... 2022 సెప్టెంబర్ 15 నుంచి 2024 ఫిబ్రవరి 27 మధ్య కాలంలో తానా ఫౌండేషన్‌కు సంబంధించిన నిధులను ఎలాంటి అనుమతులు లేకుండా తన సొంత కంపెనీ ఖాతాలోకి తరలించారాంటూ మాజీ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు పై ఆరోపణలు

## విచారణకు వర్చువల్‌గా హాజరౌతా..

- ఆర్జీవీ కొత్త ప్రతిపాదన



విజయవాడ-నవభూమిబ్యూరో

జగన్ అండ చూసుకుని అడ్డూ ఆపూ లేకుండా చెలరేగిపోయిన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఇప్పుడు అరెస్టు భయంతో వణికి పోతున్నారు. తాను సోషల్ మీడియా వేదికగా చేసిన అసభ్య, అసహ్య వ్యాఖ్యల కారణంగా పోలీసులు తనను అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారేమోనని భయపడి ఛస్తున్నారు. అందుకే పోలీసుల విచారణకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. అతి తెలివి ఉపయోగించి వర్చువల్ విచారణకు హాజరౌతానంటూ ప్రతిపాదనలు పంపుతున్నారు. ఎన్ని ఎత్తులు వేసినా, కుయుక్తులు పన్నినా రామ్ గోపాల్ వర్మ ఫిజికల్ గా విచారణకు హాజరు కాకుంటే అరెస్టు ఖాయమని న్యాయ నిపుణులు

## ప్రముఖ గీత రచయిత కులశేఖర్ కన్నుమూత!

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ప్రముఖ గీత రచయిత కులశేఖర్ హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో మరణించారు. ఆయన వయసు 53 సంవత్సరాలు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కులశేఖర్ చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. 1971 ఆగస్ట్ 15న సింహాచలంలో జన్మించిన కులశేఖర్‌కు చిన్నతనం నుంచీ సాహిత్యంపై ఆసక్తి ఉండేది. చదువుకునే రోజుల్లోనే

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై కేసు

ఒక బాలిక విషయంలో చేసిన దుష్ప్రచారానికి సంబంధించి అందిన ఫిర్యాదుపై చెవిరెడ్డిపై పాక్సో, అట్రాసిటీ చట్టాల కింద కేసు నమోదు

2



ఎర్రగొండపాలెం-నవభూమిబ్యూరో

వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిపై



# రూ. 24 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

**యాదాద్రి-నవభూమి:** తెలంగాణలో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠా గుట్టును రట్టు చేసినట్లు భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర వెల్లడించారు. మంగళవారం భువనగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ నార్కొటిక్ బ్యూరో, రాచకొండ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌తో 120 కిలోల నిషేధిత ఎఫెడ్రిన్ మెఫెడ్రోన్ సింథటిక్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ రూ. 24 కోట్లు ఉంటుందని చెప్పారు. ఈ కేసును సంబంధించి నేతి కృష్ణారెడ్డి, ఫైజాన్ అహ్మద్ (ముంబై)తోపాటు డ్రైవర్ చెపురి సునీల్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అలాగే రెండు హ్యుందాయ్, వర్ణ కార్లతోపాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అయితే వాసుదేవచారి, భాను ప్రసాద్, సల్మాన్ షేక్ డోల (ముంబై), సత్యనారాయణ (కెమిస్ట్) తదితరులు పరారీలో ఉన్నారన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన గాలింపు చేపట్టినట్లు చెప్పారు. సోమవారం గూడూరు టోల్ ప్లాజా వద్ద నిషేధిత ఎఫిడ్రిన్ మత్తు పదార్థాలను పోలీసులు తనిఖీల్లో భాగంగా భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. వీటిని తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆ క్రమంలో శ్రీయాదాద్రి ఫార్మాస్యూటికల్ కంపెనీలో ఈ డ్రగ్స్ తయారు చేసినట్లు వారు తెలిపారు.



# ఇంజినీరింగ్ అధికారులపై కాళేశ్వరం కమిషన్ సీరియస్..



**హైదరాబాద్-నవభూమి:** ఇంజినీరింగ్ అధికారులపై కాళేశ్వరం కమిషన్ సీరియస్ అయింది. ఆపిడవిట్‌లో పేర్కొన్న తప్పుడు సమాచారంపై ప్రశ్నల వర్షం కురిపించింది. ఆర్డర్ ప్రకారం బ్లాకుల నిర్మాణం కట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బీఆర్కే భవన్: కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు ముగిసింది. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈరోజు కమీషన్ ముందు మొత్తం 16 మంది ఇంజినీరింగ్ అధికారులు హాజరైయ్యారు. ఆపిడవిట్‌లో పేర్కొన్న తప్పుడు సమాచారంపై గంగం వేణుబాబు అనే ఏఈ పై కమిషన్ సీరియస్ అయింది. బ్లాకుల నిర్మాణంలో ఆర్డర్ ప్రకారం కట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిషన్ అడిగిన ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానం ఇవ్వనట్లు తెలుస్తుంది.

2 ఏ బ్లాక్‌కు సంబంధించిన అంశంపై డిజైన్ల విషయంలో ఇంజినీరింగ్ అధికారి తప్పుడు సమాచారం ఇచ్చారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి కూడా ఎలా తప్పు చెబుతావంటూ కమిషన్ ప్రశ్నించింది. క్రిమినల్ కోర్టుకు రెఫర్ చేస్తే సీరియస్ యాక్షన్ ఉంటుందని ఓ ఇంజినీర్‌ను కమిషన్ హెచ్చరించింది. బ్లాకుల నిర్మాణంలో రిటైర్డ్ ఈఎన్సి నల్ల వెంకటేశ్వర్లు ఆదేశంతోనే ముందుకెళ్ళామని డీఈ బండారు భద్రయ్య చెప్పారు. ప్లేస్మెంట్ రిజిస్టర్స్, మెజర్మెంట్ బుక్స్‌పై అధికారుల సంతకాలు తీసుకొని పంపించింది. రేపు మరో 18 మంది ఇంజినీర్ అధికారులను కమిషన్ విచారించనున్నట్లు తెలుస్తుంది.

# శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్‌న్యూస్.. హైదరాబాద్ నుంచి 18 ప్రత్యేక రైళ్లు



**హైదరాబాద్-నవభూమి:** అయ్యప్ప దర్శనం కోసం శబరిమల భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. కాచిగూడ, హైదరాబాద్ నుంచి కొట్టాయానికి 18 ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు ప్రకటించింది. కాచిగూడ - కొట్టాయం (07133) మధ్య డిసెంబర్ 5, 12, 19, 26 మధ్య ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ప్రతి గురువారం మధ్యాహ్నం 3.40 గంటలకు బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 6.50 గంటలకు కొట్టాయానికి రైలు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొట్టాయం కాచిగూడ (07134) రైలు 6, 13, 20, 27 తేదీల్లో రాత్రి 8.30 గంటలకు బయలుదేరి.. ఆ తర్వాతి రోజున రాత్రి 11.40 గంటలకు కాచిగూడ స్టేషన్‌కు చేరుతుంది.రైలు షాద్‌నగర్, జడ్చెర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల్, కర్నూల్ షిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, యెర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, కాట్పడి, జోలార్‌పేటై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూర్, కోయంబత్తూర్, పాలక్కడ్, తిసూర్, అలువ, ఎర్నాకులం టౌన్ స్టేషన్లలో ఆగుతుందని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. హైదరాబాద్ %-% కొట్టాయం (07135) రైలు డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో రైలు నడువనున్నది. ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి మరుసటిరోజు 4.10 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని పేర్కొంది.తిరిగి కొట్టాయం హైదరాబాద్ (07136) రైలు 4, 11, 18, 25, జనవరి 1 తేదీల్లో నడువనున్నది. రైలు గురువారం సాయంత్రం 6.10 గంటలకు బయలుదేరి.. రాత్రి 11.43 గంటలకు హైదరాబాద్ స్టేషన్‌కు చేరుతుంది. రైలు బేగంపేట, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూర్, సేరం, యాద్గిర్, కృష్ణా, రాయ్‌చూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, గుత్తి, యెర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, కాట్పడి, జోలార్‌పేటై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్, పాలక్కడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకులం టౌన్ స్టేషన్లలో ఆగుతుందని వివరించింది. ఆయా రైళ్లలో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచులు అందుబాటులో ఉన్నాయని దక్షిణ మధ్య రైల్వే వివరించింది.

# ఉమ్మడి మెదక్‌లో పడిపోయిన ఉష్ణోగ్రతలు.. కోహిర్‌లో 9.3 డిగ్రీలు

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ఎకువగా ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలు నమోదయింది. అదేవిధంగా న్యాల్కల్‌లో 9.6 డిగ్రీలు, గుమ్మడిదలలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇక మెదక్ జిల్లా శివ్వంపేటలో 10 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.2 డిగ్రీలు నమోదయింది.

సోమవారం రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రికార్డయిన విషయం తెలిసిందే. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

## భాగ్యనగరంలో ట్రా'ఫికర్'కు చెక్ పెట్టేలా..

# పోలీసుల సరికొత్త యాక్షన్ ప్లాన్



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆదేశించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమిషనర్ల సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

ఆపరేషన్ రోప్‌లో భాగంగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫుట్ పాత్ ఆక్రమణలను పోలీసులు తొలగించనున్నారు. ఫిల్మ్ నగర్ నుంచి టోలిచౌకి మెజెస్టిక్ గార్డెన్స్ వరకు రెండు క్యారేజ్‌వేలలో ఆపరేషన్ రోప్‌ను చేపట్టనున్నారు. ట్రాఫిక్ పోలీసులు, అధికారులతో కలిసి ఆపరేషన్ రోప్‌లో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొననున్నారు.

ట్రాఫిక్ జాం..కాగా.. ఆపరేషన్ రోప్ కార్యక్రమంలో చాలా ప్రాంతాల్లో యూటర్న్‌లను మూసివేసి, కొత్తగా యూటర్న్‌లను క్రియేట్ చేసి వాహనాల వేగం పెరిగేలా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇదే కొన్నిచోట్ల ఇబ్బందులను తెచ్చి పెడుతోంది. ముఖ్యంగా చెక్‌పోస్టు వైపు నుంచి వచ్చే వాహనదారులు జర్నలిస్టు కాలనీకి వెళ్లాలన్నా, రోడ్డు నంబర్ 45 మీదుగా కేబుల్ బ్రిడ్జి ఫ్లైవోవర్‌పైకి వెళ్లాలన్నా ఫిల్మ్‌నగర్‌లో యూటర్న్ తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చాలా మంది వాహనదారులు రోడ్డు నంబర్ 45కి వెళ్లే దారిలో మూసివేసిన యూటర్న్ వద్ద గానీ, జర్నలిస్టు కాలనీ వద్ద మూసివేసి వన్‌వే మాత్రమే పెట్టిన యూటర్న్ వద్ద గానీ వాహనాలు మళ్లిస్తున్నారు. అదే సమయంలో అవతలి వైపు నుంచి వస్తున్న వాహనాలు కూడా యూటర్న్ తీసుకోవడానికి ప్రయత్నించడంతో ట్రాఫిక్ జాం అవుతోంది. నిబంధనల ప్రకారం యూటర్న్ తీసుకునే వాహనదారుల ఎదుటివారితో గొడవకు దిగుతున్నారు. ఈ తరహా గొడవలు జూబ్లీహిల్స్‌లో రోజూ ఎక్కడోచోట జరుగుతూనే ఉన్నాయి.

యూటర్న్ దూరంగా ఉందని రెండు రోజుల క్రితం ఇద్దరు బీటెక్ విద్యార్థులు బైక్‌పై రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదానికి గురయ్యారు. ఒక విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థి తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఇటీవల జూబ్లీహిల్స్ పరిధిలో బైక్‌పై వెళ్తున్న అన్నదమ్ములు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తమ్ముడు మృతి చెందాడు. అన్న తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. యూ టర్న్ తీసుకుంటుండగా.. ఓ వాహనదారుడు రాంగ్‌రూట్లో వచ్చి వీరి వాహనాన్ని ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.

ఈ ప్రమాదాలు ఆయా కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. త్వరగా వెళ్లాలని, దూరాభారమని రాంగ్ రూట్లో వెళ్లి కొందరు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.ఇవే కాదు..చాలా ప్రమాదాలకు తొందరపాటే కారణమవుతోంది.

**త్వరగా వెళ్లాలని..**

ఏటా రోడ్డు ప్రమాదాల బారిన పడి వేలాది మంది మృత్యువాత పడుతున్నారు. కొన్నివేల మంది క్షతగాత్రులు కాళ్లు, చేతులు కోల్పోతున్నారు. ముఖ్యంగా చాలా మంది వాహనదారులు యూ టర్న్‌ల దగ్గరకు వెళ్లకుండా, రాంగ్‌రూట్ (అపసవ్య దిశ)లో వెళ్తున్నారు. సమయం ఆదా చేయాలనుకోవడం, త్వరగా వెళ్లాలనే ఆరాటం, యూటర్న్‌లు దూరంగా ఉంటడం, దూరాభారంతో పెట్రోల్ ఖర్చు అవుతుందనే భావనతో కొంతమంది ఇష్టానుసారంగా రాంగ్ రూట్లో వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొట్టి ప్రమాదాలకు గురవుతున్నారు.

**నిర్లక్ష్యం..రాంగ్ డ్రైవింగ్..**

డివైడర్లు.. యూటర్న్‌లను తప్పించుకోడానికి రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తున్నారు. ఎక్కడపడితే అక్కడే కార్లు, ఆటోలను పార్కింగ్ చేస్తూ ఫుట్‌పాత్‌లనూ కబ్జా చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారుతోంది. నిబంధనల ఉల్లంఘనే ప్రధాన సమస్యగా మారుతోందని అధికారులు వాపోతున్నారు. ర్యాష్ డ్రైవింగ్, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, సబ్ రోడ్ నుంచి మెయిన్‌రోడ్డుకు కనెక్ట్ అయ్యే సమయంలో వేగంగా దూసుకెళ్లడం, ఓవర్ టేకింగ్, డివైడర్లు లేని రోడ్ల ప్రాంతాల్లో, రెడ్ సిగ్నల్ పడిన వేళల్లో దూసుకెళ్లడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని చెబుతున్నారు. కాస్తముందు జాగ్రత్త, ఆలోచనతో డ్రైవ్ చేస్తే ఎన్నో ప్రమాదాలను అరికట్టే అవకాశముందని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.

# దెబ్బతిన్న హైదరాబాదీ బిర్యానీ బ్రాండ్ ఇమేజ్..

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాదీ బిర్యానీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది బిర్యానీ ప్రియులను హోటల్స్ రెస్టారెంట్ల నిర్లక్ష్యం భయపెడుతోంది. వరుస సంఘటనలతో బిర్యానీ తినాలంటేనే భాగ్యనగర వాసులు జంకుతున్నారు. ప్రముఖ బావర్చి హోటల్‌లో చికెన్ బిర్యానీలో సిగరెట్ పీకలు దర్శనమిచ్చాయి. గతవారం తాజ్ మహల్ హోటల్‌లో పన్నీర్ బిర్యానీలో జెర్రి కనిపించింది. అలాగే అల్వాల్ యతి హౌస్ హోటల్‌లోని బిర్యానీలో బొద్దింకలు కనిపించాయి. లోతుకుంటలో ఓ రెస్టారెంట్లో అరేబియన్ మందిలో బల్లి దర్శనమిచ్చింది. కుళ్లిన చికెన్, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలతో బిర్యానీ తయారు చేసినట్లు ఫుడ్ సేఫ్టీ తనిఖీల్లో వెల్లడైంది.

ఈ ఫుడ్ పాయిజన్ కేసులతో నగరవాసులు ఆస్పత్రి పాలవుతున్నారు. బిర్యానీ తినే ఎక్కువ ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. వాంతులు, విరోచనాలు, లో బీపీ, గ్యాస్ట్రిక్ సమస్యలతో ఆసుపత్రి పాలవుతున్నట్లు గుర్తించారు. ఫుడ్ క్వాలిటీలో హైదరాబాద్ లాస్ట్‌లో ఉందని పలు సర్వేలు చెబుతున్నాయి. సిటీలోని హోటల్స్ కనీస నాణ్యత ప్రమాణాలు పాటించట్లేదంటూ సర్వేల్లో వెల్లడైంది. 19 ప్రధాన నగరాల్లో సర్వే నిర్వహించగా కల్తీ ఆహారంలో టాప్ ప్లేస్‌లో హైదరాబాద్ ఉంది. గడిచిన రెండు నెలల వ్యవధిలో 84 శాతం ఫుడ్ పాయిజన్ కేసులు హైదరాబాద్‌లో నమోదయ్యాయి. 62 శాతం హోటల్స్, గడువుతీరిన.. పాడైపోయిన.. కుళ్ళిన ఆహారాన్ని కస్టమర్లకు వడ్డిస్తున్నట్లు సర్వేలో వెల్లడైంది. బిర్యానీ శాంపిల్స్‌లో ప్రమాదకరమైన కలర్స్ వాడుతున్నట్లు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ బిర్యానీ ప్రతిష్ట దెబ్బతీసేలా హోటల్స్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు. హోటల్స్.. రెస్టారెంట్లలో మార్పు వచ్చేవరకు నిరంతరం డ్రైవ్ చేపట్టాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్ణయించారు. మరో నెల రోజుల వరకు సిటీలో ఫుడ్ సేఫ్టీ మెరుపు దాడులు కొనసాగనున్నాయి. ఒకప్పుడు హైదరాబాద్ అంటే ఐటీలో నెంబర్ 1, జీహెచ్ ఎంసీ, మున్సిపాలిటీలో జాతీయ స్వచ్ఛ అవార్డులు పొందడంలో నెంబర్ 1. కానీ ఇప్పుడు కల్తీలో నంబర్ వన్ అయింది. బిర్యానీలకు ఫేమస్ అయిన హైదరాబాద్ బిర్యానీలో ప్రమాదకరమైన కలర్స్ వాడుతున్నట్టు ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 19 నగరాల్లో సర్వే చేసింది. కల్తీలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉన్నట్లు పేర్కొంది. హైదరాబాద్‌లో గడిచిన రెండు నెలల వ్యవధిలో 84 శాతం ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అయ్యాయని నివేదికలో తెలిపింది. పసుపు, అల్లంవెల్లుల్లి పేస్ట్ ఇలా అన్నింటినీ కల్తీ చేస్తున్నారు.

# రాజ్యసభకు నాగబాబు?

(1వపేజీ తరువాయి)కూడా నాగబాబుకు రెండున్నర లక్షల ఓట్ల దాకా వచ్చాయి. ఇక ఈసారి కూటమి తరపున పోటీ చేసి ఉంటే ఆయన అనకాపల్లి నుంచి ఎంపీ అయ్యేవారని అంతా చెబుతారు. అది కూడా బీజేపీ పొత్తు కారణంగా నాగబాబు వదులుకోవాల్సి వచ్చింది. దాంతో ఇపుడు రాజ్యసభ ఉప ఎన్నికలు అనుకోని అవకాశంగా వచ్చాయి. నిజం చెప్పాలీ అంటే వైసీపీకి ఏపీలో మొత్తం 11 ఎంపీ సీట్లు రాజ్యసభలో ఉన్నాయి.

## దేశంలోనే అతిపెద్ద మూడో నెట్వర్క్

# హైదరాబాద్ మెట్రో రైలు



(1వపేజీ తరువాయి)డైరెక్టర్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో మెట్రో రైలు ప్రాజెక్ట్ విస్తరణ దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందని హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి పేర్కొన్నారు. ఏడేళ్ళు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో రైళ్ళు మెట్రో రైలు 7 సంవత్సరాల పూర్తి చేసుకుందని ఇది నగర వాసులకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని ఆయన తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ 69 కిలోమీటర్ల మేర అందుబాటులో ఉండి ప్రపంచంలోనే ఏడేళ్ళు పూర్తి చేసుకున్న అతి పెద్ద మెట్రో రైలు ప్రాజెక్ట్‌గా అరుదైన ప్రతిష్టను సంపాదించుకుందని మెట్రోరైలు మేనేజింగ్ డైరెక్టర్ రెడ్డి చెప్పారు. మెట్రో రైలు మొదటి దశ నిర్మాణం జరిగే సమయంలో తన దిష్టిబొమ్మలు దగ్ధం చేశారని పేర్కొన్న ఆయన ఈరోజు మెట్రో రైల్ అందిస్తున్న సేవలతో అలా చేసిన వాళ్లే నేడు పూలదండలతో సత్కరిస్తున్నారన్నారు. ముంబై, చెన్నైలో లక్షల కోట్లు ఖర్చు చేసి మెట్రో రైల్ ప్రాజెక్టును విస్తరిస్తున్నారని దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేని కారణంగానే మూడవ స్థానంలో ఉన్నామని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డితో మెట్రో రైల్ ప్రాజెక్ట్ విస్తరణ పై చర్చ జరిపాం ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తో మెట్రో రైల్ ప్రాజెక్టు విస్తరణపై సుదీర్ఘంగా చర్చ జరిపామని ఆయన పేర్కొన్నారు. దేశంలో మూడో అతిపెద్ద మెట్రో నెట్ వర్క్‌గా ఉందన్నారు. మెట్రో రైలు ప్రాజెక్ట్ రెండో దశ ప్రాజెక్ట్ కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. మొత్తం 57 స్టేషన్లతో ప్రపంచంలోనే మోడ్లో అతిపెద్ద నెట్ వర్క్‌తో 22 వేల కోట్ల రూపాయిలతో అందుబాటులో ఉందన్నారు. రెండో దశలో 116.4 కిలోమీటర్ల విస్తరణ ప్రయత్నం హైదరాబాద్ మెట్రో మూడు కారిడార్లూ విమానాశ్రయానికి కలిసేలా రెండో దశ ప్రాజెక్టులో ఐదు కారిడార్లకు డీపీఆర్ లు సిద్ధం చేసి పంపామని ఆయన అన్నారు. మొత్తం రెండో దశలో 116.4 కిలోమీటర్ల పైగా మార్గాన్ని చేపట్టనున్నట్లు రెడ్డి చెప్పారు.కేంద్ర ప్రభుత్వ నియమం ప్రకారం 90 శాతం రైట్ ఆఫ్ వే ఉండాలన్న నియమం మేరకు అమలయ్యేలా ప్రాజెక్టు అనుమతులకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రముఖ గీత రచయిత

(1వపేజీ తరువాయి)పాటలు రాసి బహుమతులు అందుకున్నారు. చదువు పూర్తి చేసిన తర్వాత ఈటీవీ గ్రూప్‌లో విలేకరిగా పనిచేశారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి వద్ద శిష్యరికం చేయడం ద్వారా సినిమా పాటలకు సంబంధించిన మెళకువలు తెలుసుకున్నారు.

ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై తేజ దర్శకత్వంలో రూపొందిన 'చిత్రం' ద్వారా పాటల రచయితగా పరిచయమయ్యారు. ఆ తర్వాత తేజ, ఆర్.పి.పట్నాయక్‌లతో కలిసి ఎన్నో సినిమాలకు గీత రచయితగా పనిచేశారు. జయం, నువ్వు నేను, ఔనన్నా కాదన్నా, వసంతం, రామ్మా చిలకమ్మా, వసంతం, మృగరాజు, సుబ్బు, దాదాగిరి వంటి సినిమాల్లో సూపర్‌హిట్ సాంగ్స్ రాశారు. వెంకటేష్ హీరోగా వచ్చిన ఘర్షణ చిత్రానికి మాటలు కూడా రాశారు. ఆయన కెరీర్‌లో దాదాపు 100 పాటలు రాశారు. అంతేకాదు, తెలుగువన్ సంస్థలో కూడా కొంతకాలం తన సేవలు అందించారు. కులశేఖర్ మృతి పట్ల తెలుగువన్ సంస్థ ఎం.డి. కంఠంనేని రవిశంకర్ తన సంతాపాన్ని తెలియజేశారు.

# లతానా...తందానా

(1వపేజీ తరువాయి)వస్తున్నాయి. ఈ అభియోగాలపై శ్రీకాంత్ స్పందించారని అంటున్నారు. ఇందులో భాగంగా... తానా సమావేశంలో చర్చించకుండా, ఎలాంటి అనుమతులు లేకుండానే నిధులను దారి మళ్లించానని.. అది పూర్తిగా తన సొంత నిర్ణయమని.. దీనికి పూర్తి బాధ్యత తానే వహిస్తానని.. ఈ మేరకు శ్రీకాంత్ పోలవరపు ఈమెయిల్ ద్వారా సమాచారం అందించారని తానా బోర్డు ఛైర్మన్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, ఫౌండేషన్ ఛైర్మన్ శశికాంత్ వల్లేపల్లి తెలిపారు! %ూశ్రీంశీ =ముం% - యూఎస్ లో ఇండియన్-అమెరికన్స్ హౌస్ హోల్డ్ ఇన్ కమ్ దూకుడు లెక్కలివే! ఈ మేరకు నవంబర్ 25న జరిగిన బోర్డు సమావేశంలో... డిసెంబర్ 15 - 2024లోపు ఆ మొత్తాన్ని తిరిగి తానా ఖాతాలో జమ చేస్తానని శ్రీకాంత్ హామీ ఇచ్చారని అంటున్నారు.

# అడ్డంగా దొరికిన ఈసీ?

(1వపేజీ తరువాయి)గణాంకాలు చెప్తున్నాయి. అలాగే మిగిలిన 280 నియోజకవర్గాల్లో పోలైన ఓట్లకు మించి ఓట్లు లెక్కించారు. పోలైన ఓట్ల కంటే 4,538 ఓట్లు ఎక్కువగా లెక్కించబడిన అష్టి నియోజకవర్గంలో, ఉస్మానాబాద్ నియోజకవర్గంలో 4,155 ఓట్ల తేడా నమోదైంది. ఈ తేడా లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటరు ఓటింగ్ డేటా, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పోలైన ఓట్ల సంఖ్యను నమోదు చేసే ఫారమ్ 17%జ%కి సంబంధించి నెలకొన్న వివాదాన్ని మరోసారి తెరపైకి తెచ్చింది. దీనిపై ఇప్పుడు రాజకీయంగా రచ్చ మొదలైంది.

# ట్రంప్ తలుచుకుంటే అదానీ కేసు ఉఫ్!

(1వపేజీ తరువాయి)ఉపసంహరించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. చట్టం ఉన్నది ఒకరి ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి కాదని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం వద్ద అదానీ ఈ సమస్యను లేవనెత్తే అవకాశం ఉందని చెప్పారు. క్రిమినల్ లేదంటే సివిల్ అభియోగాలు లోపభూయిష్టంగా ఉన్నట్టు భావిస్తే కొత్త అధ్యక్షుడు ట్రంప్ కొత్త న్యాయ విభాగం, సెక్యూరిటీ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) క్రిమినల్, సివిల్ కేసులను ఉపసంహరించుకోవచ్చని బాత్రా వివరించారు.

# ఆర్ఆర్ఆర్ టార్చర్ కేసులో అధికారి అరెస్ట్

(1వపేజీ తరువాయి)హాజరయ్యారు. ఆయనను ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ప్రశ్నించారు. రఘురామను గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు ఆయనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆయన మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఈ నెల 13న కూడా విజయ్ పాల్‌ను ఇక్కడే విచారణ జరిపారు. 50 ప్రశ్నలకు ఆయన ముక్తసరిగా సమాధానాలు ఇచ్చారు. 'ఏమో తెలియదు.. గుర్తు లేదు.. మరిచిపోయా' అంటూ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మరోసారి నోటీసులు జారీ చేసి విచారించారు.

**విజయ్‌పాల్‌కు ఎదురుదెబ్బ**

కాగా.. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్ కు ఎదురుదెబ్బ తగిలింది. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును విజయ్‌పాల్ ఆశ్రయించారు. అయితే దీనిపై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, విజయ్‌పాల్ తరపు న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. వారి వాదనలు విన్న అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరలే ధర్మాసనం విజయపాల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

# కాంగ్రెస్ విజయోత్సవాలకు అగ్రనేతల రాక

(1వపేజీ తరువాయి)తేదీన సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు రేవంత్ రెడ్డి. అదే రోజు సాయంత్రం జరిగే వేడుక లకు తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, విద్యావంతులు, వివిధ రంగాల్లో ప్రతిభావంతులను ఆహ్వానించనుంది. నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున మహిళా శక్తి ప్రతినిధులను ఆహ్వానించనుంది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.5లక్షల జమ


(1వపేజీ తరువాయి)హామీని నిలబెట్టుకునేందు కు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కాంగ్రెస్ పార్టీ తమ ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి పెద్ద కొంతకాలంగా కసరత్తు చేస్తుంది.ఇందిరమ్మ ఇళ్ళ పథకం కోసం నిరీక్షణ ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ సొంత స్థలం ఉన్న పేదవారికి ఇల్లు నిర్మాణం చేయడం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొంది. అయితే ఈ పథకం అమలు కోసం ఇల్లు లేని నిరుపేదలు చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. నవంబర్ తొలి వారంలో ఈ పథకాన్ని అమలు చేస్తారని భావించినప్పటికీ అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. కీలక విషయం చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకంపైన మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక విషయాన్ని వెల్లడించారు ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇళ్లు మంజూరు చేసిందని త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు పూర్తి పారదర్శకంగా గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులు ఎంపిక చేస్తామని ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండబోదని ఆయన తెలిపారు. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం త్వరలోనే మొదటి విడతలో ఖాళీ స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు 400 చదరపు అడుగుల కొత్త ఇల్లు నిర్మించుకోవాలని, లబ్ధిదారునికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందని పేర్కొన్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు, నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తామని తెలిపారు. మొత్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని మంత్రులు వరుస ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఖచ్చితమైన తేదీ ఇప్పటివరకు వెల్లడించలేదు. దీంతో నేడు రేపు అంటూ ఇల్లు కట్టుకోవాలి అనుకునే నిరుపేద లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# వరంగల్ విమానాశ్రయం త్వరితగతిన పూర్తి

(1వపేజీ తరువాయి)కేంద్రమంత్రిని కలిసిన తెలంగాణా సీఎం, మంత్రుల బృందం తెలంగాణా రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సహకరించాలని వారు కోరారు. వరంగల్ తో పాటు పెద్దపల్లి, భద్రాద్రి, కొత్తగూడెం అదిలాబాద్‌లో విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని తెలిపారు. సెకండ్ టైర్ పట్టణాలలో విమానాశ్రయాల ఏర్పాటు అవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్ళారు. స్పందించిన ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడు ఇక తెలంగాణా సీఎంతో పాటు మంత్రుల బృందం భేటీపైన మాట్లాడుతూ తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణంపై సానుకూలంగా స్పందించిన మంత్రి రామ్మోహన్ నాయుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం చాలా వేగంగా పనులు చేస్తుందని, ఇప్పటికే భూసేకరణకు సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన తెలిపారు.

## జగన్‌కు అదానీ లంచం వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు

(1వపేజీ తరువాయి)కేలకలం రేపుతోంది. ఈ వ్యవహారంపై అమెరికా కోర్టులో కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో సెకితో ఒప్పందంపై విచారణ జరపాలని కోరుతూ సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు నలమోతు చక్రవర్తి ఏపీ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. జగన్ కు రూ. 1,750 కోట్ల లంచం ఇచ్చినట్టు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీయాలని కోరారు.



## ఆయన ఇలా చేస్తాడనుకోలేదు.. చిన్మయి కృష్ణదాస్ అరెస్ట్‌పై



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆయన ఇలా చేస్తాడనుకోలేదు.. చిన్మయి కృష్ణదాస్ అరెస్ట్‌పై పండిట్ రవిశంకర్ బంగ్లాదేశ్ లో ఇస్కాన్ కు చెందిన చిన్మయి కృష్ణదాస్ ప్రభు ను ఢాకా పోలీసులు అరెస్ట్ చేయడంపై ప్రముఖ ఆధ్యాత్మిక గురువు పండిట్ రవిశంకర్ స్పందించారు. పొరుగు దేశమైన బంగ్లాదేశ్ ప్రధాని మహ్మద్ యూనస్ ఇలా చేస్తాడని తాను అస్సలు ఊహించలేదని ఆయన అన్నారు.'చిన్మయి కృష్ణదాస్ ఒక ఆధ్యాత్మిక గురువు. ఆయన దగ్గర ఆయుధాలు లేవు. ఆయన దగ్గర తుపాకులు లేవు. ఆయన తన ప్రజల బాగోగులు చూసుకుంటున్నారు. ఆయన ప్రజల హక్కులకు మద్దతుగా నిలిచారు. మైనారిటీలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అలాంటి వ్యక్తిని బంగ్లాదేశ్ ప్రధాని అరెస్ట్ చేయించి ఉండకూడదు' అని పండిట్ రవిశంకర్ వ్యాఖ్యానించారు.మత గురువులను అరెస్ట్ చేయించడం ప్రభుత్వాలకుగానీ, ప్రజలకు గానీ, దేశానికి గానీ మంచిది కాదని, పైగా బంగ్లాదేశ్‌కు చెడ్డపేరు తెచ్చి పెడుతుందని పండిట్ రవిశంకర్ అభిప్రాయపడ్డారు. శాంతి కోసం కృషిచేసి నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్న బంగ్లాదేశ్ ప్రధాని మహ్మద్ యూనస్ ఇలా ఒక మత గురువును అరెస్ట్ చేయిస్తారని అస్సలు అనుకోలేదన్నారు.మత విద్వేషాలను రెచ్చగొట్టేవారిని వదిలేసి, హక్కుల కోసం పోరాడే వారిపై చర్యలకు దిగడం కరెక్టు కాదని రవిశంకర్ అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్‌కు ఉదారవాద దేశంగా మంచి పేరుందని, ఆ దేశం ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్నదని, అలాంటి దేశాన్ని ప్రధాని యూనస్ వెనక్కి తీసుకుపోదలుచుకున్నారా..? అని ఆయన ప్రశ్నించారు. చిన్మయి కృష్ణ దాస్‌ను విడిచి పెట్టాలని భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

## పట్టాలు తప్పిన 20 బోగీలు.. రైళ్ల రాకపోకలపై ప్రభావం



**న్యూఢిల్లీ-నవభూమి:** ఛత్తీస్‌గఢ్ లోని బిలాస్‌పూర్ రైల్వే డివిజన్‌లో బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది మంగళవారం ఉదయం 11:11 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడినట్లు రైల్వే అధికారులు తెలిపారు. బొగ్గు లోడ్‌తో కూడిన గూడ్స్ రైలు బిలాస్‌పూర్ నుంచి కట్నీకి వెళ్తోంది. ఈ క్రమంలో ఖోంగ్‌సార్ మధ్య రైలు పట్టాలు తప్పింది. ఏకంగా రైలులోని 20 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్రాక్‌ను క్లియర్ చేసి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించే పనులు మొదలు పెట్టారు. రైలు పట్టాలు తప్పడానికి గల ఖచ్చితమైన కారణాలు విచారణ తర్వాత తెలుస్తాయని అధికారులు తెలిపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. ఈ ఘటనతో ఆ మార్గంలో నడిచే పూరీ యోగ్నాగ్రి రిషికేష్ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్, దుర్గ్ -ఎంసీటీఎమ్ (ఉధంపూర్) ఎక్స్‌ప్రెస్ సహా పలు ప్యాసింజర్ రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆయా రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు.

## ఏపీ సహా నాలుగు రాష్ట్రాల్లో రాజ్యసభ ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదల




**న్యూఢిల్లీ-నవభూమి:** ఏపీ సహా నాలుగు రాష్ట్రాల్లో రాజ్యసభ ఉప ఎన్నికలకు షెడ్యూల్ ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు (6 ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది.

ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.

## రాహుల్‌గాంధీ ఓటమిని అంగీకరించడం నేర్చుకోవాలి : రవిశంకర్ ప్రసాద్




**ముంబై-నవభూమి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీఓటమికి ఈవీఎంల ట్యాంపరింగే కారణమని ఆ కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ కూడా ఈవీఎంలలో అవకతవకాలు జరిగాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతల తీరుపై బీజేపీ సీనియర్ నాయకుడు, ఎంపీ రవిశంకర్ ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


వారి పార్టీ ఎక్కడ ఓడిపోతే అక్కడ ఈవీఎంలను తప్పుపట్టడం కాంగ్రెస్ నేతలకు అలవాటుగా మారిందని రవి శంకర్ ప్రసాద్ అన్నారు. 'మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓడిపోయింది కాబట్టి ఈవీఎంలను తప్పుపడుతున్నారని, మరి జార?ండ్‌లో బీజేపీ ఓడిపోయిందిగా అక్కడ ఈవీఎంలు కరెక్టుగా ఉన్నట్టా..?' అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తన తీరు మార్చుకోవాలని, రాహుల్‌గాంధీ ఓటమిని అంగీకరించడం నేర్చుకోవాలని సూచించారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం.. తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు




**ముంబై-నవభూమి:** బంగాళా ఖాతంలో వాయు గుండం కొనసాగు తోంది. వచ్చే 12 గంటల్లో (27వ తేదీకి) అది తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ కారణంగా తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి చెన్నై నాగపట్నం, చెంగల్‌పట్టు, తిరువావూర్, కడలూరు సహా పలు జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం పడుతోంది.

# బంగ్లాదేశ్‌లో చిన్మయ్ దాస్ అరెస్ట్.. ఆందోళన వ్యక్తం చేసిన భారత్..



**న్యూఢిల్లీ-నవభూమి:** హిందూ సంస్థ సమ్మిళిత్ సనాతనీ జోట్ నేత చిన్మయ్ కృష్ణ దాస్ బెయిల్ పిటిషన్‌ను బంగ్లాదేశ్ కోర్టు తిరస్కరించింది. అతన్ని జైలుకు పంపాలని కోర్టు ఆదేశించింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన అకృత్యాలను నిరసిస్తూ గతంలో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుపై చర్యలు తీసుకున్నారు. దేశద్రోహం, మత సామరస్యానికి భంగం కలిగించారన్న ఆరోపణలపై బంగ్లాదేశ్ పోలీసులు ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేశారు. ఆ తర్వాత పలు హిందూ సంఘాలు ఢాకా వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. పలుచోట్ల హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. తాజాగా ఈ అంశంపై భారత్ స్పందించింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చిన్మయ్ దాస్‌ను అరెస్టు చేయడం, బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంపై ఆందోళన వ్యక్తం చేసింది.హిందువులతో పాటు మైనారిటీలందరికీ శాంతియుతంగా సమావేశమయ్యే హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛతో సహా భద్రత కల్పించాలని అధికారులకు సూచించింది. అక్టోబర్ 30న బంగ్లాదేశ్‌లో జాతీయ జెండాను అవమానించారన్న కారణంతో చిన్మయ్ దాస్ ప్రభుతో సహా 19 మందిపై దేశద్రోహ చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసులో ఇద్దరిని అరెస్ట్ సైతం చేశారు. సనాతన్ జాగరణ్ మంచ్ ఎనిమిది అంశాల డిమాండ్లతో చిట్టగాంగ్‌లోని లాల్దిఘి మైదానంలో ర్యాలీ నిర్వహించింది. చౌరస్తాలో ఉన్న ఆజాదీ స్తంభంపై కొందరు వ్యక్తులు కాషాయ జెండాలను ఎగుర వేశారు. జాతీయ జెండాను అవమానించారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గత ఆగస్టులో ప్రధాని షేక్ హసీనా విద్యార్థి ఆందోళనలతో రాజీనామా చేయాల్సి వచ్చింది. హసీనా సర్కారు పతనం అనంతరం.. మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక సర్కారు కొలువుదీరింది. ఆ తర్వాత హిందువులు, ఇతర మైనారిటీ ప్రజలపై దాడులు జరిగాయి. దీనికి వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. అక్టోబర్ నుంచి సనాతన్ జాగరణ్ మంచ్ చిట్టగాంగ్‌లో మైనారిటీల రక్షణ, హక్కులను డిమాండ్ చేస్తూ నిరసనలు తెలుపుతున్నది. ఇందులో చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుత్వ పాల్గొని.. తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. మైనారిటీల తరఫున తాత్కాలిక ప్రభుత్వం ఎదుట ఎనిమిది డిమాండ్లను పెట్టారు. మైనారిటీలపై దాడులకు తెగబడే వారిని విచారించేందుకు తాత్కాలిక ట్రైబ్యునల్ ఏర్పాటు, బాధితులకు పరిహారం, పునరావాసం, మైనారిటీ రక్షణ చట్టం అమలు, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఏర్పాటు డిమాండ్ చేస్తూ నిరసనలు చేపడుతున్నారు.

## వాట్సాప్, జీమెయిల్‌ను వాడకుండా నిషేధించిన ప్రభుత్వం..!




**న్యూఢిల్లీ-నవభూమి:** సున్నితమైన అధికారిక దస్త్రాలను వాట్సాప్, జీమెయిల్ వంటి థర్డ్ పార్టీ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించకుండా జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం నిషేధించింది. ఈ మేరకు సాధారణ పరిపాలనశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా ప్లాట్‌ఫారమ్‌ల నుంచి డేటా లీక్, భద్రతా ఉల్లంఘనలు పెరిగే ప్రమాదం ఉందని ఉత్తర్వుల్లో పేర్కొంది. వాట్సాప్, జీమెయిల్ వంటి యాప్స్ సున్నితమైన, రహస్య డేటాను నిర్వహించేందుకు వీలుగా రూపొందించలేదని స్పష్టం చేసింది. ఆయా వ్యవస్థలు ప్రభుత్వ కమ్యూనికేషన్‌కు అవసరమైన కఠినమైన ప్రమాణాలకు అనుగుణంగా లేవని పేర్కొంది.

అధికారులు, ఉద్యోగులు థర్డ్ పార్టీ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగిస్తున్న తీరు పాలనా యంత్రాంగం దృష్టికి వచ్చిందని ఉత్తర్వుల్లో పేర్కొంది. కీలకమైన సమాచారం బయటపడితే భద్రత, సమగ్రతకు తీవ్రమైన ముప్పు కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. థర్డ్ పార్టీ టూల్స్‌తో సున్నితమైన, గోప్యంగా ఉంచాల్సిన సమాచారాన్ని పంపిన సందర్భంలో అనధికారిక యాక్సెస్, డేటా లీక్, భద్రతా ఉల్లంఘనలు తదితర అనేక సమస్యలకు దారి తీయవచ్చని పేర్కొంది. సున్నితమైన సమాచారాన్ని నాలుగు కేటగిరిలుగా విభజించారు. టాప్ సీక్రెట్, సీక్రెట్, కాన్ఫిడెన్షియల్, రిస్ట్రిక్టెడ్‌గా విభజించింది.టాప్ సీక్రెట్, సీక్రెట్ డాక్యుమెంట్స్ ఇంటర్నెట్ ద్వారా షేర్ చేయరు. కేవలం ఎస్ఏజీ గ్రేడ్ ఎన్‌క్రిప్షన్‌తో క్లోజ్డ్ నెట్‌వర్క్ ద్వారా మాత్రమే సంబంధిత సమాచారాన్ని పంపనున్నారు. ప్రభుత్వ ఈమెయిల్స్, ప్రభుత్వ ఇన్‌స్టంట్ మెస్సేజింగ్ ప్లాట్‌ఫామ్(ల కాన్ఫిడెన్షియల్, పరిమితమైన సమాచారాన్ని పంపేందుకు ఉపయోగాలని ప్రభుత్వం సూచించింది. ఈ-ఆఫీస్ వ్యవస్థలో సరైన ఫైర్‌వాల్, వైట్‌లిస్ట్ చేయబడిన ఐపీ అడ్రెస్‌లను ఉపయోగించాలని ఆదేశించింది. రహస్య డేటాపై చర్చిస్తున్న సమయంలో అమెజాన్ ఎకో, యాపిల్ హోమ్‌పాడ్, గూగుల్ హోమ్ మొదలైన డిజిటల్ అసిస్టెంట్ డివైజ్‌లకు దూరంగా ఉండాలని చెప్పింది.

## పేపర్ బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహించాలన్న కేఏ పాల్ పిల్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈవీఎంల ద్వారా కాకుండా.. పేపర్ బ్యాలెట్‌ద్వారా ఎన్నికలు నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌ను ఇవాళ సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. ఎన్నికల వేళ ఏం జరుగుతోందంటే, ఒకవేళ ఎన్నికల్లో గెలిస్తే, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు ట్యాంపర్ కాలేదంటున్నారని, ఒకవేళ ఎన్నికల్లో ఓటమి చెందితే, అప్పుడు ఈవీఎంలు ట్యాంపర్ అయినట్లు చెబుతున్నారని సుప్రీం పేర్కొన్నది. జస్టిస్ విక్రమ్ నాథ్, పీబీ వరాలేతో కూడిన ధర్మాసనం ఇవాళ ఓ కేసులో తీర్పు ఇచ్చింది. మద్యం, డబ్బులు పంపిణీ చేసే అభ్యర్థిని ఎన్నికల్లో పాల్గొనకుండా అయిదేళ్ల పాటు బహిష్కరించేలా ఈసీ నిబంధనలు తీసుకురావాలని చేసిన అభ్యర్థనను కూడా కోర్టు కొట్టిపారేసింది. పేపర్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ కేఏ పాల్ .. సుప్రీంకోర్టులో పిల్ వేశారు. మీరు వేసిన పిల్ ఆసక్తికరంగా ఉందని, ఇలాంటి అద్భుతమైన ఐడియాలు ఎలా వస్తాయని కోర్టు అడిగింది. అయితే సుమారు మూడు లక్షల మంది అనాథలు, 40 లక్షల మంది వితంతువులను రక్షించిన సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్నాని పిటీషనర్ తెలిపారు. ఆ సమయంలో కోర్టు స్పందిస్తూ.. రాజకీయ రంగంలోకి ఎందుకు ప్రవేశిస్తున్నారని అడిగింది. మీకు అనుభవం ఉన్న రంగం వేరు కాదా అని కోర్టు చెప్పింది. దానికి పాల్ సమాధానం ఇస్తూ 150 దేశాల్లో తాను తిరిగానన్నారు. దానికి కోర్టు స్పందిస్తూ ఆయా దేశాల్లో పేపర్ బ్యాలెట్ ఉందా లేక ఈవీఎంలు ఉన్నాయా అని అడిగింది. విదేశాలు ఎక్కువ శాతం పేపర్ బ్యాలెట్‌కు మొగ్గుచూపినట్లు పిటీషనర్ చెప్పారు. భారత్ కూడా పేపర్ బ్యాలెట్‌ను తిరిగి అమలు చేయాలన్నారు.అయితే ప్రపంచ దేశాలకు విరుద్ధంగా మనం ఎందుకు ఉండకూడదని కోర్టు ప్రశ్నించింది. మన దగ్గర ఎన్నికల్లో అవినీతి జరుగుతోందని, ఈసారి ఎన్నికల వేళ సుమారు 9వేల కోట్లు ఈసీ సీజ్ చేసిందని పాల్ తెలిపారు. ఒకవేళ మీరు చెప్పినట్లే పేపర్ బ్యాలెట్‌కు వెళ్తే, అవినీతి తగ్గుతుందా అని కోర్టు ప్రశ్నించింది. దానికి పాల్ సమాధానం ఇస్తూ.. ఈవీఎంలను ట్యాంపర్ చేయవచ్చు అని టెస్లా ఓనర్ ఎలన్ మస్క్ చెప్పినట్లు గుర్తు చేశారు. ఈవీఎంలను ట్యాంపర్ చేయడం జరుగుతుందని ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, గత సీఎం వైఎస్ జగన్ చెప్పినట్లు పాల్ వెల్లడించారు. చంద్రబాబు ఓడినప్పుడు ఈవీఎంలు ట్యాంపర్ అయినట్లు చెప్పారని, ఇప్పుడు వైఎస్ జగన్ ఓడారని, ఆయన కూడా ఈవీఎంలు ట్యాంపర్ అయినట్లు చెబుతున్నారని ధర్మాసనం తెలిపింది.ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేసినట్లు అందరికీ తెలుసు అని పిటీషన్ చెప్పారని, దానికి బెంచ్ సమాధానం ఇస్తూ.. ఏ ఎన్నికల్లోనూ తమకు డబ్బులు అందలేదని చెప్పింది. డబ్బు, మద్యం పంపిణీని ఎన్నికల వేళ నిలిపివేయాలని కోరుతూ పాల్ తన పిటీషన్ లో కోరారు. ఓటర్ల చైతన్యం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిటీషన్ తెలిపారు. కోర్టు స్పందిస్తూ.. ఇదో విషాదభరిత పరిస్థితి అని, విద్యావంతుల్లో 32 శాతం మంది ఓటు వేయడం లేదని, ప్రజాస్వామ్యం ఇలా ఉంటే, భవిష్యత్తులో ఏమీ చేయలేమని పిటీషనర్ తెలిపారు.

## 26/11 ముంబై మారణహోమానికి 16 ఏళ్లు



**ముంబై-నవభూమి:** 26/11. ఈ సంఖ్య చూడగానే ముందుగా గుర్తొచ్చేది దేశ ఆర్థిక రాజధాని ముంబై ఉగ్రదాడి ఘటనే. మహా నగరంలో జరిగిన మారణహోమానికి నేటికి 16 ఏళ్లు. నాటి చీకటి రోజును భారతీయులు ఎప్పటికీ మర్చిపోలేరు.సముద్ర మార్గం ద్వారా ముంబైలోకి ప్రవేశించిన పాకిస్థానీ ఉగ్రవాదులు.. నగరంలో మారణహోమాన్ని సృష్టించారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ముంబై చాబాద్ హౌస్, నారిమన్ హౌస్, కామా హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ దాడిలో అనేక మంది గాయపడ్డారు. భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో తొమ్మిది మంది ఉగ్రవాదులు మతమయ్యారు.16 ఏళ్ల క్రితం అంటే 2008 నవంబర్ 26న పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొలాబా సముద్ర తీరం వెంబడి దక్షిణ ముంబైలోకి ప్రవేశించిన ఈ ముఠా తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ సహా అనేక ప్రాంతాల్లో విచక్షణారహితంగా దాడులు జరిపారు. ఈ దాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి అజామ్ ఛీమా కీలక సూత్రధారిగా గుర్తించారు.దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదులకు అజామ్ శిక్షణ ఇచ్చినట్లు అమెరికా నిఘా వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాది కసబ్‌ను సజీవంగా పట్టుకున్నారు. కోర్టు ఉరి శిక్ష విధించడంతో 2012 నవంబర్ 21న పూణేలోని ఎరవాడ జైలులో ఉరి తీశారు. 26/11 పేలుళ్ల ఘటన మాత్రమే కాకుండా ఇతర బాంబు పేలుళ్లకు కూడా అజామ్ సూత్రధారిగా వ్యవహరించారు. 2006లో ముంబై రైళ్లలో జరిగిన బాంబు పేలుడు వెనుక అతని హస్తం ఉందని అప్పట్లో తేల్చారు. ఈ పేలుళ్లలో 188 మంది ప్రాణాలు కోల్పోగా.. 800 మంది దాకా తీవ్రంగా గాయపడ్డారు.

## తిరుమల శ్రీవారి హుండీలో చోరీ..



**తిరుమల-నవభూమి:** తిరుమల శ్రీవారి హుండీలో చోరీ జరిగింది. ఈ నెల 23న మధ్యాహ్నం 2 గంటలకు జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో తమిళనాడులోని శంకరన్ కోవిల్‌కు చెందిన వేణులింగం అనే యువకుడు వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఉన్న స్టీల్ హుండీలో నగదును దొంగలించే ప్రయత్నం చేశాడు. ఆ క్రమంలో కొంత నగదు తస్కరించి.. అక్కడి నుంచి పరారయ్యాడు. ఇదంతా హుండీ సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డు అయింది.విషయాన్ని గుర్తించిన భద్రతా సిబ్బంది.. అదే రోజు సాయంత్రం 6 గంటలకు పట్టుకున్నారు. అనంతరం అతడిని భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించారు. విచారణ సందర్భంగా అతడి వద్ద రూ.15 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత నిందితుడిని టీటీడీ విజిలెన్స్ అధికారులు పోలీసులకు అప్పగించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహారాష్ట్ర సీఎం పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా



**ముంబై-నవభూమి:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా చేశారు. ఇవాళ ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. షిండే వెంట డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకూ షిండే ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగనున్నారు.

## మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివి, ఓడితే ట్యాంపరింగా?: కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం



**న్యూఢిల్లీ-నవభూమి:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల స్థానే తిరిగి పాత పద్ధతిలో బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌ను తీసుకురావాలంటూ ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారంనాడు కొట్టివేసింది. "మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివి, ఈవీఎంలు ట్యాంపర్ కాలేదని అంటారు. ఓడిపోతే మాత్రం ఈవీఎంల ట్యాపరింగ్ జరిగిందని అంటారు" అని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పీబీ వరలేతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌ను నిలదీసింది.బ్యాలెట్ పేపర్ల విధానాన్ని తిరిగి తీసుకురావాలని, ఓటర్లకు డబ్బులు, మద్యం పంచినట్టు తేలిన అభ్యర్థులపై అనర్హత వేటు వేయాలని, ఎన్నికల అవకతవకలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన విధానం రూపొందించాలని కేఏ పాల్ కోర్టుకు తాన వాదన వినిపించారు. పలు విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని అనుసరస్తున్నరని అన్నారు. ఎన్నికల సమయంలో దేశంలో వేల కోట్ల అవినీతి కూడా జరుగుతోందన్నారు.దీనిపై ధర్మాసనం తిరిగి కేఏ పాల్‌ను నిలదీసింది. మిగతా ప్రపంచంలో బ్యాలెట్ ఓటింగ్ జరుగుతున్నంత మాత్రాన మీరెందుకు భిన్నంగా ఉండాలని కోరుకోవడం లేదు? బ్యాలెట్ విధానాన్ని అనుసరించినంత మాత్రాన అవినీతి ఆగిపోతుందని అనుకుంటున్నారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రస్తుతం లెవనెత్తుతున్న సమస్యలకు బ్యాలెట్ పేపర్ల ఓటింగ్ సమర్థవంతమైన, ఆచరణకు యోగ్యమైన పరిష్కారం కాదని ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది.



## షిండే హ్యాపీగా లేరు.. కేంద్ర మంత్రి వెల్లడి

**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్ర కొత్త సీఎం ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ-అథవాలే అధ్యక్షుడు రామ్‌దాస్ అథవాలే మంగళవారంనాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫడ్నవిస్ ముఖ్యమంత్రి కావాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయంగా ఉందని, అయితే ఏక్‌నాథ్ షిండే సంతోషంగా లేరని, ఆయన అసంతృప్తిని తొలగించాల్సి ఉంటుందని అన్నారు. త్వరలోనే ఈ వివాదానికి తెరపడుతుందని చెప్పారు."దేవేంద్ర ఫడ్నవిస్ 4 అడుగులు వెనక్కి తీసుకున్నట్టే ఏక్‌నాథ్ షిండే కూడా రెండడుగులు వెనక్కి తీసుకోవాలి. ఫడ్నవిస్ నాయకత్వం కింద పనిచేసే విషయంపై ఆయన ఆలోచించాలి. ఏక్‌నాథ్ షిండే ఉప ముఖ్యమంత్రి కావచ్చు, కేంద్ర మంత్రి కూడా కావచ్చు" అని అథవాలే అన్నారు. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తప్పనిసరిగా దీనిపై ఆలోచించి సాధ్యమైనంత త్వరగా దీనిపై నిర్ణయం తీసుకుంటుందని అనుకుంటున్నట్టు చెప్పారు. "ఏక్‌నాథ్ షిండే, ఆయన 57 మంది ఎమ్మెల్యేలు అవసరం మాకుంది. త్వరగా ఒక అవగాహనకు వచ్చి, గట్టి ధీమాతో క్యాబినెట్ విస్తరణ జరపాలి. క్యాబినెట్‌లో మా పార్టీకి కనీసం ఒక మంత్రి పదవి ఇవ్వాలి. దేవేంద్ర ఫడ్నవిస్ ముందు కూడా మా పార్టీ డిమాండ్‌ను ఉంచా" అని అథవాలే తెలిపారు.



## సనాతన ధర్మంలో మనుస్మృతి భాగమా?

సామాజిక మార్పులు, సమన్యాయం అనే కోణాల నుంచి సనాతనధర్మంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అవి చాలావరకు హిందూ ధర్మ గ్రంథమైన మనుస్మృతిపై కేంద్రీకృతమవుతున్నాయి. హిందూ జీవన విధానంలో మనుస్మృతికి విశేష చారిత్రక ప్రాముఖ్యత ఉన్నది. సమాజంలో అంతస్తులు, కులం, కుటుంబ జీవితంలో మగ-ఆడ పాత్రల గురించి మనుధర్మం చెప్పిన విషయాలు నిశితంగా ప్రశ్నింపబడుతున్నాయి. వర్తమాన కాలంలో వాటి నైతిక అవసరాన్ని విమర్శకులు ఒప్పుకోవడం లేదు. మనుస్మృతిపై ఈ విమర్శ తరచుగా సనాతనధర్మంపై పరోక్ష విమర్శే అవుతోంది. మనుస్మృతిని, సనాతన ధర్మాన్ని ఒకటిగా చేసి సనాతనధర్మాన్ని తప్పుగా అన్వయిస్తున్నారు. మనుస్మృతిలో ఉన్న అసమానతలు సనాతనధర్మంలో భాగమని పొరబడుతున్నారు. సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తున్నారు. మనుస్మృతిని సనాతనధర్మంతో ఎలా ముడిపెట్టారో, మారుతున్న కాలంలో ఆ అనుసంధానాన్ని, ఈనాటి యోగ్యత, విలువ, నైతిక ప్రమాణాలను బట్టి ఎందుకు పునః పరిశీలించాలో, చాలామంది వాదనలోని పస ఏమిటో అర్థం చేసుకుందాం.సనాతన ధర్మం హిందూ ఆధ్యాత్మికతకు పునాది. శాశ్వతమైన, అందరికీ వర్తించే సూత్రాలను అది ప్రవచిస్తుంది. అవి: సత్యం, ధర్మం, అహింస, ఆత్మజ్ఞానం కోసం ప్రయత్నంపై కేంద్రీకృతమై ఉన్నాయి. వ్యక్తిగత విముక్తి (మోక్షం) మీద దృష్టిపెట్టిన సనాతనధర్మం, నీతిమంతమైన జీవనం, ప్రపంచ సామరస్యాన్ని నొక్కి చెబుతుంది. ఒక ప్రత్యేక చరిత్ర గ్రంథమైన మనుస్మృతితో పోలిస్తే, సనాతనధర్మం కాలానుగుణంగా మారే స్వభావం కలిగిన ఒక పెద్ద ఆధ్యాత్మిక వ్యవస్థ.


వేద కాలంలోనే సామాజిక విభజనలపై ప్రాథమిక సూచనలు ఉన్నాయి. వర్ణ అనే పదం ఋగ్వేద కాలంలోనే ముందుకు వచ్చింది. ఋగ్వేదంలోని పురుషసూక్తం మంత్రంలో ఈ విషయం ప్రస్తావించబడింది. ఇది ప్రధానంగా వృత్తి ఆధారంగా ఉండేది కాని వంశ పారంపర్యం కాదు. వృత్తినిబట్టి కుల గుర్తింపు ఎక్కువగా ఉండేది. ఉపనిషత్తుల కాలంలో తాత్విక చింతన, సత్యాన్వేషణ పెరిగాయి. అదే కాలంలో సామాజిక విభజనలూ స్థిరపడటం ప్రారంభమైంది. రామాయణ కాలంలో మన సమాజంలో నాలుగు ప్రధాన వర్ణాలు స్థిరపడ్డాయి : బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు. బ్రాహ్మణులు విద్యాబోధన, వేదాధ్యయనం చేసేవారు. క్షత్రియులు రాజ్యపాలన, యుద్ధ విద్యలో నిష్ణాతులు. వైశ్యులు వాణిజ్యం, వ్యవసాయంతో జీవించేవారు. శూద్రులు ఇతర వర్ణాలకు సేవలు అందించేవారు. అయితే ఈ వ్యవస్థ సులభంగా మారే సౌలభ్యం ఉండేది. చోరుడు అయిన వాల్మీకి మహర్షిగా మారడం అందుకొక ఉదాహరణ. మహాభారత కాలంలో కూడా వర్ణ వ్యవస్థ కొనసాగినా, వ్యక్తి గుణగణాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కర్ణుడు సూత పుత్రుడిగా పుట్టినా, అతని యోధ గుణాలను గుర్తించి, మహావీరుడిగా గౌరవించారు. ఆ కాలంలో జన్మకంటే కర్మకే ప్రాధాన్యత ఇచ్చిన సమాజం ఉండేది.బౌద్ధ యుగంలో బుద్ధుడు కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించాడు. ఆయన దృష్టిలో మనిషి విలువ అతని జన్మతో కాదు, కర్మతో నిర్ణయించబడాలి. బౌద్ధ సంఘంలో అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించారు. ఇది సమాజంలో సమానత్వ భావనను పెంపొందించింది.సుమారు క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 200 మధ్య కాలంలో విరచితమైన మనుస్మృతి 'మనుధర్మశాస్త్రం'గా సుప్రసిద్ధమయింది. మనుస్మృతి నిర్దేశించిన కుల వ్యవస్థ కఠినమైంది. ప్రతి కులానికి నిర్దిష్ట వృత్తులు, ఆచారాల నిర్ణయాలు, జన్మాధారిత కుల నిర్ణయం, వివాహ నియమాలు, సామాజిక నియంత్రణలు, అంతర్ కుల వివాహాలపై ఆంక్షలు, సామాజిక హోదా పూర్తిగా జన్మ ఆధారితంగా మారింది. ఇది పురాతన హిందూ సమాజానికి వేర్వేరు సామాజిక వర్గాల విధులు, పాలన, మంచి నడవడిక గురించి క్రోడీకరించడానికి ప్రయత్నించింది. ఇది పురాతన హిందూ సమాజాన్ని చాలా ప్రభావితం చేసింది. ఆ కాలంలో సామాజిక క్రమాన్ని నిలబెట్టడానికి కుల వ్యవస్థ, లింగ భేదం ఎలా పనిచేసిందో చూపిస్తుంది. అయితే మనుధర్మ ఆదేశాలు ముఖ్యంగా అంతస్తులు, కులం, స్త్రీ%-%పురుష విషయాలలో ఈనాటి సమానత్వ విలువలతో పొసగవు. అందుకే సనాతనధర్మంలో మనుస్మృతి స్థానాన్ని పునర్%-%వ్యాఖ్యానించాలని లేదా పూర్తిగా తిరస్కరించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.

మనుస్మృతిపై విమర్శలు, ముఖ్యంగా కుల కోణం నుంచి వ్యక్తమవుతున్న ఆక్షేపణలు సనాతనధర్మం పట్ల అభిప్రాయాలను ఎందుకు ప్రభావితం చేస్తున్నాయి? కాల క్రమంలో కుల వ్యవస్థ మరింత సంక్లిష్టమైంది. ప్రాంతీయ వృత్తులు, జాతి ఆధారంగా ఉపకులాలు ఏర్పడ్డాయి. కుల ఆధారిత వృత్తులు తరతరాలుగా కొనసాగాయి. అస్పృశ్యత వంటి సామాజిక దురాచారాలు బలపడ్డాయి. ప్రాచీన హిందూ సామాజిక నిర్మాణంలో మనుస్మృతి పోషించిన పాత్రను సనాతనధర్మంతో ముడిపెట్టారు. చాలా హిందూ గ్రంథాలు ఆధ్యాత్మిక, నైతిక విలువలను నొక్కి చెప్పినప్పటికీ, మనుస్మృతి చూపించిన సామాజిక ప్రభావం వల్ల హిందుత్వాన్ని కులంతో ముడిపడి ఉన్నదిగా చూస్తున్నారు. ఇదే కుల వ్యవస్థ సనాతనధర్మంలో అంతర్భాగమని భావించేందుకు దారితీస్తోంది. ఆదిశంకర, రామానుజ, బసవ, వివేకానంద, అంబేద్కర్ వంటి సంస్కర్తలు మనుస్మృతిలోని వివక్షపూరిత అంశాలను బహిరంగంగా విమర్శించారు. అంబేద్కర్ కుల వివక్షను నిరసిస్తూ మనుస్మృతి ప్రతులను బహిరంగంగా తగలబెట్టారు. సామాజిక న్యాయం, మానవ గౌరవంపై ఆధారపడిన ధర్మం కోసం వాదించారు. సనాతనధర్మం కాలానుగుణంగా అందరి మేలుకోసం, అందరినీ కలుపుకుపోయే సమ్మిళిత విలువలతో సరిపోతుందని, మనుస్మృతి నిర్దేశించిన సామాజిక కఠినత్వాలను అధిగమించుతుందని హిందూ మత సంస్కర్తలు వాదించారు. హిందుత్వంపై అవగాహన లోపంతో నవీన విమర్శకులు చాలామంది మనుస్మృతిలో ఉన్న కుల ఆధారిత నియమాలే మొత్తం సనాతనధర్మానికి కేంద్రమని తప్పుగా భావిస్తున్నారు. వాస్తవానికి, సనాతనధర్మం వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత వంటి వైవిధ్యపూరిత బోధనలను కలిగి ఉంది. ఇవి కుల వ్యవస్థ కంటే, నైతిక సూత్రాలు, వ్యక్తిగత విధులను (స్వధర్మం) గురించి ఎక్కువగా వివరించుతాయి.హిందూ ధర్మ సంప్రదాయానికి ఒకే అధికారిక గ్రంథం లేదు. మనుస్మృతి చారిత్రకంగా సామాజిక నిర్మాణాలను ప్రభావితం చేసినప్పటికీ, భగవద్గీత, ఉపనిషత్తుల వంటి ఇతర గ్రంథాలు ఆధ్యాత్మిక సమానత్వం, వ్యక్తిగత ఎదుగుదల గురించి నొక్కి చెబుతాయి. ఈ గ్రంథాలు ఈనాటి విలువలతో సరిపోతాయి. సామాజికంగా కఠినమైన మనుస్మృతి నియమాల కంటే సనాతనధర్మ ప్రాథమిక విలువలను అవి నొక్కి చెబుతాయి.మనుస్మృతి మొదట్లో హిందూ సమాజాన్ని రూపొందించినప్పటికీ, దాని సామాజిక సిద్ధాంతాలు, ముఖ్యంగా కులం, స్త్రీ-పురుష సంబంధిత విషయాలు ఆధునిక నైతిక విలువలతో సరిపోవని చాలా మంది నమ్ముతున్నారు. సనాతనధర్మంలోని ప్రధాన విలువలు- సత్యం, ధర్మం, అహింస, నీతిమంతమైన జీవన విధానం మనుస్మృతి నిర్దేశాలను అధిగమిస్తాయి. సామాజిక విలువలు మారుతున్న కొద్దీ హిందూ తత్వశాస్త్రం కూడా ప్రాశస్త్యం కలిగి ఉండేలా చేస్తుంది.మనుస్మృతిని సనాతనధర్మం నుంచి వేరుచేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా అంతస్తులు, కుల, లింగ వివక్షలను సనాతనధర్మం ప్రబోధించలేదని, ప్రోత్సహించదని అర్థం చేసుకోవాలి. హిందూ ధర్మానికి ప్రాతిపదికలుగా వేదాలు, ఉపనిషత్తులను మాత్రమే గుర్తించి గౌరవించాలి.

# స్మృతి పథంలో నవంబర్ 26న మన 75వ రాజ్యాంగ దినోత్సవం!



2024 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని జరుపు కుంటున్నాం. మన రాజ్యాంగం పట్ల మనకు ఎన్ని భిన్న అవగాహనలు, భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఈ రాజ్యాంగ పరిధిలో కొన్ని ప్రజాస్వామ్య హక్కులు, స్వేచ్ఛ సమానత్వం, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ఉన్నాయి. నేను రాజ్యాంగం పట్ల ఆ భిన్న అభిప్రాయాలు జోలికి పోవడం లేదు.నేడు మనం అనుభవిస్తున్నటువంటి స్వతంత్రం , అందుకు మనం రూపొందించుకున్న రాజ్యాంగం. ఎందరో దేశభక్తుల అనన్యమైన త్యాగాల ఫలితం. రెండు శతాబ్దాలకు పైగా సామ్రాజ్యవాదుల పాలనలో మగ్గిన భారతీయులు స్వతంత్ర పాలన కొరకు అనన్యమైన త్యాగాలు చేశారు. భారత భూభాగం నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వెళ్లటమే కాకుండా ఒక మానవుడిని మరొక మానవుడు దోచుకోవటానికి వీలులేని న్యాయసమ్మతమైన సాంఘిక, ఆర్థిక ,రాజకీయ వ్యవస్థ కోసం జాతీయోద్యమ నేతలు పోరాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ తదితరుల నాయకత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసాయుత పద్ధతుల్లో పోరాడింది. బ్రిటిష్ సామ్రాజవాదులకు వ్యతిరేకంగా భగత్ సింగ్ ,రాజగురు, సుఖదేవ్, అష్ఫుల్లా ఖాన్, రోషన్ సింగ్, రాంప్రసాద్ బిస్మిల్, , ఖుదీరాంబోస్,లాంటిఎందరో విప్లవ యువ కిశోరాలు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా ఎంచి ఉరి కొయ్యలను ముద్దాడారు. చంద్రశేఖర్ ఆజాద్ లాంటి దేశభక్తులు ఆత్మార్పణగావించుకున్నారు. బిర్సా ముండా లాంటి గిరిజన యోధులు, తెలుగు నేలపై అల్లూరి సీతారామరాజు, కన్నెగంటి హనుమంతు లాంటి వారు ఎన్ కౌంటర్లలో అమరులయ్యారు. నేతాజీ సుభాష్ చంద్రబోస బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తుద ముట్టించటానికి రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీతో కలిసి పోరాడటానికి అజాద్ హిందూ ఫౌజ్ స్థాపించాడు. 1945 లో బ్రిటన్ లేబర్ పార్టీ నాయకుడైన క్లెమెంట్ అట్లీ ప్రధాన మంత్రి అయ్యారు. భారతదేశానికి స్వాతంత్రం ప్రకటించడానికి ఉద్దేశించి 1946 ఫిబ్రవరిలో లార్డ్ పెతిక్ లారెన్స్ మరో ఇద్దరు సభ్యులతో కూడిన "క్యాబినెట్ మిషన్ కమిటీ"ని భారతదేశానికి పంపించారు. అప్పుడు భారతదేశానికి వైస్రాయిగా లార్డ్ వేవ్ వెల్ ఉన్నారు.ఈ "క్యాబినెట్ మిషన్ " 1946 మార్చి 24న భారతదేశానికి వచ్చింది. భారతదేశానికి నూతన రాజ్యాంగానికి మత ప్రాతిపదికన హిందూ- ముస్లిం- సిక్కు మతాల సభ్యులను ఎన్నికచేయాలని, పై స్థాయిలో సమాఖ్య




ప్రభుత్వం, క్రింది స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వాలు, మధ్య స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు ఉంటారని మూడంచెల పథకాన్ని ప్రతిపాదించింది. భారతదేశంలోని జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీని, ముస్లిం లీగ్ ని, ఇతరులతోటి సంప్రదింపులు జరిపింది. దీనిని లౌకికవాది అయిన జవహర్లాల్ నెహ్రూ, ముస్లిం లీగ్ నాయకుడు మహమ్మద్ అలీ జిన్నా, సిక్కు నాయకుడు వ్యతిరేకించారు. క్యాబినెట్ మిషన్ ప్లాన్ వైఫల్యం చెందింది. ఆ తరువాత బ్రిటన్ ప్రధాని అట్లీ భారతదేశానికి లార్డ్ మౌంట్ బాటెన్ ను వైస్రాయిగా నియమించారు.584 సంస్థానాలుగా భారతదేశం ఉన్నది. లార్డ్ మౌంట్ బాటెన్ వైస్రాయిగా వచ్చిన తర్వాత భారత రాజ్యాంగ పరిషత్ ఎన్నికలు జరిగాయి. భారత రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు జరిగిన తర్వాత రెండు రాజ్యాంగాలు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అఖండ భారతదేశం రెండు భాగాలు అయింది. ఒకటి భారతదేశంగా రెండవది పాకిస్తాన్ గా ఏర్పడ్డాయి. పాకిస్తాన్ ఏర్పడ్డ రాజకీయ రాజ్యాంగ విషయాలను స్థలా భావం వలన ఈ వ్యాసంలో ఇక్కడ చర్చించ దల్చుకోలేదు.ఆ తదనంతరం అనేక పరిణామాల తరువాత భారత రాజ్యాంగ పరిషత్ ఎన్నికలు 1946 జులై నుండి సెప్టెంబర్ వరకు ఎన్నికలు జరిగాయి. జాతీయ కాంగ్రెస్ ఇతరులు 223, ముస్లిం లీగ్ 73, ప్రిన్సిలీ స్టేట్స్ (వివిధసంస్థానాల) నుంచి 73 ఎన్నికయ్యారు. రాజ్యాంగ పరిషత్ కు ఎన్నికలు జరిగిన తర్వాత ముస్లిం లీగ్ పాకిస్తాన్ గా విడబడాలని పట్టుబట్టింది. దేశంలో అనేక చోట్ల మతకలహాలు జరిగాయి. ఫలితంగా అఖండ భారతదేశం ,భారతదేశం -పాకిస్తాన్ గా విడబడింది. భారతదేశంలో ఉండటానికి ఇష్టపడిన ఎన్నికైన సభ్యులు 299 మంది భారత రాజ్యాంగ పరిషత్తు గా ఏర్పడ్డారు. 1946 డిసెంబర్ 9వ తేదీన డాక్టర్ సచ్చిదానంద సిన్హా అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రాజ్యాంగ పరిషత్ మొత్తం 22 కమిటీలను ఏర్పాటు చేసింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షుడుగా రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ 29 ఆగస్టు 1947 ఏర్పడింది. ప్రపంచంలో గొప్ప న్యాయనిపుణుడైన డాక్టర్ బి. నరసింగరావు ఏ బి ఎన్ రావు రాజ్యాంగ పరిషత్ డ్రాఫ్టింగ్ కమిటీ సలహా సభ్యుడిగా ఉన్నాడు. ఒకరకంగా చెప్పాలంటే రాజ్యాంగం రూపు రేఖలను అంబేద్కర్ గారి పర్యవేక్షణలో రూపొందించింది డాక్టర్ బి.ఎన్.రావు. ఈవిషయాన్ని సాక్షాత్తు అంబేద్కర్ గారే రాజ్యాంగ పరిషత్ కు చెప్పారు. ప్రాథమిక హక్కుల ను రూపొందించే కమిటీకి సర్దార్ వల్లభాయ్ పటేల్ బాధ్యత వహించారు.భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి ప్రపంచంలోని మొత్తం 60 రాజ్యాంగాలను అధ్యయనం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మన రాజ్యాంగ కర్తలు రాశారు. భారతదేశం వివిధ మత, కుల, తెగల,భాషల , జాతుల,దేశం. రాజ్యాంగ కర్తలు ఈ విషయాలన్నిటినీ పరిగణలోకి తీసుకొని షెడ్యూల్ కులములకు ,షెడ్యూల్ తెగలకు రాజ్యాంగ హక్కులను కల్పించారు.

భారత రాజ్యాంగానికి విశిష్టమైన ప్రవేశిక ఉన్నది. ఇది భారతదేశ ప్రజలకు న్యాయం ,సమానత్వం స్వేచ్ఛకు కట్టుబడి ఉన్న సార్వభౌమ, సామ్యవాద, సెక్యులర్, ప్రజాస్వామిక ,గణతంత్ర రాజ్యం అని ప్రకటించింది. 1976లో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సామ్యవాద, లౌకిక అనే పదాలను లిరాజ్యాంగ పీఠిక లేదా ప్రవేశికలిలో చేర్చబడింది.భారత రాజ్యాంగం ఇటాలిక్ స్టైల్ లో లిప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాదాలి చేత చేతిరాతతో రాయబడింది. రాజ్యాంగం అసలు కాపీ 22 అంగుళాల పొడవు, 16 అంగుళాల వెడల్పుతో ఉంటుంది. న్యూ స్క్రిప్ట్ ఈ 251 పేజీలు ఉన్నది.ఇది పార్శ్మెంట్ షీట్లపై వ్రాయబడింది. దీనిపైన 254 మంది రాజ్యాంగ సభ సభ్యులు సంతకాలు చేశారు.భారత పార్లమెంటు కూడా భారత రాజ్యాంగాన్ని అతిక్రమించలేదు. భారత పార్లమెంటు రాజ్యాంగానికి లోబడి పరిపాలన చేయాలి.భారత రాజ్యాంగానికి ప్రవేశిక ఆత్మ లాంటిదని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగం వైఫల్యం చెందితే రాజ్యాంగాన్ని నిందించరాదు. అమలు పరిచే వారిని నిందించాలని బాబా సాహెబ్ నొక్కి చెప్పారు.

భారత రాజ్యాంగ రచనకి పట్టిన కాలం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు. 1949 నవంబరు25 తేదీన భారత రాజ్యాంగాన్ని డ్రాఫింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్ చైర్మన్ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ కు అందజేశారు. 1949 నవంబర్ 26న మనం రాజ్యాంగాన్ని ఆమోదించుకున్నప్పుడు రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్, 22 భాగాలు 8 షెడ్యూల్స్ ఉన్నాయి. 2023 సెప్టెంబరు నాటికి భారత రాజ్యాంగాన్ని 106 సార్లు సవరణ చేశారు. మరో రెండు డజన్ల సవరణలు పార్లమెంటు ఉభయసభల ముందు ఉన్నాయి. ఇప్పుడు భారత రాజ్యాంగం లో 462 ఆర్టికల్స్, 25 భాగాలు ,12 షెడ్యూల్స్ ఉన్నాయి. ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగమే!

బ్రిటిష్ ఇండియాలో 584 సంస్థానాలు ఉన్నాయి. వాటిలో 562 సంస్థానాలు ఆధునిక భారతదేశంలో విలీనమయ్యాయి.1947 ఆగస్టు 15 మూడు రంగుల జాతీయ పతాకాన్ని ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఎగురవేశారు. అఖండ భారతదేశం భారత -పాకిస్థాన్లుగా విడిపడి , హిందూ ముస్లిం మతోన్మాద కలహాలు చెలరేగి వేలాదిమంది మరణించారు .లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ విషాదాన్ని భరించలేని జాతిపిత స్వాతంత్ర వేడుకలకు దూరంగా కలకత్తాలో తన రోజువారి పనుల్లో భాగంగా ఉపవాస దీక్ష చేసుకుంటూ, రాట్నం వడుపుకుంటూ గడిపారు. భారతదేశ నుంచి బ్రిటిష్ వాడి వెళ్లిపోయిన ఐదు నెలల 15 రోజులకు ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని హిందూ మతోన్మాదులు, నాథూరాం గాడ్సే జాతిపిత మహాత్మా గాంధీని బలి తీసుకున్నారు. మహాత్మా గాంధీ జీవించి ఉన్నట్లయితే రాజ్యాంగం రూపు రేఖలు ఇంకా ఉన్నతంగా ఉండేవి అనటంలో సందేహం లేదు. జాతీయోద్యమానికి సత్యాగ్రహమే ఆయుధంగా ధరించి పోరాడిన యోధుడు, రాజ్యాంగాన్ని ఆమోదించుకున్నప్పుడు లేడు."లిఈ భూమిపైన రక్తమాంసాలు కలిగినటువంటి మహాత్ముడు లాంటి ప్రాణి ఉన్నదా అని భవిష్యత్ తరాలు ఆశ్చర్యపడతాయని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌లి" అన్నట్లు నేడది సత్యం.

మానవులంతా ఒకటే అని, మతాలన్నీ మానవ అభివృద్ధికి ఉపయోగపడాలని కోరి ప్రాణాలిచ్చిన జాతిపిత మహాత్మా గాంధీని, గాంధీ హంతక వారసులు నేడు భారతదేశంలో ఫాసిజాన్ని అమలు చేస్తున్నారు. భారత రాజ్యాంగానికి అనేక పరిమితులు ఉన్నప్పటికీ బోధిసత్వుడు జన్మించిన ఈ పుణ్యభూమిలో,కుల నిర్మూలన కొరకు పోరాడిన అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించు కోవలసినటువంటి కర్తవ్యం మన ముందు ఉన్నది. లౌకిక విలువల కొరకు పోరాడి ప్రాణాలర్పించిన మహాత్ముని హంతకుల చిత్రపటాలను పార్లమెంటు సెంట్రల్ హాలులో పెడుతున్నారు. మహాత్మా మమ్ము క్షమించు!

**-మన్నవ హరిప్రసాద్,**
**పొలిట్ బ్యూరో సభ్యుడు, సిపిఐ ఎంఎల్**

# నైపుణ్యాలే ఉద్యోగాలకు కీలకం

ప్రపంచ వ్యాప్తంగా 2027 నాటికి 6.9 కోట్ల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని, అదే సమయంలో 8.3 కోట్ల ఉద్యోగాలు మాయమవుతాయని ఈ మధ్య ప్రపంచ ఆర్థిక నివేదిక అంచనా వేసింది. అంటే ప్రత్యేక నైపుణ్యాలు ఉన్నవారికే ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నమాట. డిమాండ్‌కి తగిన సంఖ్యలో నిపుణులు దొరక్క అనేక సంస్థలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు లేకపోలేదు. సాంకేతిక నైపుణ్యం, వ్యక్తిగత కౌశలం మేళవించిన వారు మాత్రమే ఉద్యోగాలు దక్కించుకోగలుగుతున్నారు. వివిధ కంపెనీలు ప్రాంగణ నియామకాల్లో నైపుణ్యానికే పెద్దపీట వేస్తున్నాయి. వీటితో పోలిస్తే విద్యార్థులు పరీక్షల్లో సాధించిన మార్కులు, చేసిన ప్రాజెక్టులు, సిఫారసులను అవి పెద్దగా పరిగణనలోకి తీసుకోవడం లేదు.దేశవ్యాప్తంగా ఏటా కొత్తగా పట్టాలు పుచ్చుకుని దాదాపు 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉపాధి వేటలో పడుతున్నారు. వీరిలో చాలా మందికి ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు ఉండడం లేదనేది నిజం. భారతీయ యువతలో దాదాపు సగం మందికి వివిధ రంగాలకు అవసరమైన కనీస నైపుణ్యాలు కూడా లేవని యునెస్కో తన నివేదికలో పేర్కొన్నది. భారతదేశ నైపుణ్యాల నివేదిక- 2022 సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఇంజనీర్లకు సంబంధించిన జాతీయ ఉపాధి అవకాశాల నివేదిక%-%2019 అయితే దేశంలో వివిధ సాంకేతిక కోర్సులు పూర్తిచేసిన వారిలో 80 శాతం మంది విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థలో ఏ ఉద్యోగమూ చేయడానికి అర్హులు కారని తేల్చేసింది. ముఖ్యంగా ప్రపంచస్థాయి ఉద్యోగాలను అందిపుచ్చుకోవడానికి అవసరమైన డిజిటల్ నైపుణ్యాలు ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొరవడుతున్నాయని అది విశ్లేషించింది. దీనిని బట్టి ప్రజలకు, ముఖ్యంగా యువతరానికి, ఉన్నతస్థాయి విద్య, నైపుణ్యాలను అందించిన దేశాలు మాత్రమే మానవ వనరులను శక్తివంతమైన మూలధనంగా మలుచుకుని ఆర్థికశక్తిగా ఎదుగుతాయని అర్థమవుతుంది.ఇండియాలో విభిన్న రంగాల్లో పది కోట్ల ఉద్యోగాలు అందుబాటులో ఉన్నా- వాటిని చేజిక్కించుకోగలిగే నైపుణ్యం ఉన్న యువత కరువైందని అఖిల భారత సాంకేతిక విద్యామండలి గతంలోనే ఆవేదన వ్యక్తపరిచింది. జపాన్, జర్మనీ, బ్రిటన్, దక్షిణ కొరియా వాటి దేశాలు యాభై శాతానికి పైగా శ్రామిక శక్తికి వ్యవస్థాగతంగా మేలైన ఉపాధి శిక్షణ అందిస్తున్నాయి. దేశీయంగా అది ఐదు శాతానికి మించడం లేదు. అందుకే మన దగ్గర ఉన్నత విద్య అభ్యసించినవారు ఉన్నా వారూ చిన్నాచితకా పనులతో జీవితాలను భారంగా వెళ్లదీస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే%-% తుఫానులు, వరదల లాంటి ప్రకృతి విపత్తుల కంటే రాష్ట్రానికి పెనుముప్పు రాబోతున్నది నిరుద్యోగంతోనే. గత ప్రభుత్వ నిర్వాకం వలన రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది యువత ఉపాధి కోసం వివిధ రాష్ట్రాలకు తరలిపోతున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి "నైపుణ్య కళాశాలల్లో అంతర్జాతీయ శిక్షణ ఇస్తాం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కోర్సులు రూపొందిస్తాం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాం, అందుకు తగినట్లు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకుంటాం" అంటూ నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలో చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. అంతర్జాతీయ ప్రమాణాలు అంటూ తన హయాంలో మాటలు మాత్రమే చెప్పిన మాజీ సీఎం జగన్‌రెడ్డి కనీసం నైపుణ్య కళాశాలలకు భవనాలనే నిర్మించలేక నిధులు లేవంటూ చేతులెత్తేశారు. మరోపక్క అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను మూసివేసి నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని దూరం చేశారు. 2016-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్ళలో 2,72,198 మందికి శిక్షణ ఇస్తే, వారిలో 64,444 మంది ఉద్యోగాలు సంపాదించారు. అదే జగన్‌రెడ్డి హయాంలో నాలుగున్నరేళ్లలో 2019-24 మధ్య 83,273 మంది శిక్షణ పొందితే, 21,270 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. చంద్రబాబు గారు నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిన తర్వాత 2016 నుండి 2019 వరకు ఏటా ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. నైపుణ్య గణన గురించి గొప్పలు చెప్పిన జగన్ ప్రభుత్వంలో ఒక్కసారి కూడా ఏపీకి మొదటి స్థానం లభించిన దాఖలాలు లేవు. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించినందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థకు 2018లో జాతీయ పురస్కారం కూడా లభించింది. దీన్ దయాళ్ గ్రామీణ కౌశల్ కింద నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి కల్పించడంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. 2017-18లో 17,292 మంది గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వగా 10,923 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి. అదే సమయంలో జిల్లాకు ఐదు చొప్పున ఎంపిక చేసి, 65 కళాశాలల్లో బీఎస్సీ వారికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు అవసరమయ్యే శిక్షణ ఇచ్చారు. తర్వాత మరో 525 కళాశాలల్లో ఆంగ్ల భాష వ్యక్తీకరణ వంటి కోర్సులను నిర్వహించారు. వీటి మూలంగా 4,176 మందికి టీసీఎస్, ఇన్ఫోసిస్, క్యాప్ జెమినీ, విప్రో లాంటి సంస్థల్లో ఉద్యోగాలు లభించాయి. ఇది 2014-19 మధ్య టీడీపీ సాధించిన ఘనత. ఆ తర్వాత వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వ నిర్వాకం వలన రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక అల్లాడిపోయారు.జీడీపీ మెరుపులకు సమాంతరంగా జన జీవితాల్లోనూ వెలుగులు నిండాలంటే- ఉపాధి సహిత అభివృద్ధి విధానాలను ప్రభుత్వాలు అనుసరించాలి. పాఠశాల స్థాయి నుంచే విద్యలో వృత్తి శిక్షణను అంతర్భాగం చేయాలి. తయారీ, ఆరోగ్య సేవలు, పునరుత్పాదక ఇంధన వనరులు, నిర్మాణం, రవాణా, చిల్లర విపణి, బీమా, పర్యాటకం, ఫొటోగ్రఫీ, బ్యాంకింగ్ రంగాల్లో భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు అందిరానున్నాయి.

# మానవీయ మహేతిహాసం

భక్తి

రామకథను వాల్మీకి వినిపించి ఎన్ని వేల ఏళ్లు గడిచాయో! అది మొదలు, సీతారాములు భారతీయులకు ఆరాధ్య దంపతులయ్యారు. సర్వ పశు పక్షి జాతుల నుంచి విడివడి విశుద్ధం, విశిష్టం అయిన జీవనపథాన్ని ఏర్పరచుకుంది మానవజాతి. వారికి లభించిన వరం దాంపత్య జీవితం. ఆ జీవన రహస్యాన్ని వాల్మీకి మహర్షి తన రామాయణం నిండా నిక్షేపించాడు.

లోక వ్యవహారాన్ని విస్పష్టంగా బోధించిన మహాకావ్యం రామాయ ణం. ఆదికవి వాల్మీకి నుంచి నేటి వరకు రమణీయమైన ఆ రామకథ పలు భాషల్లో, అనేక రీతుల్లో రూపుది ద్దుకొంది. భారతా వనిలోనే కాకుండా, ఈ సంస్క ృతి ప్రసరించిన అన్యదేశాల్లోనూ ప్రశస్తి పొందింది. రామాయణం మానవజాతికి ధర్మ పద్ధతిని ఉపదేశిస్తుంది. అది వేదం వంటిది. పురాణాలు రామాయణాన్ని 'మిత్ర సమ్మితం'గా చెబుతాయి. కావ్యాలు నెచ్చెలిగా వర్ణిస్తాయి.

లోకంలో రామాయణం ఒక ఇక్షు సాగరం. ఎక్కడ దోసిలిపట్టి తాగినా తియ్యదనమే! మానవజాతి తాపత్రయాలను పోగొట్టి, శరణాగతి తత్వానికి ప్రాధాన్యమిచ్చి, ఒక్కొక్క కాండలో ఒక్కో రసావిష్కరణ చేశాడు వాల్మీకి.

మానవ విలువల్ని అన్వేషిస్తూ రాముడు పయనం సాగించాడు. తాను మానవుడైనందుకు గర్వించాడు. మనసా వాచా కర్మణా పరిపూర్ణ మానవుడిగా జీవించాడు. ప్రతి దేహంలోనూ రాముడు అంతర్యామి. ప్రతి అంతరంగంలోనూ ఆయన ఆనందధాముడు, ఆత్మారాముడు. 'రామ' శబ్దం రామణీయకానికి మారుపేరు.

సీతాదేవి ధైర్య, కరుణా సమన్విత. మహెూన్నత ప్రేమమూర్తి. కలవరపరచే కష్టాలు, అవరోధాలను జీవితం నిండా దర్శించింది. తన భర్త పట్ల అచంచల విశ్వాసం, అంకిత భావం గల నారీ శిరోమణి. ఆమె అంటే రావణుడికీ గౌరవభావమే. రామచంద్రుడి ఘనతను ఆమె పెంచింది. ఆయనను సంపూర్ణ మానవుణ్ని చేయడానికి తన జీవితాన్నంతా వెచ్చించింది.

లక్ష్మణ భరత శత్రుఘ్నులు ఓంకారంలోని అకార ఉకార మకారాలనే బీజాక్షరాలకు రూపాలు. ఆ మూడూ చేరి 'ఓంకారం' అనే రామశబ్దం ఏర్పడింది. రాముడు శబ్ద బ్రహ్మం. లక్ష్మణుడు గొప్ప సేవకుడు. భరతుడు సత్యశీలుడు. శత్రుఘ్నుడు గుణవంతుడు. హనుమ శక్తి సంపన్నుడైన రామదూత, నీతివర్తనుడు.

విశ్వ సోదరభావానికి, మానవ గౌరవానికి, సామాజిక సమన్వయానికి పునాది కుటుంబం అని రామాయణం గుర్తించింది. భిన్న సంస్క ృతుల్ని అది దర్శించింది. వాటి మధ్య సమతూకం సాధించగలిగింది. అయోధ్య, కిష్కింధ, లంక- ఆ మూడు చోట్ల భిన్న పరిస్థితులున్నాయి. అక్కడ సంస్క ృతీ సంపన్నులైన రామ సోదరులు, సుగ్రీవుడు, విభీషణుడు- వీరందరి మధ్యనా వాల్మీకి సమతుల్యత సాధించడాన్ని రామాయణం ప్రస్ఫుటీకరిస్తుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 హైదరాబాద్
మంగళవారం
26 । నవంబర్ । 2024

## వలయాలను వెచ్చగా తరిమేద్దాం



వయసు పెరిగే కొద్దీ వచ్చే ముఖంపై ముడతలు, కండ్ల కింద వలయాలు వచ్చి అందాన్ని దూరం చేస్తాయి. ఈ ముడతలను, ఆ వలయాలను గోరువెచ్చని నీళ్ల తరిమికొడతాయి.

వెడల్పాటి గిన్నెలో గోరువెచ్చని నీళ్లు పోసి.. అందులో 20 సెకండ్లపాటు ముఖాన్ని ఉంచండి. శ్వాస తీసుకోవడం ఇబ్బంది అయితే, పదేసి సెకండ్ల చొప్పున రెండు, మూడుసార్లు ముఖం అంతా మునిగేలా తలను నీళ్లలో ఉంచాలి. తర్వాత మెత్తటి వస్త్రంతో ముఖాన్ని తుడుచుకోవాలి.

గోరువెచ్చని నీళ్లతో ముఖం కడగడం వల్ల చర్మం తాజాగా మారి ముడతలు తగ్గుముఖం పడతాయి. మొటిమలు, మచ్చలు కూడాతగ్గతాయి. రక్తప్రసరణ మెరుగై చర్మం మెరుస్తుంది.

గోరువెచ్చని నీళ్లు చర్మంపై ఉండే మృతకణాలను తొలగిస్తాయి. దుమ్ము, ధూళి, మేకప్ వల్ల మూసుకుపోయిన స్వేదరంధ్రాలను తెరుస్తాయి. ఫలితంగా చర్మానికి మంచి నిగారింపు వస్తుంది.

# లక్కీ లేడీస్!



ఆ ఇద్దరూ అదృష్టం వరించిన మహిళామణులు. వంద రూపాయల లాటరీ టిక్కెట్టుతో కోటి రూపాయలు గెలుచుకున్న మహిళ ఒకరైతే, ఏకంగా మెర్సిడెజ్ బెంజ్ కారును సొంతం చేసుకున్న లక్కీ లేడీమరొకరు. ఆ ఇద్దరి కథ ఇది!

**వందతో కోటి!**

పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చెందిన రేణు చౌహాన్ మధ్యతరగతి గృహిణి. ఆమె భర్త దుస్తుల వ్యాపారి. ఫిబ్రవరి 11న పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం లాటరీ టిక్కెట్ ఫలితాన్ని ప్రకటించినప్పుడు రేణుక ఆనందానికి హద్దులే లేకుండా పోయాయి. విజేతగా ప్రకటించిన లాటరీ నంబరుతో తన దగ్గరున్న లాటరీ టిక్కెట్‌ను పదే పదే సరిపోల్చుకున్నారు. ఆ నంబరు 'డి – 12228'. ఏ ఒక్క అంకెలోనూ తేడా లేదు. ఆమె లాటరీ గెలిచారు. అదీ... ఏకంగా కోటి రూపాయల లాటరీ! లాటరీ టిక్కెట్లు కొనే అలవాటున్న రేణు వీలున్నప్పుడల్లా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని లాటరీ టిక్కెట్లను కొనేవారు. అలా వంద రూపాయలతో ఓ టిక్కెట్టు కొనుగోలు చేశారు తర్వాత ఆ విషయమే మర్చిపోయింది. లాటరీ ఫలితాలు విడుదలైనప్పుడు తన దగ్గరున్న టిక్కెట్‌తో నంబరు సరిపోల్చుకుని తన అదృష్టాన్ని తానే నమ్మలేకపోయారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ "మా కుటుంబం ఆనందంగా జీవించడానికి ఆ బంపర్ ప్రైజ్ మనీ ఉపయోగపడుతుంద"ని ఆనందం వ్యక్తం చేశారు. స్టేట్ లాటరీ డిపార్ట్‌మెంట్‌కు లాటరీ టిక్కెట్‌తో పాటు అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన రేణు, త్వరలో తన బ్యాంక్ అకౌంట్‌లో జమ కాబోయే కోటి రూపాయల ప్రైజ్ మనీ కోసం ఎదురుచూస్తున్నారు.

**జాక్‌పాట్‌లో 70 లక్షల కారు!**

ముంబయికి చెందిన సంగీతా ఖన్నా సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్. క్రెడిట్ కార్డు బిల్ పేమెంట్ ప్లాట్‌ఫామ్ 'క్రెడ్'లో ఆమెకు సభ్యత్వం ఉంది. గత ఏడాది నవంబరు 9న, రఫెల్ లక్కీ విన్నర్ పేరు ప్రకటించినప్పుడు సంగీత సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. రఫెల్ జాక్‌పాట్‌లో సంగీత ఏకంగా 'మెర్సిడెజ్ బెంజ్ జిఎల్‌సి కూపె' కారును గెలుచుకున్నారు. ఈ కారు ధర అక్షరాలా 70 లక్షలు. ఖరీదైన కారును జాక్‌పాట్‌లో ఉచితంగా గెలుచుకున్న సంగీత తన అదృష్టాన్ని తానే నమ్మలేకపోతున్నారు. క్రెడ్ (సిఆర్ఇడి) అనే యాప్ అన్ని రకాల క్రెడిట్ కార్డుల బిల్స్ చెల్లింపులకూ తోడ్పడే ప్లాట్‌ఫామ్. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలపరంగా అత్యంత గోప్యత పాటించే క్రెడ్ విశ్వసించదగిన, సురక్షితమైన యాప్‌గా పేరు పొందింది. ఈ యాప్ ద్వారా క్రెడిట్ కార్డుల బిల్లులు చెల్లించి, క్రెడ్ కంపెనీ నుంచి కాయిన్స్, రివార్డ్సు పొందవచ్చు. సభ్యులు క్రెడిట్ రివార్డుల రూపంలో పొందిన కాయిన్లు, జెమ్స్‌తో వేర్వేరు ప్రముఖ బ్రాండ్లను క్లెయిమ్ చేసుకోవచ్చు. క్రెడ్ ఐపిఎల్ 2020 అధికారిక భాగస్వామి కూడా! పలు ప్రఖ్యాత బ్రాండ్లతో అనుసంధానమై ఉన్న క్రెడ్ తాజాగా మెర్సిడెజ్ కంపెనీతో కూడా జత కట్టింది. అలాగే క్రెడ్ కంపెనీ రఫెల్ గేమ్స్‌తో కూడా అనుసంధానమై ఉంది. క్రెడ్ యాప్ ద్వారా సమయంలోగా చెల్లించిన క్రెడిట్ కార్డుల బిల్స్ సహాయంతో రఫెల్‌లో కూడా టిక్కెట్లు క్లెయిమ్ చేసుకోవచ్చు. అలా క్లెయిమ్ చేసుకునే సభ్యులతో రఫెల్ లాటరీ పద్ధతిలో జాక్‌పాట్ విన్నర్‌ను ఎంపిక చేస్తూ ఉంటుంది. అలా గతేడాది లక్కీ విన్నర్‌గా సంగీతా ఖన్నా పేరును ప్రకటించింది. జాక్‌పాట్‌లో భాగంగా సంగీతా మెర్సిడెజ్ బెంజ్ జిఎల్‌సి కూపె కారును గెలుచుకున్నారు.



## సత్తువ పెంచే సగ్గుబియ్యం



సగ్గుబియ్యం గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు.. పండగ ఏదైనా దీనితో తయారు చేసిన వంటకం కచ్చితంగా ఉండాల్సిందే.. వీటిని కర్ర పెండలం దుంపతో తయారు చేస్తారు. సగ్గుబియ్యంలో ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి.. ప్రతిరోజు రెండు స్పూన్ల సగ్గుబియ్యం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలిస్తే ప్రతి ఒక్కరూ తింటారు. వీటిని తినడం వలన కలిగే ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం. సగ్గుబియ్యం ఉడకబెట్టుకొని మజ్జిగలో కొద్దిగా ఉప్పు వేసుకొని తాగవచ్చు. లేదంటే పాలు, బెల్లం, సగ్గుబియ్యం కలిపి పాయసం తయారు చేసుకుని తినవచ్చు.. ప్రతిరోజు వీటిని తినటం వలన ఎముకల కండరాలు దృఢంగా తయారవుతాయి. అలసట, నీరసం, నిస్సత్తువ ఉన్న వారు వీటిని తీసుకుంటే తక్షణ శక్తి చేకూరుతుంది ఇందులో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలి అనుకునే వారికి వీటిని చక్కటి ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. సగ్గుబియ్యాన్ని ఉప్మా, కట్‌లేట్ గా ఏ విధంగానైనా తీసుకోవచ్చు. ఇందులో స్టార్చ్ శాతం ఎక్కువగా ఉంటుంది. సహజ సిద్ధమైన తీపిని కలిగి ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు వీటిని తీసుకోవడం వల్ల షుగర్ లెవెల్స్ అదుపులోకి వస్తాయి. సగ్గుబియ్యంలో ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి ఉంటాయి. వీటిని గర్భిణులు తింటే వారి ఆరోగ్యానికి మేలు చేకూరుతుంది. పిండం సక్రమంగా ఎదుగుతుంది. గర్భస్థ శిశువు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. సగ్గుబియ్యంలో ఐరన్, క్యాల్షియం, విటమిన్ కె ఉంటాయి. ఇవి అధిక రక్తపోటును, రక్తస్రావాన్నీ నియంత్రిస్తాయి. రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తాయి. అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు తొలగిపోతాయి. రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.

రక్తహీనతతో బాధపడే వారు సగ్గుబియ్యం పాయసం తీసుకుంటే సమస్య నుంచి త్వరగా బయట పడతారు.

సగ్గుబియ్యం తోపాటు బియ్యం కూడా కలిపి వండుకుని తింటే శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది.

సగ్గుబియ్యం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకున్నారు కదా.. మీరు కూడా తిని బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు పొందండి.

# పెద్దలు నిర్ణయించారు. కానీ..



పితృరుణం నుండి విముక్తి పొందడానికి ధార్మికమైన సంతానాన్ని పొందాలి... అంటే ఎవరు తన పక్కన భార్యగా లేదా భర్తగా కూర్చోవడానికి అధికారాలను పొందవచ్చో పెద్దలు నిర్ణయించిన తరువాత అటువంటి వారిని జీవిత భాగస్వామిగా ఆహ్వానించడం జరుగుతుంది. తద్వారా దంపతులయిన వారు ధార్మికమైన సంతానాన్ని పొందుతారు. ఇది మొదటి ప్రయోజనం.

గహస్థాశ్రమంలోకి వెళ్ళిన తరువాత భార్యపక్కన ఉన్న కారణం చేత యజ్ఞయాగాది క్రతువులు చేసి చిత్తశుద్ధి పొందడం, దేవతల రుణాన్ని తీర్చుకోవడం రెండవ ప్రయోజనం. భార్యలేని నాడు యజ్ఞయాగాది క్రతువులు చేయడానికి అర్హుడు కాడు. ఉత్తరీయం ఎడమ భుజంమీద ఉండడానికి అర్హత ఉండదు. అలా ఉండాలంటే భార్య ప్రాణాలతో ఉండాలి. భార్య ఉంటే తప్ప తన కడుపున పుట్టిన కూతురికి కూడా కన్యాదానం చేయడానికి పీటలమీద కూర్చునే అధికారం ఉండదు. కాబట్టి తాను గృహస్థాశ్రమంలో ధర్మాన్ని నిర్వర్తించడానికి ధర్మపత్ని అవసరం. భర్త సాక్షాత్తూ పరమేశ్వర స్వరూపం. ఆమె తన జీవితంలో అభ్యున్నతిని పొందడానికి, భగవత్ సేవగా భర్తసేవ చేయడానికి, అమ్మా అని పిలిపించుకుని స్త్రీగా పరిపూర్ణత్వాన్ని పొందడానికి వివాహం అవసరం. అందుకే ఈ మూడూ (పితృ రుణం, రుషిరుణం, దేవరుణం) వివాహానికి ప్రధానమైన ప్రయోజనాలన్నారు. ఈ పద్ధతిలో ఏ పురుషుడికి పక్కన భార్యగా ఎవరు కూర్చోవాలి, ఏ స్త్రీ పక్కన భర్తగా ఎవరు కూర్చోవాలి.. అనేది ఎవరు నిర్ణయించాలి? అది వారి కన్న తల్లిదండ్రులు మాత్రమే చేయాల్సి ఉంటుంది. కారణం తమ కడుపున పిల్లల సమర్థత ఏమిటో, మానసికంగా ఉన్న బలాలు, బలహీనతలు ఏమిటో వాళ్ళ పక్కన ఎవరు వచ్చి కూర్చుంటే వారి జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా పండుతుందో ఏ శాస్త్ర పరిశీలనం చేయకుండానే తెలుసుకుని సమన్వయం చేయగల సమర్థత జన్మతః సిద్ధించేది ఒక్క తల్లిదండ్రులకే. అందుకే నిర్ణయించాల్సింది ఎవరు అంటే... తల్లిదండ్రులు మాత్రమే. నేనీ మాట అంటున్నప్పుడు ... దానికి ఎంత మాత్రం రంగు అద్దే ప్రయత్నం చేయకూడదు.

బయట సమాజంలో మనం చూస్తుంటాం. దానికి ఫలానా ఆయన అధికారి%--%అని అంటూంటారు. ఒకరికి శరీరంమీద కురుపు వచ్చింది, దానిని కోయాలంటే వైద్యుడే తగిన అధికారి. రేషన్ కార్డు ఇవ్వాలంటే ఎం.ఆర్.ఓ నే సరియైన అధికారి. నేరం చేస్తే నేరస్థుడాకాదా అని దర్యాప్తు చేయడానికి రక్షక భటుడే దానికి అధికారి. అలాగే నాకు ఎవరు భార్యగా ఉండాలనేది, నాకు ఎవరు భర్తగా ఉండాలనేది నిర్ణయించేది నా తల్లిదండ్రులు. వాళ్ళే సరైన అధికారులు. ఇది శాస్త్రం కల్పించిన మర్యాద. దేశంలో మనం రూపొందించు కున్న చట్టాలను మనం ఎలా గౌరవించి పాటిస్తున్నామో అలాగే శాస్త్రం ప్రతిపాదించిన విషయాలను కూడా మనం శిరసావహించాల్సి ఉంటుంది. అలా కాని నాడు ఆ సమర్థత తల్లిదండ్రులకు లేదని ఎత్తి చూపడం అవుతుంది. అందుకే తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రధానమైన అధికారులు. పెద్దలు నిర్ణయించారు కాన... అని శుభలేఖల్లో వేస్తుంటారు.

పెద్దలంటే ఎవరు... శాస్త్రం తెలిసిన వారు. వారిని తల్లిదండ్రులు ఎందుకు సంప్రదిస్తారు... వారు దేన్ని ప్రమాణం చేసుకుని వివాహాన్ని నిర్ణయిస్తారుఅంటే.. శీలం, వయస్సు, వ్యక్తిత్వం, అభిజనం, లక్షణం... ఈ ఐదు విషయాలను పరిగణనలోకి తీసుకుని వారు నిర్ణయిస్తారు.

## ప్రమాదంలో
# ప్రథమ చికిత్స!



రోడ్డుపై వెళ్తున్నప్పుడు ఏ చిన్న యాక్సిడెంట్ చూసినా ముచ్చెమటలు పడతాయి. గుండె దడ దడలాడుతుంది. అందుకే ఏం చేయాలో వెంటనే తోచదు. ఇలాంటి ఆందోళనకరమైన పరిస్థితిలో చేయాల్సింది చేయకుండా, చేయకూడనిది చేస్తే మరింత ప్రమాదం అవుతుంది. అందుకే వైద్య సహాయం అందేలోపు ఏం చేయాలో సూచిస్తున్నారు నిపుణులు.

వఎవతీణవనిఃఎ

–ప్రమాదం జరిగినప్పుడు కడుపు లేదా రొమ్ములోకి ఏ ఇనుప చువ్వనో చొరబడితే దాన్ని లాగివేయాలనే ప్రయత్నం చేయకూడదు. కొన్నిసార్లు అది గుచ్చుకున్నప్పుడు లోపలి అవయవాలకు దెబ్బ తగలకపోయినా తీసివేసే సమయంలో దెబ్బతినవచ్చు. ఇలాంటివి డాక్టర్ పర్యవేక్షణలో మాత్రమే తీసివేయాలి.

–ప్రమాదంలో వెన్నుపాముకు కొంచెం దెబ్బ తగిలినప్పుడు కాళ్లూ చేతులు చాలా బలహీనంగా తయారవుతాయి. వాటి కదలికలు నెమ్మదిగా ఉంటాయి. కాని వెన్నెముక విరిగిపోయినప్పుడు మాత్రం కాళ్లూ చేతుల కదలికలు పూర్తిగా ఆగిపోతాయి. ఇలాంటప్పుడు మరింత జాగ్రత్త అవసరం.

–వెన్నుకు దెబ్బ తగిలినప్పుడు తల భాగాన్ని ఇద్దరు, వెనుక భాగాన్ని ఇద్దరు, మరో ఇద్దరు కాళ్లను.. మొత్తం ఆరుగురైనా జాగ్రత్తగా పట్టుకుని తీసుకువెళ్లాలి.

–సాధ్యమైనంతవరకు తీవ్ర రక్తస్రావం కాకుండా జాగ్రత్తపడాలి.

–వాపు ఉన్నా, వెన్నుపూసల భాగంలో అసాధారణంగా కనిపించినా అత్యవసరంగా చికిత్స అవసరమని గ్రహించాలి.

–ప్రమాదం జరిగిన వ్యక్తికి ఎంత త్వరగా వైద్యం అందితే అంత త్వరగా ప్రాణాలను కాపాడవచ్చు. మొట్టమొదటగా తగ్గిపోయిన బీపీని సాధారణ స్థితికి తీసుకురావడానికి ఐవి ఫ్లూయిడ్ ఇస్తారు. అవసరాన్ని బట్టి రక్తం ఎక్కించాల్సి వస్తుంది. నిరంతరం కృత్రిమ శ్వాస అందించాల్సి ఉంటుంది.

–హెల్మెట్, సీట్ బెల్టులు ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఎంత తొందర ఉన్నా సంయమనాన్ని కలిగి ఉండడం వల్ల చాలావరకు యాక్సిడెంట్లను నివారించవచ్చు.




# లాభాల్లో మొదలై.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



**ముంబై-నవభూమి:**భారతీ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాల నేపథ్యంలో మార్కెట్లు ఉదయం లాభాల్లో మొదలయ్యాయి. మధ్యాహ్నం వరకు పెరుగుతూ వచ్చిన సూచీలు ఒక్కసారిగా పతమయ్యాయి. చివరి సెషన్‌లో మళ్లీ కోలుకొని స్వల్ప నష్టాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,415.47 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,482.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 79,798.67 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 105.79 పాయింట్లు పతనమై.. 80,004.06 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 27.40 పాయింట్ల నష్టంతో 24,194.50 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,179 షేర్లు పురోగమించాయి.మరో 1,580 షేర్లు పతనం కాగా.. 105 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో బ్రిటానియా ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫోసిస్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్ ఫార్మా, బజాజ్ ఆటో నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది. రంగాలవారీగా ఆటో, పవర్, ఫార్మా, ఆయిల్, గ్యాస్ ఒకశాతం నుంచి 1.15శాతం వరకు దిగజారాయి. ఎఫ్‌ఎంసీజీ, ఐటీ, మెటల్ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి. మంగళవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి.. 5 పైసలు తగ్గి రూ.84.33 వద్ద స్థిరపడింది.

## భారీగా తగ్గిన బంగారం ధర.. ఎంతంటే



**హైదరాబాద్-** కార్తీక మాసం శుభప్రదం. శుభకార్యాలు, మంచి పనులు చేస్తుంటారు. బంగారం కొనుగోలుపై మహిళలు ఆసక్తి చూపిస్తారు. గత కొన్నిరోజులుగా బంగారం, వెండి ధరలు పెరగుతూ తగ్గుతున్నాయి. నిన్నటితో పోలిస్తే 10 గ్రాముల బంగారంపై రూ.వెయ్యి వరకు తగ్గింది. దీంతో బంగారం కొనుగోలు చేసేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు.హైదరాబాద్‌లో ఇలా..హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 72,990గా ఉంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం రూ.78,540గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణంలో ధరలు ఇదే విధంగా ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,140గా ఉంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.78690గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉంది. మేలిమి బంగారం ధర రూ.78,540గా ఉంది.చెన్నై, బెంగళూర్‌లో ఇలా..చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990గా ఉంది. మేలిమి బంగారం ధర రూ.78,540 ఉంది. బెంగళూర్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,990 ఉండగా, మేలిమి బంగారం ధర రూ. 78,540 ఉంది. కోల్ కతాలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,990గా ఉంది. మేలిమి బంగారం ధర రూ.78,540 ఉంది. కేరళలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,990 ఉంది. మేలిమి బంగారం ధర రూ.78,540గా ఉంది. వెండి ధర కూడా తగ్గింది. కిలో వెండి ధర రూ.91,400గా ఉంది.

## మహానందమయం



**ముంబై-నవభూమి:**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వ మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంతో స్టాక్ మార్కెట్ వర్గాల్లో ఆనందం వెల్లివిరిసింది. మదుపరులు జోరుగా కొనుగోళ్లు జరపడంతో సోమవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ మళ్లీ 80,000 ఎగువకు చేరింది. నిఫ్టీ 24,000 మైలురాయిని దాటేసింది. సెన్సెక్స్ ఒక దశలో 1,355.97 పాయింట్ల (1.71 శాతం) వృద్ధితో 80,473.08 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 992.74 పాయింట్ల (1.25 శాతం) లాభంతో 80,109.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 314.65 పాయింట్లు (1.32 శాతం) బలపడి 24,221.90 వద్ద ముగిసింది. ప్రామాణిక సూచీలు భారీగా లాభపడటం వరుసగా ఇది రెండో రోజు. గత శుక్రవారం సెన్సెక్స్ 1,961 పాయింట్లు, నిఫ్టీ 557 పాయింట్లు పెరిగాయి. గడిచిన రెండు సెషన్లలో స్టాక్ మార్కెట్ వర్గాల సంపదగా పరిగణించే బీఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.14.20 లక్షల కోట్లు పెరిగి రూ.439.58 లక్షల కోట్లకు (5.22 లక్షల కోట్ల డాలర్లు) పెరిగింది.

సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 24 రాణించాయి. బీఎస్ఈలో 4,214 కంపెనీల షేర్లు ట్రేడవగా.. 2,675 లాభపడ్డాయి. 1,389 కంపెనీల షేర్లు నష్టపోగా.. 150 యథాతథంగా ముగిశాయి. 206 కంపెనీల షేర్లు సరికొత్త ఏడాది గరిష్ఠానికి ఎగబాకగా.. 415 అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి.

**5 అదానీ షేర్లు డౌన్**

మార్కెట్ జోరు మీదున్నప్పటికీ అదానీ గ్రూప్‌లోని 5 కంపెనీల షేర్లు నష్టపోయాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ మరో 8.05 శాతం క్షీణించగా.. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.78 శాతం, అదానీ పవర్ 3.02 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 1.43 శాతం, ఎన్‌డీటీవీ 2.07 శాతం నష్టపోయాయి. కాగా, అదానీ పోర్ట్స్ 2.55 శాతం, ఏసీసీ 2.54 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.26 శాతం, అదానీ విల్మర్ 1.81 శాతం, అంబుజా సిమెంట్స్ 0.88 శాతం పెరిగాయి.

విదేశీ ఇన్వెస్టర్ల రీఎంట్రీ

**ఒక్కరోజే రూ.9,948 కోట్ల నికర కొనుగోళ్లు**

వరుసగా 38 ట్రేడింగ్ సెషన్ల పాటు భారత స్టాక్ మార్కెట్లో భారీగా అమ్మకాలకు పాల్పడుతూ వచ్చిన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్‌ఐఐ) మళ్లీ కొనుగోళ్లు మొదలు పెట్టారు. ఎన్ఎస్ఈ ప్రాథమిక సమాచారం ప్రకారం... సోమవారం ఎఫ్‌ఐఐలు మన ఈక్విటీ మార్కెట్లో రూ.9,948 కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. కాగా, 13 సెషన్లుగా భారీగా కొనుగోళ్లు జరిపిన దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (డీఐఐ) మాత్రం లాభాలు స్వీకరించారు. డీఐఐలు నికరంగా రూ.6,908 కోట్ల షేర్లను విక్రయించారు. కాగా, ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌ఐఐలు మన మార్కెట్ నుంచి నికరంగా రూ.2.84 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అక్టోబరు ఆరంభం నుంచి గతవారం చివరి వరకు (7 వారాల్లో) ఎఫ్‌ఐఐలు రూ.1.55 లక్షల కోట్ల అమ్మకాలు జరిపారు. కాగా, ఈ ఏడాదిలో ఇప్పటివరకు డీఐఐలు నికరంగా రూ.5.56 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు.

## 2030 నాటికి సీకేడీ కార్ల ఎగుమతులు రెండింతలు

**పెనుకొండ ముంబై-నవభూమి:**భారత్ నుంచి కంప్లీట్లీ నాక్‌డ్ డౌన్ (సీకేడీ) కార్ల ఎగుమతులను 2030 నాటికి రెండింతలు పెంచుకోవాలని కియ ఇండియా లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా పశ్చిమాసియా, ఆఫ్రికా మార్కెట్లపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు ప్రకటించింది. కాగా 2020లో ఆంధ్రప్రదేశ్, అనంతపురం ప్లాంట్ కార్యకలాపాలు ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు లక్ష సీకేడీ యూనిట్లను ఎగుమతి చేసినట్లు కియ ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ జున్సు ఛో తెలిపారు. లక్ష యూనిట్లను ఎగుమతి చేసిన సందర్భంగా సోమవారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండలం యర్రమంచి సమీపంలోని కియ ప్లాంట్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సీకేడీ యూనిట్ల ఎగుమతుల్లో కియ ఇండియా వాటా 50 శాతంగా ఉందని జున్సు తెలిపారు. ఈ ఏడాది ఉజ్బెకిస్తాన్, ఈక్వెడార్, వియత్నాం మార్కెట్లకు 38,000 సీకేడీ యూనిట్లను ఎగుమతి చేయాలని భావిస్తోందన్నారు.

### గ్రావ్‌టన్ మోటార్స్, కట్టింగ్-ఎడ్జ్ ఎల్ఎమ్ఎఫ్‌పి బ్యాటరీ టెక్నాలజీ

# ఆల్-టెరైన్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ క్వాంటా ప్రారంభం






**హైదరాబాద్-నవభూమి:**గ్రావ్టన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫుల్-స్టాక్ కంపెనీ సస్టైనబుల్ మొబిలిటీలో అగ్రగామిగా ఉంది, హైదరాబాద్‌లోని - హబ్‌లో తన ఫ్లాగ్‌షిప్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ క్వాంటాను విడుదల చేసింది. క్వాంటా ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ ధర రూ. 1.2లీ.

ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చే ఆమోదించబడినది, ఇది వాణిజ్యపరమైన ఉపయోగం కోసం సిద్ధంగా ఉంది, క్వాంటా హైదరాబాద్‌లోని చెర్లపల్లిలోని గ్రావ్‌టన్ అత్యాధునిక సౌకర్యంలో రూపొందించబడింది తయారు చేయబడింది.

భారతదేశంలో లిథియం మాంగనీస్ ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీలను అనుసంధానం చేసిన మొదటి ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ క్వాంటా. ఈ పురోగతి ఆవిష్కరణ మెరుగైన బ్యాటరీ జీవితం, ఉన్నతమైన ఉష్ణ స్థిరత్వం విస్తరించిన శ్రేణిని నిర్ధారిస్తుంది, పట్టణ ప్రయాణికులు సాహస ఔత్సాహికుల కోసం క్వాంటాను నమ్మదగిన సమర్థవంతమైన ఎంపికగా చేస్తుంది.

**క్వాంటా ముఖ్య లక్షణాలు:**

**ఆకట్టుకునే రేంజ్:** ఒక్కసారి ఛార్జ్ చేస్తే 130 కిలోమీటర్ల వరకు కవర్ చేస్తుంది.

**మన్నిక పునర్నిర్వచించబడింది**: పటిష్టమైన ఇంకా తేలికైన డిజైన్‌తో తీవ్ర ఆల్-టెరైన్ పరిస్థితుల కోసం నిర్మించబడింది.

**లోడ్ మోసే సామర్థ్యం:** ఇది గరిష్టంగా 265 కిలోగ్రాముల లోడ్ సామర్థ్యాన్ని కలిగి ఉంది

ఽ ఫాస్ట్-ఛార్జింగ్ సామర్థ్యం: 90 నిమిషాలలోపు 80% వరకు ఛార్జ్ అవుతుంది, డౌన్‌టైమ్‌ను తగ్గిస్తుంది.

ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు సీఈవో పరశురామ్ పాకా మాట్లాడుతూ."క్వాంటా ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ అనేది గ్రావ్‌టన్ మోటార్స్ మొత్తం బృందం 5 సంవత్సరాల కృషి అంకితభావం ఉత్పత్తి. క్వాంటా ప్రారంభించడంతో, మేము భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీని తిరిగి నిర్వచించాలనుకుంటున్నాము. క్వాంటా పూర్తిగా భారత్‌లో తయారు చేయబడింది. ఇది అన్ని భూభాగాల పరీక్షలతో సహా అత్యంత కఠినమైన పరీక్షలలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించిందని మేము నిర్ధారించాము, తద్వారా ఇది పట్టణ గ్రామీణ ప్రయాణాలకు ఒకే విధంగా అనుకూలంగా ఉంటుంది."క్వాంటా ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్‌ను సాధారణ 3-పిన్ సాకెట్‌ని ఉపయోగించి ఎక్కడైనా ఛార్జ్ చేయవచ్చు. 130 కిలోమీటర్ల పరిధితో, క్వాంటా ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ ఒక్కో ఛార్జ్‌కి 2.7 యూనిట్‌ని వినియోగిస్తుంది, ఇది సాంప్రదాయ మోటార్‌సైకిళ్లతో పోలిస్తే ఇది చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నది.

క్వాంటా యజమానులు మెరుగైన రైడింగ్ అనుభవాన్ని అనుభవించడానికి ఉపయోగించవచ్చు. యాప్ సౌలభ్యం, కనెక్టివిటీ నియంత్రణను మెరుగుపరచడానికి ఉద్దేశించిన అధునాతన ఫీచర్‌ల శ్రేణిని అందిస్తుంది. బ్యాటరీ ఆరోగ్యం, ఛార్జ్ స్థితి శ్రేణి వంటి క్లిష్టమైన పారామితులను పర్యవేక్షించడానికి యాప్ అనుమతిస్తుంది, రైడర్‌లు తమ బైక్ పరిస్థితి గురించి తెలుసుకునేలా చూస్తుంది. ఇది బైక్‌ను స్టార్ట్ చేయడం లేదా ఆపడం యాంటీ-థెఫ్ట్ వెహికల్ ట్రాకింగ్‌ని ఎనేబుల్ చేసే యాప్ ద్వారా దాన్ని గుర్తించడం వంటి నిర్దిష్ట ఫంక్షనాలిటీలకు రిమోట్ యాక్సెస్‌ని కూడా అనుమతిస్తుంది. ఇది వాహనం భద్రతను మెరుగుపరిచే సంభావ్య అనధికార యాక్సెస్ లేదా ట్యాంపరింగ్ గురించి నోటిఫికేషన్‌లను కూడా పంపగలదు.క్వాంటా ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ ఇప్పటికే దాని రికార్డ్-బ్రేకింగ్ ఓర్పు విశ్వసనీయత కోసం ఒక ముద్ర వేసింది, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో దాని ఫీట్ ద్వారా ప్రదర్శించబడింది. ఇది భారతదేశంలో ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్‌పై సుదీర్ఘ ప్రయాణాన్ని కవర్ చేసింది, కేవలం 6.5 రోజుల్లో కన్యాకుమారి నుండి ఖర్దుంగ్ లా వరకు 4,011 కిలోమీటర్లు ప్రయాణించింది. గ్రావ్‌టన్ మోటార్స్ ప్రధాన ఉత్పత్తి వెనుక ఉన్న అధునాతన ఇంజినీరింగ్ ఆవిష్కరణలను ప్రదర్శిస్తూ, ఈ విజయం దాని అసాధారణమైన పరిధి, అన్ని-భూభాగాల సామర్థ్యం మన్నికను నొక్కి చెబుతుంది. మొదటి క్వాంటా ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్‌ను గ్రావ్‌టన్ మోటార్స్ సిఇఓ పరశురామ్ పాకా తన మొదటి పాఠశాల ఉపాధ్యాయుడు అతని ప్రారంభ సంవత్సరాల్లో పరశురాముని పోషణలో ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించిన శ్రీ గంగారామ్‌కు బహుకరించారు.

గ్రావ్టన్ మోటార్స్ సిఇఓ అయిన పరశురామ్ పాకా కూడా క్వాంటా ఆల్-టెరైన్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్‌ను గ్రావ్టన్ మోటార్స్ మొదటి 10 మంది కస్టమర్‌లకు అందజేశారు. గ్రావ్‌టన్ మోటార్స్ భారతదేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, చర్లపల్లిలోని అత్యాధునిక తయారీ కేంద్రంలో ఏటా 30,000 క్వాంటా ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లను తయారు చేయాలని యోచిస్తోంది.భారతదేశం ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగంగా స్వీకరిస్తున్న సమయంలో, అనుకూల ప్రభుత్వ విధానాలు పెరుగుతున్న వినియోగదారుల అవగాహన ద్వారా క్వాంటా ప్రారంభించబడింది. క్వాంటా తో, భారతదేశం ఎలా కదులుతుందో మార్చడంలో గ్రావ్టన్ మోటార్స్ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉంది.క్వాంటా ఇప్పుడు గ్రావ్టన్ మోటార్స్ అధికారిక వెబ్‌సైట్‌లో బుకింగ్ కోసం అందుబాటులో ఉంది.

## రియల్‌మీ ప్రీమియం ఫోన్ రియల్‌మీ జీటీ7 ప్రో.. ఇవీ డిటెయిల్స్..!




**న్యూఢిల్లీ-నవభూమి:**Realme GT 7 Pro | ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన ప్రీమియం ఫోన్ రియల్‌మీ జీటీ7 ప్రో ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.59,999, 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.65,999 పలుకుతుంది. ఈ నెల 29 మధ్యాహ్నం 12 గంటల నుంచి రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ విక్రయాలు ప్రారంభం అవుతాయి. రియల్‌మీ వెబ్‌సైట్, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్‌లో ఫోన్లు లభిస్తాయి. మార్స్ ఆరెంజ్ , గెలాక్సీ గ్రే రంగుల్లో లభిస్తుందీ ఫోన్.

రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల ఎల్టీపీఓ అమోలెడ్ ఫుల్ హెచ్డీం రిజొల్యూషన్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాడ్ కర్వ్ స్క్రీన్ విత్ సపోర్ట్స్ డోల్బీ విజన్ అండ్ హెచ్డీఆర్ 10ం కంటెంట్ తో వస్తుంది. ఏజీ గ్లాస్ రేర్ ప్యానెల్ విత్ అల్యూమినియం ఉంటుంది. క్వాల్ కామ్ 8 స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఎస్వోసీతో వస్తున్న తొలి స్మార్ట్ ఫోన్ ఇది. సోనీ ఐఎంఎక్స్906 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా, సోనీ ఐఎంఎక్స్ 882 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, సోనీ ఐఎంఎక్స్ 355 8-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్ పై పని చేస్తుంది. మూడేండ్ల పాటు సాఫ్ట్ వేర్ అప్ డేట్స్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది.

రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ చైనా మోడల్ ఫోన్ 6500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తే, ఇండియా మోడల్ 5,800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ బ్యాటరీకి 120 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతు ఉంటుంది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ కేవలం 30 నిమిషాల్లో చార్జింగ్ అవుతుంది.

## భారత్‌లో రూ.84,310 కోట్ల విలువైన ఐఫోన్ల అసెంబ్లింగ్



**ముంబై-నవభూమి:** భారత్‌లో అసెంబ్లింగ్ చేసే యాపిల్ ఐఫోన్ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబరు మధ్య కాలంలో మన దేశంలో ఫ్యాక్టరీ గేటు ధర ప్రకారం 1,000 కోట్ల డాలర్ల (సుమారు రూ.84,310 కోట్లు) విలువైన ఐఫోన్ల అసెంబ్లింగ్ జరిగింది. అమ్మకాలు, పంపిణీ, మార్కెటింగ్, లాభాలు, లాజిస్టిక్ ఖర్చులు కూడా కలిపితే ఈ ఐఫోన్ల విలువ 1,500 కోట్ల డాలర్ల వరకు ఉంటుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. ఇందులో 700 కోట్ల డాల ర్ల విలువైన ఐఫోన్లను యాపిల్.. భారత్ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. ప్రస్తుతం నెలకు 200 కోట్ల డాలర్ల విలువైన ఐఫోన్లు మన దేశంలో అసెంబ్లింగ్ అవుతున్నాయి.

## లేహ్‌లో అమర రాజా ఇన్‌ఫ్రా గ్రీన్ హైడ్రోజన్ స్టేషన్




**హైదరాబాద్-నవభూమి:**అమర రాజా ఇన్‌ఫ్రా మరో ఘనత సాధించింది. లద్దాఖ్‌లోని అత్యంత శీతల ప్రాంతం 'లేహ్' వద్ద ఎన్‌టీపీసీ కోసం హరిత ఉదజని (గ్రీన్ హైడ్రోజన్) ఫ్యూయల్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసింది. లేహ్‌లో ఇదే తొలి హరిత ఉదజని ఫ్యూయల్ స్టేష న్ అని అమర రాజా ఇన్‌ఫ్రా తెలిపింది. సముద్ర మట్టానికి 3,400 ఎత్తున మైనస్ 25-30 డిగ్రీల శీతల వాతావరణాన్ని తట్టుకుని రెండేళ్లలో ఈ ఫ్యూయల్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసినట్టు పేర్కొంది. రోజుకు 80 కిలోల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యంతో ఈ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టేషన్‌లో ఉత్పత్తి అయ్యే గ్రీన్ హైడ్రోజన్‌ను ఎన్‌టీపీసీ రోజూ ఐదు బస్సులకు సరఫరా చేస్తుంది.

## పాన్ కార్డు 2.0 ప్రాజెక్టుతో జరిగే మార్పులు ఏంటి..?




**ముంబై-నవభూమి:**ఆర్థిక లావాదేవీలకు పాన్ కార్డులు చాలా కీలకం. రూ. 50 వేలు అంతకు మించిన ట్రాన్సాక్షన్స్ చేయాలంటే కచ్చితంగా పాన్ కార్డు ఉండాల్సిందే. ఇప్పటికే పాన్, ఆధార్ కార్డును లింక్ చేస్తూ కేంద్రం పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టింది. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న పాన్ కార్డులన్నింటినీ రద్దుచేసే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది.

అందుకు సంబంధించి సోమవారం కేంద్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. పాన్ కార్డు విషయంలో మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పాన్ 2.0 పేరుతో తీసుకున్న నిర్ణయానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దాంతె పాత పాన్ కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్‌తో ఉన్న కొత్త కార్డులు అందుబాటులోకి రానున్నాయి. వినియోగదారులు ఈ కొత్త కార్డులను ఉచితంగా అప్‌గ్రేడ్ చేసుకోవచ్చని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.అయితే ఈ మార్పు కోసం ప్రజలపై ఎలాంటి భారం పడకుండా కేంద్రం నిర్ణయం తీసుకుంది. అందుకు రూ.1435 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించింది. పాన్ 2.0 ప్రాజెక్ట్‌లో భాగంగా ట్యాక్స్ చెల్లించే వారికి మెరుగైన డిజిటల్ అనుభవాన్ని అందించనున్నారు. ఈ కార్డులో పాన్ సేవలతోపాటు పన్ను చెల్లింపుదారుల రిజిస్ట్రేషన్ సేవలను కూడా ఏకీకృతం చేయనున్నారు.ఈ విషయమై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు దేశంలో 78 కోట్ల పాన్ కార్డులను పంపిణీ చేశామని, ఈ కొత్త ప్రాజెక్ట్ పన్ను చెల్లింపుదారులు ఉపయోగించే ప్రస్తుత వ్యవస్థను అప్‌గ్రేడ్ చేయనుందని తెలిపారు.

## ఫైబర్ టెక్‌లో లక్షకు పైగా కొలువులు: టీమ్‌లీజ్

**ముంబై-నవభూమి:** ఫైబర్ కేబుల్ రంగంలోనూ పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతున్నాయి. వచ్చే ఐదేళ్లలో ఈ రంగంలో ఎంత లేదన్నా లక్షకు పైగా కొత్త కొలువులు ఏర్పడతాయని టీమ్‌లీజ్ సర్వీసెస్ అంచనా. ఇప్పటికే ఈ రంగంలో ఐదు లక్షల మంది పని చేస్తున్నారు. దేశంలో శరవేగంగా విస్తరిస్తున్న బ్రాడ్‌బ్యాండ్, 5జీ నెట్‌వర్క్‌ల విస్తరణ ఇందుకు దోహదం చేస్తాయని టీమ్‌లీజ్ సర్వీసెస్ చీఫ్ స్ట్రాటజీ అధికారి (సీఎసఓ) పీ సుబ్బురతినం తెలిపారు. ప్రస్తుతం 4,861 కోట్ల డాలర్లుగా (సుమారు రూ.4.09 లక్షల కోట్లు) ఉన్న దేశీయ టెలికాం పరిశ్రమ 2029 నాటికి 7,616 కోట్ల డాలర్ల స్థాయికి చేరుతుందని కూడా టీమ్‌లీజ్ అంచనా వేసింది. కంపెనీలు, ప్రభుత్వం ఫైబర్ మౌలిక సదుపాయాల విస్తరణపై దృష్టి పెట్టడంతో ఫైబర్ టెక్నీషియన్లకూ డిమాండ్ పెరిగింది.

## వ్యాపార దిగ్గజం శశి రుయా కన్నుమూత



**ముంబై-నవభూమి:** ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఎస్సార్ గ్రూప్ సహ వ్యవస్థాపకుడు శశి రుయా కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 81 ఏళ్లు. వృద్ధాప్య కారణాలతో మంగళవారం ఉదయం మృతి చెందారు. దిగ్గజ వ్యాపారవేత్త మరణం పట్ల ఎస్సార్ గ్రూప్ సంతాపం ప్రకటించింది. 'శశికాంత్ రుయా మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము. సమాజ అభ్యున్నతి, దాతృత్వం పట్ల తిరుగులేని నిబద్ధతతో ఆయన సేవలు అందించారు. ఆయన జీవిత కాలంలో లక్షలాది మందికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో మార్పునకు కారణమయ్యారు' అని ఓ ప్రకటనలో తెలిపింది. రుయా మరణవార్త తెలుసుకున్న పలువురు వ్యాపారవేత్తలు, దిగ్గజాలు ఆయనకు సంతాపం తెలుపుతున్నారు.శశి రుయా.. 1943లో జన్మించారు. 1969లో తన సోదరుడు రవి రుయాతో కలిసి ఎస్సార్ గ్రూప్‌ను స్థాపించారు. అతి తక్కువ సమయంలోనే తమ సేవలను అనేక రంగాల్లోకి విస్తరించారు. ఇక ఈ గ్రూప్ చేపట్టిన మొదటి ప్రాజెక్ట్ మద్రాస్ పోర్ట్ ట్రస్ట్ ఔటర్ బ్రేక్ వాటర్ నిర్మాణం. వీరి ప్రాజెక్టుల్లో ఇది ప్రధానమైంది. అప్పట్లో ఈ ప్రాజెక్ట్ విలువ రూ.2.5 కోట్లు. ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేయడంతో ఎస్సార్ గ్రూప్‌నకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఆతర్వాత డబుల్ బ్రిడ్జిలు, భారీ వంతెనలు, పవర్ ప్లాంట్‌లతో సహా అనేక ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఈ సంస్థ నిర్మించింది. 1980వ దశకంలో ఎస్సార్ అనేక చమురు, గ్యాస్ ఆస్తులను కొనుగోలు చేయడంతో ఇంధన రంగంలోకి విస్తరించింది. 1990 ల్లో స్టీల్, టెలికమ్యూనికేషన్స్ విభాగంలోకి అడుగుపెట్టింది.





## పక్షుల్లోనూ విడాకులు!

**సిడ్నీ -నవభూమి:** మనుషుల్లానే అనేక పక్షులు సైతం చాలాకాలం ఒకే సహచరితో జీవిస్తాయని, కొన్ని సందర్భాల్లో మనుషుల్లానే విడిపోతాయని అంటున్నారు ఆస్ట్రేలియాకు చెందిన పరిశోధకులు. మాక్వారీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు సీషెల్స్ ద్వీపాల్లో కనిపించే సీషెల్స్ వార్‌బ్లెర్ అనే పక్షులపై అధ్యయనం జరిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ పక్షులు ఎక్కువగా విడిపోతున్నట్టు వీరు గుర్తించారు. ఈ పక్షులు 15 ఏండ్ల పాటు కలిసి ఉంటాయని, యేటా 1 నుంచి 16 శాతం వరకు తమ బంధాన్ని తెంచుకుంటున్నాయని పరిశోధకులు తెలిపారు. సంతానోత్పత్తి సమయంలో వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు లేదా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు ఈ పక్షులు ఎక్కువగా విడిపోతున్నట్టు గుర్తించామని చెప్పారు. కాబట్టి, వాతావరణ మార్పుల ప్రభావం పక్షుల సంతానోత్పత్తిపైనా పడుతున్నదని తెలిపారు.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 | హైదరాబాద్
బుధవారం
27 । నవంబర్ । 2024

## పొంగల్ గిఫ్ట్‌తో చీర, ధోవతి కూడా..





**చెన్నై-నవభూమి:** కుటుంబ కార్డులకు జనవరి మొదటి వారం నుంచి రేషన్ దుకాణాల ద్వారా పొంగల్ గిఫ్ట్‌తో చీర, ధోవతి పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి గాంధీ పేర్కొన్నారు. ఈ అంశంపై ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ... ఉచిత ధోవతి, చీరల పంపిణీ పథకానికి సంబంధించి నేత కార్మికులు తయారీ పనులు మూడు నెలల నుంచే ప్రారంభించారని తెలిపారు. 12,040 చేనేత మగ్గాలు, 54,190 మరమగ్గాల్లో నేత కార్మికుల సహకార సంఘాల సభ్యులను ప్రోత్సహించేలా వస్త్ర తయారీ ఆర్డర్లు అప్పగించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా, నేత కార్మికుల జీవనాధారం మెరుగుపడేలా రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఇస్తోందని, ఉచిత చీర, ధోవతి, యూనిఫాం పథకాలను నేత కార్మికులకు వర్తింపజేయలేదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. పొంగల్ సందర్భంగా ఉచిత చీర, ధోవతితోపాటు చక్కెర, ఇతర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా పంపిణీచేసేలా చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

## విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు.. కిటకిటలాడుతున్న ఆస్పత్రులు



**చెన్నై-నవభూమి:** రాష్ట్రంలో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో ఏ ఆస్పత్రిలో చూసినా బాధితులతో కిటకిటలాడుతోంది. రాజధాని నగరం చెన్నైలోనూ వైరల్ ఫీవర్ కేసులు అధికంగా ఉన్నాయని వైద్యనిపుణులు హెచ్చరించారు. ఈ వైరల్ ఫీవర్ బాధితులు వైద్య చికిత్స తర్వాత మూడు రోజుల్లోనే కోలుకునే అవకాశమున్నా ఈ జ్వరంతో పాటు దగ్గు, వంటి నొప్పులు కూడా తోడవుతుండటంతో కోలుకోవడానికి వారం రోజులు పడుతోందని వైద్యులు చెబుతున్నారు. ఈ జ్వరాలు రాకుండా ఉండేందుకు గర్భిణులు, వృద్ధులు తప్పకుండా మాస్కులు ధరించాలని కూడా సూచిస్తున్నారు. ఈ జ్వరాలు రావటానికి ఇన్‌ఫ్లూయెంజా వైరస్ ప్రధాన కారణమని, కొందరికి ఇన్‌ఫ్లూయెంజా ఏ వైరస్, మరికొందరికి ఇన్‌ఫ్లూయెంజా బీ వైరస్ కారణమవుతోందన్నారు. కొందరికి ఆడినోవైరస్ కారణంగా శ్వాసకోస సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో చెదురుమదురుగా కురుస్తున్న వర్షాల కారణంగా చలిగాలులు అధికం కావటం వల్ల కూడా జ్వరాలు వ్యాపిస్తున్నాయని వైద్యనిపుణులు తెలిపారు. పాఠశాలల్లో చదివే బాలబాలికలు కూడా ఈ వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారని, వారికి తల్లిదండ్రులు సకాలంలో చికిత్స అందించాలన్నారు. ఈ జ్వరాల బారిన పడకుండా గర్భిణులు, 60 యేళ్లకు పైబడిన వృద్ధులు ముఖాలకు తప్పకుండా మాస్కులు ధరించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

## హిందూ-ముస్లింల మధ్య విభజనకు అధికార దుర్వినియోగం



**లఖ్‌నవూ-నవభూమి:** "హిందూ-ముస్లింల మధ్య చిచ్చుపెట్టడానికి, విభేదాలను సృష్టించడానికి బీజేపీ ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తోంది" అని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు. సంభాల్‌లో జామా మసీదు సర్వే సందర్భంగా ఆదివారం చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, ఐదుగురి మృతిపై ఆయన సోమవారం ఎక్స్‌లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యూపీ ప్రభుత్వానిది పూర్తిగా పక్షపాత ధోరణి అని విమర్శించారు. "మసీదు సర్వే విషయంలో ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. అన్నివర్గాలతో ఎందుకు చర్చించలేదు? ప్రభుత్వం భారతదేశాన్ని ఐక్యత వైపు తీసుకెళ్లాలి. మతతత్వాన్ని రెచ్చగొట్టకూడదు" అని వ్యాఖ్యానించారు. మరోవైపు, సంభాల్‌లో మరణాల సంఖ్య ఐదుకు చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరి శరీరాల్లో దేశవాళీ తుపాకీ బుల్లెట్లు లభ్యమయ్యాయన్నారు. హింసాత్మక ఘటనలకు సంబంధించి సంభాల్ ఎంపీ జియా-ఉర్-రెహ్మాన్ బార్క్, సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే ఇక్బాల్ మహమూద్ కుమారుడు సోహైల్ ఇక్బాల్‌పైనా కేసులు పెట్టినట్లు చెప్పారు. "మొత్తం ఏడు కేసుల్లో 2,750 మందిని నిందితులుగా చేర్చాం. ఇప్పటి వరకు ఇద్దరు మహిళలు సహా.. 25 మందిని అరెస్టు చేశాం" అని పేర్కొన్నారు. సంభాల్‌లో శాంతిభద్రతల నియంత్రణకు అధికారులు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. ఈ నెల 30 వరకు బయటివారు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలెవరూ సంభాల్‌లోకి అడుగుపెట్టకూడదని నిషేధం విధించారు.

# క్రికెటర్ల వయసు మోసం నిజమేనా? దానికి ఉన్న పరీక్షేంటి?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ 16 ఏళ్ల వయసుకే టీమ్ ఇండియాలోకి వచ్చేశాడు. 1989లో ఇదో సంచలనం. ఆపై 24 ఏళ్ల పాటు తిరుగులేని విధంగా ఆడాడు. ఈ రికార్డును బ్రేక్ చేయడం ఎవరికీ సాధ్యం కాలేదు. కాకపోతే పాకిస్థాన్ కు చెందిన దిగ్గజ ఆల్ రౌండర్ షాహిద్ ఆఫ్రిది కూడా 16 ఏళ్ల వయసుకే అరంగేంట్ర చేశాడు. 1996లో ఇది కూడా సంచలనమే. అయితే, అప్పట్లో ఆఫ్రిది ఆకారం చూసినవారు ఎవరూ అతడికి 16-17 ఏళ్లు మాత్రమే ఉంటాయని భావించలేదు. అయితే, ఆ వివాదం పెద్దది కాకుండానే సమసిపోయింది. ఆఫ్రిది వయసుపై మరెప్పుడూ చర్చ జరగలేదు. ఇదే సమయంలో పాకిస్థాన్ కే చెందిన హసన్ రాజా అనే కుర్రాడి గురించి కూడా పెద్ద దుమారం రేగింది. సచిన్ రికార్డు బద్దలు కొట్టడానికా అన్నట్లు కేవలం 14 ఏళ్ల వయసులో అతడిని పాకిస్థాన్ జట్టులోకి తీసుకున్నారు. ఇతడిపైనా ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు వచ్చాయి. 1982 మార్చిలో పుట్టిన హసన్ 1996 అక్టోబరు నాటికి (అంటే 14 ఏళ్ల 7 నెలలు) పాకిస్థాన్ తరఫున మ్యాచ్ ఆడాడు. కానీ, హసన్ కెరీర్ ఎక్కువ కాలం కొనసాగలేదు. పాకిస్థాన్ కు 7 టెస్టులు, 16 వన్డేల్లో మాత్రమే ప్రాతినిధ్యం వహించాడు. పాపం యువ క్రికెటర్.. ఎంట్రీలోనే సెంచరీలు.. ఐపీఎల్ లో అన్ సోల్డ్ సర్ఫరాజ్ పైనా ఆరోపణలు ప్రస్తుతం టీమ్ ఇండియా టెస్టు జట్టు సభ్యుడైన సర్ఫరాజ్ ఖాన్ వయసు పైనా గతంలో ఆరోపణలు వచ్చాయి. 2011లో ఓ స్కూల్ జట్టు.. సర్ఫ రాజ్ కు 15 ఏళ్లు ఉంటాయని, కానీ 13 ఏళ్ల వాడిగా చూపుతూ ఆడిస్తున్నారని ఆరోపించించింది. తర్వాత పరీక్షల్లో సర్ఫ ఏజ్ సరైనదేనని తేలింది. ఇప్పుడు బిహార్ కుర్రాడిపై.. 'మా బాబుకు 13 ఏళ్లే..టెస్టుకు సిద్ధం.." అంటూ ఐపీఎల్ సెన్సేషన్ తండ్రి. శని, ఆదివారాల్లో ముగిసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలంలో తొలి రోజు టీమ్ ఇండియా సీనియర్ వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషభ్ పంత్ కు రూ.27 కోట్లు దక్కడం సంచలనమైతే.. రెండో సంచలనం వైభవ్ సూర్యవంశీ. బిహార్ కు చెందిన ఈ కుర్రాడి వయసు 13 ఏళ్లే. రాజస్థాన్ రాయల్స్ ఇతడిని రూ.1.10 కోట్లకు వేలంలో దక్కించుకుంది. దీంతో వైభవ్ పేరు మార్మోగుతోంది. ఒకవేళ రాజస్థాన్ తుది జట్టులో చోటు దక్కితే యశస్వి జైశ్వాల్, సంజూ శాంసన్ తో కలిసి వైభవ్ ఆడతాడు. సంచలనం వెనుకే దుమారం.. మెగా వేలంలో అమ్ముడుపోయిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించిన వైభవ్.. 12 ఏళ్లకే ఫస్ట్ క్లాస్ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు ఐదు మ్యాచ్ లలో 100 పరుగులు చేశాడు. అక్టోబరులో ఆస్ట్రేలియా అండర్-19తో యూత్ టెస్టులోనూ ఆడాడు. 62 బంతుల్లోనే సెంచరీ (104 పరుగులు) చేసి ఆకట్టుకున్నాడు. తాజాగా రాజస్థాన్ రాయల్స్ కూడా ఎంపిక చేయడంతో ఎడమచేతి వాటం వైభవ్.. అతి త్వరలోనే టీమ్ ఇండియాకు ఆడతాడని భావిస్తున్నారు. కానీ, ఇతడి వయసు 15 ఏళ్లు అని ఆరోపణలు వస్తున్నాయి. 13 ఏళ్ల బాలుడు.. కాదు 13 మాత్రమే.. తన కుమారుడి వయసు వివాదంపై వైభవ్ తండ్రి సంజీవ్ స్పందించారు. వైభవ్ కు ఎనిమిదేళ్ల వయసులోనే బీసీసీఐ ఎముక పరీక్ష చేసిందని తెలిపారు. మళ్లీ పరీక్షకు సిద్ధం అని పేర్కొన్నారు. 8 ఏళ్ల వయసులోనే అండర్-16 జిల్లా ట్రయల్స్ లో రాణించాడని.. బిహార్ లోని సమస్తిపూర్ క్రికెట్ అకాడమీలో రాటుదేలాడని వివరించారు. వైభవ్ క్రికెటర్ గా ఎదిగేందుకు భూమిని అమ్మేశానని పెద్దఎత్తున డబ్బు ఖర్చుపెట్టానని తెలిపారు. తాము ఎవరికీ భయపడమని.. అవసరమైతే మళ్లీ ఎముక పరీక్ష చేయించుకోవచ్చని చెప్పారు. ఏమిటీ ఎముక పరీక్ష? క్రికెటర్లనే కాదు ఒక వ్యక్తి వయసు కచ్చితంగా నిర్ధారణ ఎముక పరీక్ష ద్వారా తెలుతుంది. మరీ ముఖ్యంగా క్రీడల్లో వయసు మోసాలు జరుగుతుంటాయి. ఎక్కువ వయసు వారు తక్కువ వయసు కేటగిరీల్లో ఆడేందుకు ఇలా చేస్తుంటారు. అందుకే ఎముక పరీక్ష ద్వారా కచ్చితమైన వయసును తేలుస్తుంటారు.

## మహిళా ట్యాక్స్ పేయర్లు... తెలుగు రాష్ట్రాల్లో షాకింగ్ వాస్తవాలు!




**న్యూఢిల్లీ-నవభూమి:** గడిచిన దశాబ్దకాలంలో దేశంలో వ్యక్తిగత ఆదాయప పన్ను చెల్లించే వారి సంఖ్య భారీ గా పెరిగిందంటూ 2014 నుంచి 2024 వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారుల పెరుగుదలపై ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే... ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో మహిళా ట్యాక్స్ పేయర్స్ సంఖ్యపై షాకింగ్ వివరాలు తెరపైకి వచ్చాయి! గడిచిన దశాబ్ది కాలంలో దేశంలో వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లించేవారి సంఖ్య భారీగా పెరిగిందని చెబుతున్నారు. ఈ క్రమంలో 2024 ఆర్థిక సంవత్సరంలో మహిళలు ఆదాయపు పన్ను చెల్లించిన వివరాలు తాజాగా తెరపైకి వచ్చాయి. ఇందులో భాగంగా... రాష్ట్రాల వారీగా ఈ జాబితా వెల్లడైంది! ఈ సమయంలో ఈ జాబితాలో మహారాష్ట్ర అగ్రగామిగా నిలిచింది! 2024 ఆర్థిక సంవత్సరంలో మహారాష్ట్రలో సుమారు 36.8 లక్షల మంది మహిళలు ఆదాయపు పన్ను చెల్లించారని అంటున్నారు. దీంతో ఈ రాష్ట్రం ఫస్ట్ ప్లేస్ లో ఉంది. ఇక మహారాష్ట్ర తర్వాత స్థానాల్లో 22.5 లక్షలతో గుజరాత్ రెండోస్థానంలో ఉండగా.. 20.4 లక్షలతో ఉత్తరప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. ఇదే క్రమంలో దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు నాలుగు ఐదు స్థానాల్లో నిలిచాయి. ఇందులో 15.5 లక్షలతో తమిళనాడు నాలుగో స్థానంలో ఉండగా.. 14.3 లక్షలతో కర్ణాటక ఐదో స్థానంలో నిలిచింది. ఈ ఐదు రాష్ట్రాల్లోనూ తమ బలమైన ఆర్థిక వాతావరణం, మహిళలకు అవకాశాలను చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే... అటు పారిశ్రామికంగాను, ఇటు ఐటీ పవర్ హౌస్ గా ఉండాలనే ఆకాంక్ష ఉన్నప్పటికీ ఆదాయపు పన్ను చెల్లించే మహిళల జాబితలో ఈ రెండు రాష్ట్రాలూ వెనుకబడి ఉన్నాయి. ఇందులో భాగంగా... 8.5 లక్షలతో తెలంగాణ 12వ స్థానంలో నిలవగా.. 6.5 లక్షలతో ఆంధ్రప్రదేశ్ 14వ స్థానంలో నిలిచింది.

## పీటీఐ కార్యకర్తల ఆందోళనలతో అట్టుడుకుతున్న పాక్.. ఐదుగురు సెక్యూరిటీ సిబ్బంది మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:** మాజీ ప్రధాని, తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ ఆందోళనతో పొరుగుదేశం పాకిస్థాన్ అట్టుడుకుతోంది. జైల్లో ఉన్న మాజీ ప్రధానిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీటీఐ కార్యకర్తలు లక్షలాది మంది దేశ రాజధాని ఇస్లామాబాద్ వైపు మార్చ్ నిర్వహించారు. ఇమ్రాన్ ఖాన్ భార్య బుష్రా బీబీ ఖైబర్ పఖ్తుంఖా ముఖ్యమంత్రి అలీ అమీన్ ఈ కవాతుకు నేతృత్వం వహించారు. ఈ మార్చ్ సందర్భంగా రాజధానిలో ఉద్రిక్తతత చోటు చేసుకుంది. లక్షలాదిగా తరలివస్తున్న నిరసనకారులను పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్కడ ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు సెక్యూరిటీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. డజన్ల కొద్దీ పోలీసులు గాయపడ్డారు. ఇమ్రాన్ మద్దతుదారుల నిరసనలతో దేశవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఇమ్రాన్‌ను విడుదల చేయాలన్న డిమాండ్‌తో నిరసనకారులు ఆదివారం ఇస్లామాబాద్‌లో భారీ నిరసన ప్రదర్శనకు సిద్ధమైన విషయం తెలిసిందే. బానిసత్వ సంకెళ్లను తెంచేందుకు చేస్తున్న ఈ నిరసన కవాతులో ప్రజలు పాల్గొనాలని ఇమ్రాన్ ఖాన్ పార్టీ పీటీఐ పిలుపునిచ్చింది. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు తమ పార్టీ ఇతర నాయకులను జైళ్ల నుంచి విడుదల చేయాలని, ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ నుంచి దొంగిలించిన మెజారిటీని పునరుద్ధరించాలని, ఉన్నత స్థాయి జడ్జీల నియామకంలో చట్టసభల సభ్యులకు గల అధికారులను పునరుద్ధరించాలని పీటీఐ డిమాండ్ చేసింది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం భద్రతా చర్యలు చేపట్టింది. ఇస్లామాబాద్‌లో ఆదివారం భారీగా భద్రతా దళాలను మోహరించింది. రోడ్లను మూసివేసి, మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిలిపేసింది. నిరసనకారులు రాజధానిలోకి ఎంటర్ కాకుండా ప్రభుత్వం హైవేలను సైతం మూసివేసింది. రహదారులకు అడ్డంగా కంటెయినర్లు, కాంక్రటీట్ పరికరాలు, బారికేడ్లు ఏర్పాటు చేసింది. అయితే, నిరసనకారులు వాటిని తొలగించి ముందుకు చొచ్చుకొచ్చారు. ఇది హింసాత్మక ఘటనలను దారితీసింది. ఫలితంగా ఐదుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. ఇస్లామాబాద్ సమీపంలో, పంజాబ్ ప్రావిన్స్ అంతటా జరిగిన ఘర్షణల్లో కనీసం 119 మంది గాయడప్డారు. 22 పోలీసు వాహనాలకు నిరసనకారులు నిప్పు పెట్టారు. ఇద్దరు అధికారుల పరిస్థితి విషమయంగా ఉన్నట్లు ప్రావిన్షియల్ పోలీసు చీఫ్ ఉస్మాన్ అన్వర్ తెలిపారు. ఈ హింసాత్మక ఘటనల్లో ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులకు కూడా గాయాలైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం పాక్‌లో హైటెన్షన్ కొనసాగుతోంది.

## ఉగ్రవాది కసబ్‌ను చంపాలనుకున్న ఆమె ఏం చెప్పారంటే?



సరిగ్గా పదహారేళ్ల క్రితం ఇదే రోజున యావత్ దేశం ఉలిక్కిపడిన ఉదంతం చోటు చేసుకుంది. అరేబియా సముద్ర మార్గాన గుట్టుచప్పుడు కాకుండా దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలోకి అడుగు పెట్టి.. కనిపించిన వారిని కనిపించినట్లుగా పిట్టల మాదిరి కాల్చేయటమే కాదు.. ముంబయి రైల్వే స్టేషన్.. తాజ్ హోటల్ తో పాటు మరిన్ని ప్రాంతాల్లో టెర్రర్ క్రియేట్ చేసిన ఈ ఉగ్ర ఘటనలోనే అమాయక ప్రజల్ని, విధి నిర్వహణలో ఉన్న పోలీసుల్ని ఉగ్రవాదులు చంపేశారు. ఈ ఉగ్రదాడిలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడి వేళ అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్ హేమంత్ కర్కరే.. ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నిక్రిష్ణన్.. ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే.. సీనియర్ పోలీస్ ఇన్ స్పెక్టర్ విజయ్ సలాస్కర్ లు అమరులు కావటం తెలిసిందే. ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల్లో సజీవంగా చిక్కినోడు కసబ్. అతడ్ని చట్టప్రకారం సుదీర్ఘంగా విచారించి ఉరిశిక్ష వేయటం.. అమలు చేయటం తెలిసిందే. పాకిస్థానీ ఉగ్రవాదులు జరిపిన ఈ మారణహోమానికి ఎందరో అమాయకులు బలయ్యారు. పలువురు గాయపడ్డారు. ఆ రోజు జరిగిన ఘటనకు.. ఉగ్రవాదులు జరిపిన దాడికి గాయపడ్డారు దేవిక రోటావన్. ఉగ్రదాడి జరిగిన రోజున ఆమెకు తొమ్మిదేళ్లు. తన తండ్రితో కలిసి బంధువుల ఇంటికి వెళ్లేందుకు రైల్వే స్టేషన్ కు వెళ్లిన వేళ.. ఉగ్రవాది కసబ్ ను గుర్తించటంతో పాటు... అతడు జరిపిన కాల్పుల్లో కాలిలోకి బుల్లెట్ దూసుకెళ్లి తీవ్రంగా గాయపడింది. ముంబయి మారణహోమానికి పదహారేళ్లు గడిచిన వేళ.. పీటీఐ వార్తా సంస్థతో ప్రత్యేకంగా మాట్లాడారు. అప్పుడేం జరిగింది? తానేం అనుకున్న విషయాల్ని చెప్పటంతో పాటు.. ఇప్పుడు ఆమె ఏం చేస్తున్న వివరాల్ని వెల్లడించారు. ఉగ్రదాడి జరిగిన రోజున తాను.. తన తండ్రి.. అన్నయ్య కలిసి పుణెలో ఉన్న పెద్దన్నయ్యను కలిసేందుకు బయలుదేరినట్లు చెప్పారు. బాంద్రా నుంచి సీసీఎంటీకి చేరుకున్న వేళలో ఒక బాంబు పేలుడు సంబవించటం.. గన్ కాల్పులు మొదలయ్యాయని.. ఆ దాడిలో తనతో పాటు పలువురు తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. గాయపడిన తర్వాత తొలుత తమను సెయింట్ జార్జ్ ఆసుపత్రికి తరలించారని.. తర్వాత తనను జేజే హాస్పిటల్లో చేర్చినట్లు చెప్పారు. అప్పటికే తాను అపస్మారక స్థితికి చేరుకున్నానని.. తన కాలిలో దిగిన బుల్లెట్ ను తొలగించారని చెప్పారు. "ఆ గాయం నుంచి కోలుకోవటానికి దాదాపు నెల రోజులు పట్టింది. ఇప్పటికి ఆ గాయం కారణంగా కాలు నొప్పి పెడుతోంది. చలికాలంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి తర్వాత మా స్వస్థలమైన రాజస్థాన్ కు వెళ్లిపోయాం. కొన్నాళ్లకు పోలీసులు మా వద్దకు వచ్చారు. నేను.. మా నాన్న.. ఉగ్రవాదుల్ని చూశాం. దీంతో సాక్ష్యం చెప్పేందుకు ఒప్పుకున్నాం. అజ్మల్ కసబ్ ను నేను గుర్తించా. అతడి వల్ల మేమెంతో బాధపడ్డాం. అతడ్ని చంపాలనుకున్నా. కానీ.. అప్పుడు నాకు తొమ్మిదేళ్లు. కోర్టులో అతడ్ని గుర్తించటం తప్పించి ఇంకేం చేయలేకపోయా" అని పేర్కొన్నారు. ఉగ్రదాడి వేళ తొమ్మిదేళ్ల దేవిక ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి బాంద్రా ఈస్ట్ లో అద్దెకు ఉంటున్నారు. ముంబయి దాడుల్లో ప్రాణాలతో బయటపడిన వారి మాదిరే తనకు రూ.3.26 లక్షల పరిహారం అందినట్లుగా చెప్పిన ఆమె.. తన వైద్య ఖర్చుల కోసం దేవేంద్ర ఫడ్నవీస్ రూ.10 లక్షలు సాయం చేశారన్నారు. తన కుటుంబానికి ప్రభుత్వం ఒక ఇల్లు కేటాయించిందని.. దాని అప్పగింత కోసం తాము ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఉగ్ర ఘటన జరిగిన పదహారేళ్లకు బాధితులకు ఇవ్వాల్సిన ఇంటిని ఇంకా కేటాయించకపోవటం ఏమిటి? అన్నది ప్రశ్న. ఉగ్రదాడుల కారణంగా బాధితులుగా మారిన వారి విషయంలో అయినా ప్రభుత్వాలు సానుభూతితో వ్యవహరించాలి కదా? అలా కూడా ఎందుకు చేయట్లేదు?

# మళ్లీ ద్రావిడ పాలన కోసం పాటుపడండి..



**చెన్నై-నవభూమి:** రాష్ట్ర అసెంబ్లీకి 2026లో జరుగబోయే ఎన్నికల్లో కూడా ఘనవిజయం సాధించి ద్రావిడ మోడల్ ప్రభుత్వం ఏర్పాటయ్యేలా డీఎంకే కార్యకర్తలు యుద్ధ సైనికుల్లా పనిచేయాలని డిప్యూటీ సీఎం ఉదయనిధి సూచించారు. కడలూరులో సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ఉదయనిధికి మంజకుప్పం ప్రాంతంలో డీఎంకే శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కడలూరులో కలైంజర్ శతజయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో 12,100 మంది లబ్ధిదారులకు రూ.80 కోట్ల విలువైన సంక్షేమ సహాయాలను ఉదయనిధి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే బుధవారం తన జన్మదినం సందర్భంగా పార్టీ కార్యకర్తలు బ్యానర్లు ఏర్పాటుచేయొద్దని, బాణాసంచా కాల్చరాదని విజ్ఞప్తి చేశారు. ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాల ద్వారా పేదలకు సహాయాలు పంపిణీ చేయాలని, పాఠశాల విద్యార్థులకు పోటీలు ఏర్పాటుచేసి విజేతలకు బహుమతులు అందజేయాలని కోరారు. తన జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్టాలిన్(నేతృత్వంలో మళ్లీ ద్రావిడ మోడల్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రతిజ్ఞ చేయాలని, పార్టీ నిర్వాహకులు, కార్యకర్తలు సమన్వయంతో 2026 అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ఇప్పటినుంచే ప్రారంభించాలని ఉదయనిధి పిలుపునిచ్చారు.

శిశువులకు బంగారు ఉంగరాలు...

డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్(బుధవారం 48వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధపడుతున్నారు. బుధవారం నుంచి డిసెంబరు 27వ తేది వరకు జన్మించే శిశువులకు బంగారు ఉంగరం, తల్లులకు సంక్షేమ సహాయాలు అందజేయనున్నట్లు పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కాశిముత్తుమాణిక్యం, మంత్రి కోవై చెళియన్ ఓ ప్రకటనలో కోరారు.

## ఊబకాయంతో మధుమేహం!

**న్యూయార్క్-నవభూమి:** ఊబకాయం వల్ల మధుమేహం ము ప్పు పెరుగుతుందనే విషయాన్ని అనేక అధ్యయనాలు ఇప్పటికే తేల్చి చెప్పాయి. అయితే, ఈ రెండింటికి మధ్య ఉన్న సంబంధంపై అమెరికాకు చెందిన శాస్త్రవేత్తలు కొత్త విషయాన్ని గుర్తించారు. చిన్న, ఆరోగ్యకరమైన కణాలుగా ఉత్పత్తి చేసేలా కొవ్వు మూలకణాలను ప్రోత్సహించడం ద్వారా మధుమేహానికి చికిత్స అందించే అవకాశం ఉందని తేల్చారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా %-% లాస్ ఏంజెల్స్(యూసీఎల్ఏ)కు చెందిన శాస్త్రవేత్తల బృందం చేసిన ఈ అధ్యయన వివరాలు 'సెల్ రిపోర్ట్స్' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ అధ్యయనం ప్రకారం.. ఊబకాయం వల్ల రైబోసోమల్ ఫ్యాక్టర్స్ అనే కీలకమైన సెల్యూలార్ బిల్డింగ్ బ్లాక్స్‌ను శరీరం సరిగ్గా ఉత్పత్తి చేయలేకపోతున్నట్టు గుర్తించారు.

సరిపడా రైబోసోమల్ ఫ్యాక్టర్స్ లేకపోతే కొవ్వు మూలకణాలు.. పని చేసే కొవ్వు కణాలను ఉత్పత్తి చేయలే వు. ఇది క్రమం గా మధుమేహానికి దారి తీస్తున్నట్టు తేల్చారు. కొవ్వు కణజాలం సరిగ్గా పని చేయనప్పుడు ఆహారం నుంచి వచ్చే శక్తి.. కాలేయం, గుండె వంటి ఇతర అవయవాలకు వెళ్తుంది. దీంతో ఫ్యాటీ లివర్, గుండెజబ్బుల ముప్పు సైతం పెరుగుతుంది. కాబట్టి, కొవ్వు మూలకణాలు.. చిన్న, ఆరోగ్యకరమైన కణాలుగా ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించడం ద్వారా మధుమేహంతో పాటు ఫ్యాటీ లివర్ వంటి జబ్బుల ముప్పును తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. మధుమేహ, ఊబకాయం ఉన్న ఎలుకలకు రోసిగ్లిటాజోన్ అనే ఔషధాన్ని ఇచ్చి చేసిన ప్రయోగం సఫలమైనట్టు చెప్పారు.

# రాంగోపాల్ వర్మ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



**అమరావతి-నవభూమి:** ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈనెల 27కు ఏపీ హైకోర్టు విచారణను వాయిదా వేసింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై ఫొటోలు మార్ఫింగ్‌చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన వ్యవహారంలో రాంగోపాల్ వర్మపై ఒంగోలు, విశాఖ, గుంటూరు జిల్లాలో కేసులునమోదయ్యాయి.ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసులో పోలీసులు రెండు సార్లు నోటీసులు అందించినా వర్మ విచారణకు హాజరుకాలేదు. దీంతో వర్మ కోసం పోలీసులు హైదరాబాద్, తమిళనాడులో గాలింపు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టులో ఆర్జీవీ ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ వేశారు. ఆర్జీవీ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరుగగా విచారణ రేపటికి వాయిదా పడింది.ఈ నెల 23న కోయంబత్తూరులో షూటింగ్‌లో పాల్గొన్నట్టు తెలియజేస్తూ.. యాక్టర్లతో దిగిన ఫొటోలను ఎక్స్‌లో ట్వీట్ చేశాడు వర్మ. ఈ నేపథ్యంలో ఏపీ పోలీసులు రాంగోపాల్ వర్మ కోసం కోయంబత్తూరు వెళ్లినట్టు సమాచారం. ఈ కేసులో ఇప్పటికే వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని వర్మ లీగల్ టీం పోలీసులకు తెలియజేసిన విషయం తెలిసిందే.

నవచిత్ర







# గ్లామర్ గాలిలో కీర్తి విశ్వరూపం...క్లిక్కయ్యేనా?



సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ 'బేబీ జాన్' సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. వరుణ్ ధావన్ కి జోడీగా ఈ చిత్రంలో కీర్తి సురేష్ నటించింది. డిసెంబర్ 20న ఈ మూవీ థియేటర్స్ లోకి రాబోతోంది. అట్లీ ఈ సినిమాని హిందీలో భారీ బడ్జెట్ తో నిర్మించారు. విజయ్ 'తెరి' మూవీకి రీమేక్ గా ఈ చిత్రం తెరకెక్కింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కీర్తి సురేష్, వరుణ్ ధావన్ మీద చిత్రీకరించిన డ్యూయెట్ తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. థమన్ ఈ సినిమాకి మ్యూజిక్ అందించారు. ఇక ఈ సాంగ్ లో కీర్తి సురేష్ గ్లామర్ అండ్ బోల్డ్ లుక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. అలాగే ఆమె బోల్డ్ లుక్స్ ఇప్పుడు సౌత్ లో చర్చనీయాంశంగా మారాయి. నిజానికి కీర్తి సురేష్ సౌత్ లో ఇప్పటి వరకు గ్లామర్ అండ్ బోల్డ్ లుక్స్ లో కనిపించలేదు. ఎక్కువగా పక్కింటి అమ్మాయి తరహా పాత్రలు చేసింది. కొన్ని సినిమాలలో గ్లామర్ రోల్స్ చేసిన కూడా మరీ శృతి మించి అందాల ప్రదర్శన చేయలేదు. యాంటీ

ఫ్యాన్స్ వల్లే 'కంగువ' ఆడలేదు-నిర్మాత 'సర్కారువారిపాట' సినిమాలో కీర్తి సురేష్ గ్లామర్ రోల్ లోనే అల్ట్రా మోడ్రన్ అమ్మాయిగా కనిపించింది. ఇందులో మోడ్రన్ అవుట్ ఫిట్ లలో కీర్తి సురేష్ కనిపించిన మరీ ఘాటైన లుక్స్ లో అయితే కాస్ట్యూమ్స్ వేయలేదు. కానీ 'బేబీ జాన్' కోసం ఆమె పెట్టుకున్న హద్దులు బ్రేక్ చేసిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. బాలీవుడ్ ఆడియన్స్ కి ఎట్రాక్ట్ చేసే విధంగా కంప్లీట్ హీటెక్కించే బోల్డ్ లుక్స్ తో సాంగ్ లో కీర్తి సురేష్ కనిపిస్తూ అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. నిజానికి 'బేబీ జాన్' టీజర్ లో కీర్తి సురేష్ క్యారెక్టర్ ని అంతగా రివీల్ చేయలేదు.అయితే సడెన్ గా నైన్ మాటక్క సాంగ్ తో అందరికి షాక్ ఇచ్చింది. ఇందులో డాన్స్ పెర్ఫార్మెన్స్ తో కీర్తి సురేష్ మెప్పించడమే కాకుండా అదిరిపోయే గ్లామర్ అవుట్ ఫిట్ లతో కాస్తా బోల్డ్ గా కనిపించి మెస్మరైజ్ చేసింది. కీర్తి సురేష్ లో ఇప్పటి వరకు చాలా మంది ఇలాంటి యాంగిల్ ని చూడలేదు. అయితే క్యారెక్టరైజేషన్ కి తగ్గట్లుగా తనని తాను మార్చుకోవడానికి సిద్ధం అని 'బేబీ జాన్' తో ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయ్యింది. అనుపమ పరమేశ్వరన్ కూడా కెరియర్ ఆరంభంలో సింపుల్ పాత్రలలోనే ఎక్కువగా కనిపించింది. %ూశ్రీంశీ =ఘఃం% - వైరల్ ఫోటో.. సూర్యని ఇంత విచారంగా ఎప్పుడైనా చూశారా? అయితే రౌడీ బాయ్స్, టిల్లు స్క్వేర్ మూవీస్ లో గ్లామర్ డోస్ పెంచడంతో పాటు పాటు ఇంటిమేట్ సన్నివేశాలు కూడా చేసింది. ట్రెండ్ కి తగ్గట్లుగా మనల్ని మనం మార్చుకోవాలని అనుపమ చెప్పింది. అలాగే కీర్తి సురేష్ కూడా బాలీవుడ్ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేయడానికి తనలోని గ్లామర్ యాంగిల్ ని బయటకి తీసుకొచ్చి ఉంటుందని అనుకుంటున్నారు. గతంలో తాప్సి కూడా సౌత్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత బికినీ వేసింది. అయితే ఆమె స్టార్ హీరోయిన్ గా నిలదొక్కుకోలేక పోయింది. మరి కీర్తి సురేష్ కెరియర్ ఎలా ఉంటుం దనేది చూడాలి.

# కిస్సిక్ పాటలో కసెక్కించే సోషల్ సెటైర్!

సినిమా ఓ ఎత్తైతే ఇందులో ఐటం పాట ఎలా ఉంటుంది? ఆపాటలో ఎవరు నటిస్తారు? సమంతని రీప్లేస్ చేసేది ఎవరు? అన్నది మరో ఎత్తులా ప్రచారం జరిగింది. సమంత మొదటి భాగంలో -ఊ అంటావా మావ-పాటతో ఇండియానే కాదు...వరల్డ్ నే ఊపేయడంతో ఇంతటి బజ్ క్రియేట్ అయింది. ఈ విషయంలో సుకుమార్ కూడా ఏమాత్రం తొందర పడలేదు. ఎంతో మంది భామల పేర్లను పరిశీలించి చివరిగా డాన్స్ క్వీన్ శ్రీలీలను ఎంపిక చేసి కిసిక్ పాటను తెరకెక్కించారు. ఇటీవలే ఈ పాట లిరికల్ వీడియో కూడా రిలీజ్ అయి నెటి జనుల్లో కసెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. కిసిక్ పాటతో శ్రీలీల కూడా అంతే ఫేమస్ అవుతుంది. అందులో ఎలాంటి డౌట్ లేదు. ఇప్పటికే పాట చార్ట్ బస్టర్ గా నిలిచింది. మాస్ లోకి వాయు వేగంతో దూసుకు పోతుంది. ఈ పాటను చంద్రబోస్ రచించారు. అయితే ఈ పాట కోసం బోస్ కొన్ని రకాల ట్రెండింగ్ అంశాలు కూడా జోడించారు. నిర్మాత బ్యాడ్ టచ్..డీప్ ఫేక్ వంటి వాటిపై సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే జరుగుతోంది. చాలా కాలంగా ఈ రెండు అంశాలు బర్నింగ్ టాపిక్ గా మారాయి. ఈ అంశాల్ని బోస్-సుకుమార్-డీఎస్పీలు తమ పాట కోసం తెలివిగా వినియోగించుకున్నారు. 'పక్కన నిలబడి ఫోటో తీసుకో భుజాలు గాని రాసుకుంటేస.. 'కానీ పబ్లిక్ లో నా ఫోటో పెట్టి పచ్చి పచ్చి కామెంట్స్ సేసారో', 'కని ఫేసెస్ గీసులు మార్ఫింగ్ చేసి పిచ్చి పిచ్చి వేశాలు యేసరో' వంటి కొన్ని పంక్తులు.. దెబ్బలు పడతాయిరో? రో కిస్సిక్




దెబ్బలు పడతాయిరో వంటి పదాలతో పాటకు మంచి హైప్ వచ్చింది. అలాగే చాలా కాలంగా మహిళల మార్ఫింగ్ ఫోటోలు ఎలా దుర్వినియోగానికి గురవుతున్నాయో తెలిసిందే. ఇలాంటి పదాల్ని సైతం పాటలో జోడించి సెటైర్ వేసారు. ఓవైపు కమర్శియల్ గా సక్సెస్ అందుకుంటూనే..మరోవైపు సెటైరికల్ గానూ సందేశాన్ని పాస్ చేసినట్లు అయింది. కిస్సిక్ పాటకు తొలుత మిశ్రమ స్పందన వచ్చింది. కానీ ఫుట్ ట్యాపింగ్ ట్యూన్స్ - ఆకట్టుకునే సాహిత్యం తో చార్ట్ బస్టర్ అయింది.

# ఎమ్మీ అవార్డ్స్ 2024: అవార్డు మిస్సయినా శోభితకు పేరొచ్చింది

52వ అంతర్జా తీయ ఎమ్మీ అవార్డుల జాబితా విడుద లైంది. ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌కు భారతీయ హాస్యనటుడు నటుడు వీర్ దాస్ హోస్టింగ్ చేసారు. 52వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల జాబితా విడుదలైంది. ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌కు భారతీయ హాస్యనటుడు నటుడు వీర్ దాస్ హోస్టింగ్ చేసారు. అతడు స్టాండ్-అప్ స్పెషల్ ల్యాండింగ్ కోసం 2023లో అంతర్జాతీయ ఎమ్మీ

అవార్డులు ఫ్రెంచ్ డ్రామా లెస్ గౌట్టెస్ డి డైయును విజేతగా ప్రకటించిన తర్వాత శోభిత సహా భారతీయ అభిమానులు కొంత నిరాశకు గురయ్యారు. - ఈ ఉత్సవాల్లో ఆదిత్య రాయ్ కపూర్ తన చేతిలో భారతీయ జెండాను పట్టుకుని -ది నైట్ మేనేజర్-



అవార్డును గెలుచుకున్నాడు. ఇక ఈసారి ఎమ్మీ అవార్డుల్లో అక్కినేని కోడలు శోభిత ధూళిపాల నటించిన -ది నైట్ మేనేజర్- పోటీబరిలో నిలవడంతో భారతీయ అభిమానుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. - ది నైట్ మేనేజర్ పురస్కారాన్ని దక్కించుకోలేక పోయినా శోభిత నటనకు ప్రశంసలు దక్కాయి. ముఖ్యంగా హాలీవుడ్ ప్రముఖుల సమక్షంలో శోభిత సినిమా మెరిసిందనే చెప్పాలి. ఈ చిత్రంలో ఆదిత్య రాయ్ కపూర్, అనిల్ కపూర్ వంటి స్టార్లు నటించారు. ది నైట్ మేనేజర్ ఉత్తమ డ్రామా విభాగంలో ఫ్రెంచ్ నాటకం లెస్ గౌట్టెస్ డి డైయు (డ్రాప్స్ ఆఫ్ గాడ్)కు అవార్డును కోల్పోయింది. అంతర్జాతీయ ఎమ్మీ సృష్టికర్త సందీప్ మోడీతో కలిసి రెడ్ కార్పెట్ పై నడిచాడు. ప్రతిష్టాత్మక ఈవెంట్ కోసం ఇద్దరూ బ్లాక్ టక్సెడోస్ ధరించారు. ది నైట్ మేనేజర్ అనేది అదే పేరుతో ఉన్న బ్రిటిష్ సిరీస్‌కి భారతీయ రీమేక్. ఇది 2023లో రెండు భాగాలుగా విడుదలై ప్రేక్షకుల నుండి విస్తృతమైన ప్రశంసలను అందుకుంది. ది నైట్ మేనేజర్ బ్రిటిష్ వెర్షన్ 2016లో మూడు గోల్డెన్ గ్లోబ్‌లు, రెండు ప్రైమ్‌టైమ్ ఎమ్మీ అవార్డులను గెలుచుకుని ప్రపంచ గుర్తింపు పొందింది. న్యూయార్క్ నగరంలోని న్యూయార్క్ హిల్టన్ మిడ్‌టౌన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, బ్రిటన్, ఇండియా, ఫ్రాన్స్ సహా 21 దేశాల నుండి 56 మంది నామినీలు పాల్గొన్నారు.

# ఆయన నాకు తండ్రిలాంటి వారు.. రెహమాన్‌తో రిలేషన్ షిప్ వార్తలపై మోహినీ దే క్లారిటీ



ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక రెహమాన్ దంపతులు విడాకులు ప్రకటించిన గంటల వ్యవధిలోనే రెహమాన్ మ్యూజిక్ బృందంలోని బాసిస్ట్ మోహినీ దే కూడా తన భర్తతో విడాకులు ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఇద్దరి మధ్య సంబంధం ఉందని అందుకే విడాకులు తీసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. దీనిపై మోహిని మరోసారి స్పందించారు. రెహమాన్ తనకు తండ్రిలాంటి వారని చెప్పుకొచ్చారు.తనది, రెహమాన్ కుమార్తెలది ఒకే వయసు అని.. ఆయనెప్పుడూ తనని కుమార్తెలానే చూసేవారని తెలిపింది. ఎనిమిదేళ్లుగా ఆయన బృందంలో పనిచేస్తున్నట్లు తెలిపింది. రెహమాన్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని స్పష్టం చేసింది. ఆయన తనకు తండ్రితో సమానమని స్పష్టం చేసింది. తన కెరీర్‌లో ఆయన కీలక పాత్ర పోషించారని వివరించింది. అలాంటి తమపై ఇలాంటి వార్తలు రావడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి సున్నితమైన అంశాల్లో సానుభూతి లేకుండా నిందలు వేయడం సరికాదని పేర్కొంది. ఇక్కడితో ఈ రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టి.. తమ గోప్యతను గౌరవించాలని కోరింది. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేసింది.ఏఆర్ రెహమాన్ 1995లో సైరా భానును వివాహం చేసుకున్నారు. ఇద్దరి మధ్య ఏర్పడిన మనస్పర్థల కారణంగా ఈ జంట విడిపోతున్నట్లు ఇటీవలే ప్రకటించారు. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారంతో ముగింపు పలికారు. ఇక ఈ దంపతులకు ఖతీజా, రహీమా, అమీన్ అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ముగ్గురు పిల్లలకు పెళ్లయ్యింది. వైవాహిక బంధంలో ఏర్పడిన భావోద్వేగ క్షణం తర్వాత ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఏఆర్ రెహమాన్ న్యాయవాది తెలిపారు. ఒకరిపై ఒకరికి అమితమైన ప్రేమ ఉన్నా.. ఉద్రిక్తలు, ఆందోళనలు వారి మధ్య గ్యాప్‌ను పెంచాయని.. ఆ అగాధాన్ని పూడ్చేందుకు ఎవరు కూడా సిద్ధంగా లేరన్నారు.

# బాలకృష్ణతో వన్స్‌మోర్.. అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో శ్రీలీల




టాలీవుడ్ యాక్టర్ బాలకృష్ణ (హోస్ట్‌గా వ్యవహరిస్తున్న టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే బాలకృష్ణ సీజన్ 4లో ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ కొత్త కొత్త సెలబ్రిటీలతో సందడి చేస్తున్నాడు. ఇటీవలే పుష్ప 2 ది రూల్ ప్రమోషన్స్‌లో భాగంగా పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో బాలకృష్ణతో సందడి చేశాడని తెలిసిందే. ఈ ఎపిసోడ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది.భగవంత్ కేసరిలో బాలకృష్ణతో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోకు మంచి ప్రశంసలు దక్కాయి. తాజాగా బాలయ్య, శ్రీలీల మరోసారి సందడి చేయబోతున్నారన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజాగా మరో అతిథిగా డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలను ఫైనల్ చేశారు మేకర్స్. శ్రీలీల అన్‌స్టాపబుల్ తాజా ఎపిసోడ్ షూట్‌లో జాయిన్ అయింది.స్లీవ్ లెస్ టాప్, చీరకట్టులో క్యారవాన్ ముందు హొయలు పోతున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రీలీల ఎపిసోడ్ ప్రోమో ఎప్పుడొస్తుందనేది తెలియాల్సి ఉంది. అన్‌స్టాపబుల్ షోలో శ్రీలీల తర్వాత రాబోయే గెస్ట్ నవీన్ పొలిశెట్టి అని ఫిలింనగర్ సర్కిల్ టాక్.

# వార్నర్, శార్దూల్, బెయిర్‌స్టో.. ఐపీఎల్ 2025 వేలంలో అమ్ముడుపోని ఆటగాళ్లు ఇంకెవరంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** వచ్చే ఏడాది జరగనున్న ఐపీఎల్ సీజన్‌కు( చెందిన ఆటగాళ్ల వేలం ముగిసింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగిన వేలం ఈవెంట్‌లో 577 ఆటగాళ్లను షార్ట్ లిస్టు చేశారు. కానీ చాలా మంది మేటి క్రికెటర్లను.. ఏ ఫ్రాంచైజీ కూడా కొనలేదు. బ్యాటర్లు, బౌలర్లు, ఆల్‌రౌండర్లు, వికెట్ కీపర్లు ఆ జాబితాలో ఉన్నారు. వేలంలో అమ్ముడుపోని బ్యాటర్లలో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్‌సన్, పృథ్వీ షా, మయాంక్ అగర్వాల్ ఉన్నారు. ఈ టాప్ బ్యాటర్లు గతంలో ఓసారి తమ ఫ్రాంచైజీలకు విజయాలను అందించారు. కానీ ఈసారి మాత్రం ఏ జట్టు కూడా ఆసక్తి చూపలేదు.అమ్ముడుపోని బ్యాటర్ల జాబితాలో వార్నర్, అన్‌మోల్‌ప్రీత్ సింగ్, యశ్ దుల్, కేన్ విలియమ్‌సన్, మయాంక్ అగర్వాల్, పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్, మాధవ్ కౌశిక్, పుక్‌రాజ్ మాన్, ఫిన్ అలెన్, డీవాల్డ్ బ్రెవిస్, బెన్ డకెట్, బ్రాండన్ కింగ్, పాథుమ్ నిస్సంక, స్టీవ్ స్మిత్, సచిన్ దాస్, సల్మాన్ నజర్, లూయిస్ డూ ప్లోయ్, శివాలిక్ శర్మ ఉన్నారు.ఇక బౌలర్ల జాబితాలో అనేక మంది ఉన్నారు. ఐపీఎల్ టోర్నీలోనే అత్యధిక వికెట్లు తీసిన పీయూష్ చావ్లాను కూడా ఏ జట్టూ కొనలేదు. ముస్తాఫిజుర్ రెహ్మాన్, నవీన్ ఉల్ హక్, కార్తిక్ త్యాగి, ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఉన్నారు. వకార్ సలామ్‌కేలీ, విజయకాంత్ వియాస్‌కాంత్, అకీల్ హుసేన్, అదిల్ రషీద్, కేశవ్ మహరాజ్, సకీబ్ హుస్సేన్, విద్వాత్ కావేరప్ప, రాజన్ కుమార్, ప్రశాంత్ సోలంకి, జాతవేద్ సుబ్రమణియన్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, నవీన్ ఉల్ హక్, ఉమేశ్ యాదవ్, రిషాద్ హుస్సేన్, రాఘవ గోయల్, యశ్వంత్, రిచర్డ్ గ్లీసన్, అల్జరీ జోసెఫ్, లూక్ వుడ్, అర్పిత్ గులేరియా, జేసన్ బెహరెండాఫ్, శివం మావి, నవదీప్ సైనీ, దివేశ్ శర్మన్, దిల్షాన్ మధుశంక, ఆడమ్ మిల్నీ, రూర్కీ, లాన్స్ మోరిస్, ఓలీ స్టోన్, కైల్ జేమీసన్, క్రిస్ జోర్డన్ ఉన్నారు.

# అత్యవసరంగా స్వదేశానికి బయలుదేరిన కోచ్ గౌతం గంభీర్



**పెర్త్-నవభూమి:** భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతం గంభీర్.. ఆస్ట్రేలియా పర్యటన నుంచి ఆకస్మికంగా స్వదేశా నికి బయలుదేరారు. కుటుం బసభ్యులతో కలిసి ఇవాళ ఆయన ఇండియాకు రిటర్న్ అయ్యారు. అత్యవసరమైన వ్యక్తిగత కారణాలతో గంభీర్.. స్వదేశానికి బయలుదేరినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 6వ తేదీన అడిలైడ్‌లో జరగనున్న రెండవ టెస్టుకు ముందు.. మళ్లీ గంభీర్ జట్టుతో కలవనున్నట్లు బీసీసీఐ వర్గాల ద్వారా వెల్లడైంది. నవంబర్ 30 నుంచి కేన్‌బెరాలో జరగనున్న వార్మప్ మ్యాచ్‌కు దూరం కానున్నారు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో బుమ్రా నేతృత్వంలోని ఇండియన్ జట్టు భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే బుధవారం ఆ జట్టు పెర్త్ నుంచి కేన్‌బెరా బయలుదేరుతుంది. అక్కడ ఆ దేశ ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ ఇచ్చే ప్రత్యేక విందులో భారత జట్టు క్రికెటర్లు పాల్గొంటారు. ఇక రెండవ టెస్టు మ్యాచ్ డే అండ్ నైట్ గేమ్ కావడంతో.. భారత జట్టు ఆ మ్యాచ్ కన్నా ముందే ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆడనున్నది. రెండో టెస్టు కోసం పింక్ కలర్ కోకాబురా బంతిని వాడనున్నారు.ప్రైమ్ మినిస్టర్స్ లెవన్ జట్టుతో జరిగే మ్యాచ్‌కు భారత్ సిద్ధమైంది. ప్రైమ్ మినిస్టర్స్ లెవన్ జట్టుకు జాక్ ఎడ్వర్డ్స్ నాయకత్వం

నవక్రీడ

# 7 రన్స్‌కే ఆలౌట్.. టీ20 క్రికెట్‌లో ఐవరీ కోస్ట్ అత్యంత చెత్త రికార్డు



**లాగోస్ (నైజీరియా)-నవభూమి:** అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఆఫ్రికా దేశం ఐవరీ కోస్ట్.. ఏడు పరుగులకే ఆలౌట్ అయి అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ సబ్ రీజియన్ ఆఫ్రికా క్వాలిఫయర్స్‌లో భాగంగా నైజీరియాతో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 7 రన్స్‌కే కుప్పకూలింది.మొదట బ్యాటింగ్ చేసిన నైజీరియా నిర్ణీత ఓవర్లలో 271/4 పరుగుల భారీ స్కోరు చేసింది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**